ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఫిబ్రవరి 14, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- I నంబరు -- 3

శక సంవత్సరము - 1929, మాఘం - 25

## THURSDAY, THE 14th FEBRUARY, 2008

**12 L.A. XIII S. VOL-- I No. - 3**

**25 - Magh, 1929 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ  గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ  కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ  కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ  డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పదమూడవ సమావేశము : మూడవ రోజు)**

**గురువారము, ఫిబ్రవరి 14, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా సమక్షములో ఉంచబడిన పత్రములు

4. ప్రభుత్వ తీర్మానము

టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

5. సభా కార్యక్రమము

ప్రత్యేక తెలంగాణా విషయమై సభలో తీర్మానం ప్రవేశపెట్టడం గురించి

6. ప్రభుత్వ తీర్మానము

టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల సస్పెన్షన్‌ను ఎత్తివేయడం గురించి

7. సభా కార్యక్రమము

ప్రత్యేక తెలంగాణా విషయమై సభలో తీర్మానం ప్రవేశపెట్టడం గురించి

------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR SPEAKER: Adjournment motions have been received today. One adjournment motion given notice of by Sri Devineni Umamaheshwar Rao Garu and others regarding various problems being faced by Sugarcane ryots due to non-providing remunerative price to their produce and non- implementation of assurance given by the Government last year is disallowed.

The second adjournment motion given notice of by Dr G Vijay Rama Rao Garu and others regarding the need to adopt a resolution for separate Telangana as assured by the Congress to the people is disallowed.

The third adjournment motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding the inclusion of Metpalli, Korutla, Armoor, Nizamabad new Railway line in Central Railway Budget is disallowed.

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన ఈ అంశాలు అన్నీ కావాలంటే క్వొశ్చన్ అవర్ తరువాత You can press for. Let us take the Question hour.

(టిఆర్ఎస్ శాసన సభ్యుల నుంచి సభలో అంతరాయం)

శ్రీ నోముల నర్సింహ్మయ్య(నక్రికల్): అధ్యక్షా, మేము వాయిదా తీర్మానం అందుకే ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్: అందుకే నోముల నర్సింహయ్యగారు, చాడా వెంకటరెడ్డిగారు, మీరు గవర్నరుగారి ప్రసంగంపై చర్చ వుంటుందని వాయిదా తీర్మానం ఇవ్వలేదని అంటున్నారు చాలా సంతోషం . ఇప్పుడు ప్రశ్నోత్తరాలు కాగానే తీర్మానంపై చర్చకు వెళదాము. విజయరామారావుగారు మీ ఇస్యూ ఏదైతే వుందో ఈ రోజు ప్రశోత్తరాలు కానియండి ఆ తరువాత లేవనెత్తవచ్చు First hour is meant for question hour.

( త్యాగాలకు వెరవం పోరాటం వదలం, కాంగ్రేస్ ఎన్నికల వాగ్దానం ప్రకారం తెలంగాణా రాష్ట్రం వెంటనే ఏర్పాటు చేయాలి, శాసన సభలో తెలంగాణాపై తీర్మానం ప్రవేశ పెట్టాలి, అని టిఆర్ఎస్ శాసన సభ్యులు ప్ల కార్డ్సు ప్రదర్శించారు)

(టిఆర్ఎస్ శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి జై తెలంగాణా, జై, జై తెలంగాణా అని నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారు, ప్రశ్నోత్తారాలు అయిన తరువాత ఇప్పుడు కాదు. మీ అంశాన్ని ప్రశ్నోత్తరాలు తరువాత లేవనెత్తండి I will look it at that point. Now .question hour.

డా.జి.విజయరామారావు(ఘనాపూర్): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో మా అంశం ఎక్కడ కూడా చోటు చేసుకోలేదు.

మిస్టర్ స్పీకర్: అందుకే నేను ఎడ్జర్నమెంటు మోషన్సు అనేది ప్రశ్నోత్తరాలు తరువాత పెడితే బాగుంటుందని సూచించాను. ఈ విధంగా చేస్తే ప్రశ్నోత్తరాలు పోయినాయి. నిన్న ఏమి చర్చ జరగకుండా హౌస్ వాయిదా పడింది. ఈ రోజు దయచేసి ప్రశ్నోత్తరాలు అయిన తరువాత. You can take it up. I am going straight away to the Quewstion Hour . At. 9.30 am we will close the question hour. ఆ తరువాత మీ అభ్యంతరాల మీద మాట్లాడుదాము. ప్రశ్నోత్తరాలు కానియండి After question hour, we will take it up. ఇప్పుడు విజయరామారావుగారు నిన్న మొత్తం దినం మీ అంశంతో పోయింది ప్రశ్నోత్తరాలు అయిన తరువాత మీ అంశాన్ని టేకప్ చేయండి whatever you want, but not now, after question hour, the scope b egins, you can take it up, but not now. నిన్న ప్రశ్నోత్తరాలు పోయినాయి entire day has been lost

(అంతరాయం)

మీకు తీర్మానంపై కావాలంటే దానికి ఒక పద్ధతి వుంది. ఆ పద్ధతి ప్రకారంగా డిమాండ్ చేయండి మీరు you have scope for that. See, you cannot be so consistent. After question hour, your scope begins. I am giving you the opportunity. ఈ పద్ధతిలో హౌస్‌లో బిజినెస్ నడవకూడదు అంటే ఇది బాగుండదు. మీకు అవకాశం వుందని చెబుతున్నాను after question hour, you can take it up, but not now. Yes అది ఒక మంచి అవకాశం , విజయరామారావుగారు kindly understand మీకు అవకాశం వుంటుంది you take it ప్రశ్నోత్తరాలు అయిన తరువాత మీకు ఏది కావాలో అది మీరు మాట్లాడండి మీ ఉపన్యాసంలో, మీరు ఏ ఏ డిమాండ్స్ పెడతారో పెట్టండి. మాట్లాడే స్కోప్ చూపించాను కదా నేను. immediately మీరు ఏమి చెప్పదల్చుకున్నారో మీ డిమాండ్ ఏమి ఉందో తీర్మానంలో మీరు ఏమిపెడతారో, మీకు ఏమి డిమాండ్సు ఉన్నాయో ........

(అంతరాయం)

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, ఇది ఎన్నికల వాగ్దానం ప్రభుత్వం నుంచి తీర్మానం కావాలి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన అందరు శాసన సభ్యులకు మనవిచేస్తున్నాను. 11వ తారీఖున గవర్నర్‌గారి ప్రసంగం అయి హౌస్ అడ్జర్న్ అయిన తరువాత మీరు బిఎసి పెట్టారు. బిఎసిలో విజయరామారావుగారు మిగిలిన అన్ని పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. అందరు కూడా సభను సజావుగా నడుపుకొని ప్రజా సమస్యల చర్చకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ క్వొశ్చన్ అవర్ అయిపోవడంతోనే గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద అవకాశం వస్తుంది. వారికి ఇవ్వండి ముందు నేను కాదనడంతేదు. నేను కాదు నిర్ణయించేది, మీరు ఇవ్వండి. కాని ఒక్క గంటలో మీరు........

(అంతరాయం)

నాగేష్ ఏమి చెప్పాలో నీవు డిక్టేట్ చేసి ఇట్లా చెప్పు, అట్లా చెప్పు అనడం ఏమి పద్ధతయ్యా ఇది? చదువుకున్నావు డాక్టరు వి ఇలా మాట్లాడేది. వాళ్లు పద్ధతిగా వ్యవహరించాలి, సభా కార్యక్రమాలను ప్రతినిత్యం అడ్డుకుంటూ కార్యక్రమాలు ఇంకా ఏమి రాకుండా చేయడం భావ్యం కాదు. ఒక వైపున తీవ్రమైనటువంటి వర్షాలు పడి రైతాంగం నష్టపోయి ఇబ్బందుల్లో వుంటే వాటి గురించి గానీ మరొక ప్రజా సమస్య గురించి కాని ఏమి అవకాశం లేకుండా చేస్తున్నారు. తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఎవరు పెట్టాలి? గవర్నమెంటు స్పష్టంగా చెప్పింది, నిన్న ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. మా పార్టీకి సంబంధించినంతవరకు పెద్దమనిషిగా సోనియాగాంధీగారికి అప్పచెప్పడం జరిగింది ఈ సమస్యవిషయంలో అంతకుమించి.................

(అంతరాయం)

నేను అడ్డం కాని నిలువు కాని రెండు కాదు అని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. కనుక దయచేసి ఇలా సమాయాన్ని వృధా చేసుకోవడం సబబుకాదు. దీనిపైన మిగిలిన ప్రతిపక్షనాయకుల అభిప్రాయాలు కూడా తీసుకోండి. ఇలాగే నడుపుదామని అంటారా?, చివరికి ఏమి జరుగుతుంది, కార్యక్రమాలు జరగలేదు అంటారు. కార్యక్రమం ప్రారంభంకాగానే ప్రతి దినం ఇలాగైతే ఇది మంచి పద్ధతి కాదు దయచేసి ఒక రోజు అయితే అర్థం వుంది, రెండు రోజులు అయితే అర్థం వుంది పునరాలోచించుకోండని మనవిచేస్తున్నాను.

ఉ.8.40

మిస్టర్ స్పీకర్: డా. విజయ రామారావు గారు ఇప్పుడు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టర్ గారు చెప్పిన విషయం కూడా వెరీ క్లియర్. మీ డిమాండ్ ఏదైతే అసెంబ్లీలో తెలంగాణపై తీర్మానము ప్రవేశపెట్టాలని వుందో, ప్రశ్నోత్తరాల తర్వాత గవర్నర్ గారి ప్రసంగము పై ధన్యవాదములు తెలిపే తీర్మానము తర్వాత చర్చ స్టార్ట్ అవుతుంది. దానిలో మీరు డిమాండ్ పెట్టండి. ఇప్పుడు తీర్మానము పెట్టే అవసరము ఎంత వుందో అనేది మాట్లాడుతూ, మీ చర్చలో, మీ ఉపన్యాసములో you put forth your demands. ఆ తర్వాత ప్రభుత్వం నుండి సమాధానము వస్తుంది.

(అంతరాయం)

ఇప్పుడు మీకు ఏమి చెప్పాలనుకుందో మాట్లాడుతారు కదా? ఉదయం. 9:30కి ప్రశ్నోత్తరాలు క్లోజ్ అవుతాయి. ఆ తర్వాత మీరు టేకప్ చేయండి. మీ డిమాండ్స్ ఏమి వున్నయో మాట్లాడండి.

(పోడియం వద్ద వున్న టి.ఆర్.యస్., సభ్యులు అసెంబ్లీలో తెలంగాణపై తీర్మానము ప్రవేశ పెట్టాలి అనే నినాదము చేసారు)

మీరు ఇక్కడికి వచ్చి మాట్లాడితే రికార్డులోకి ఏది పోవటము లేదు. మీ స్థానాలకు పోయి మాట్లాడండి. మీరు రికార్డు లోకి వస్తారు. సభ ద్వారా ప్రజలకు చెప్పండి. ఈ పద్ధతిలో ఏమి సాధిస్తారు? మీరు పోయి కూర్చొండి. నేను ఏమి చెప్పాను? క్వశ్చన్ అవర్ తర్వాత మీరు మాట్లాడాలి. ఈ నిర్ణయం బి.ఏ.సి.,లో తీసుకున్నది మీరే కదా, బి.ఏ.సి.,లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఉదయం. 9:30కి ప్రశ్నోత్తరాలు క్లోజ్ చేసి దీనిపై మాట్లాడండి. మీ పార్టీకి అవకాశం వచ్చినప్పుడు ఇది చెప్పండి మీరు.

(పోడియం వద్ద వున్న టి.ఆర్.యస్., సభ్యులు అసెంబ్లీలో తెలంగాణపై తీర్మానము ప్రవేశ పెట్టాలి అనే నినాదము చేసారు)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేది ఏమిటంటే, ఈ రోజు వాయిదా తీర్మానము ఇవ్వకుంటే కూడా వూరిక వుండి కూడా తెలంగాణ అల్లాడుతుంది. దీని సమస్యలు చాలా వున్నాయి. రాష్ట్రమంతా అనేక రకాలైన సమస్యలు అనేక ప్రజల సమస్యలు వున్నవి. అవి అన్ని చర్చించాలని అనుకున్నాము. టిఆర్యస్ పార్టీ నాయకుల అభిప్రాయం చెప్పిన తర్వాత కాంగ్రెస్ అభిప్రాయం వస్తుంది. రెండు పార్టీలు ఎన్నికలలో కలిసి పోటీ చేశారు. ఏమి అనుకున్నారో వస్తోంది. అప్పుడు అన్న టెస్ట్

చేయవచ్చు. కాస్త ఆలోచించి దాని మీద మాట్లాడండి. అటు కాంగ్రెస్ అభిప్రాయం చెప్పడానికి వస్తాది. ఉపయోగపడుతుంది అధ్యక్షా.

(పోడియం వద్ద వున్న టి.ఆర్.యస్., సభ్యులు అసెంబ్లీలో తెలంగాణపై తీర్మానము ప్రవేశ పెట్టాలి అనే నినాదము చేసారు)

మిస్టర్ స్పీకర్ః చాడా వెంకట రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, ఏదైన ప్రత్యేక తెలంగాణకు సంబంధించి ఈ రోజున ఈ ప్రత్యేక తెలంగాణ అంశము మీద తీర్మానము కావాలన్నటువంటి అభిప్రాయంతో ఈ రోజు వాయిదా తీర్మానము ఇచ్చినటువంటి విషయం సరే. ఇది ఈ వేళ డిమాండు కాదు. గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నికలలో కాంగ్రెస్, టిఆర్‌యస్ రెండు కలిసి పోటీ చేసి ఆ రోజు ఏ అవగాహనతో పోటీ చేశాయి? ఎలాగు పోటీ చేశాయి? ఎందుకు ఈ రోజు అది నాన్చబడుతూ వుంది? ఎందుకు పెడింగ్‌లో పెట్టబడి వున్నది? ఇది ఎంత కాలం నాన్చుతారు? తేల్చకుండా పెండింగ్‌లో పెట్టడములోని అంతర్యము ఏమిటి? ఇందు వల్ల సభా సమయం వృథా అవుతోంది. మీ మ్యాచ్ ఫిక్స్ ఏమిటి? మీరు ఎందుకు కాల యాపన చేస్తున్నారనేది తెలుపాలి. దీని పైన అధిష్టానము పేరుతో పెండింగు పెట్టడము అనేది న్యాయం కాదు. ఇప్పటికైన కూడా నేను చెప్పేది ఏమిటంటే, కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటనేది తేలకుండా తీర్మానము వస్తుందనేది మేము భావించడము లేదు. అందువల్ల కాంగ్రెస్ పార్టీ యొక్క కేంద్ర వైఖరి, పార్టీ వైఖరి క్లియర్ కాకుండా ఇది సాధ్యం కాదు. అందువల్ల దీనికి సంబంధించి సభ సజావుగా నడవడానికి మేము కోరేది ఏమిటంటే ఇప్పుటి వరకు ఏదైతే నాన్చబడుతు వుందో. ప్రణబ్ కమిటీ రిపోర్ట్ పెండింగ్‌లో వుంది. అన్ని పెండింగ్‌లో వున్నాయి. అందువల్ల ఇలాంటి పరిస్థితులలో హౌజ్‌లో గవర్నర్ ప్రసంగం తీర్మానము మీద తప్పనిసరిగా టిఆర్‌యస్ వాళ్లు ఈ అంశము మీద ఖచ్చితంగా మాట్లాడానికి అవకాశము వుంది. మాట్లాడితే బాగుంటుంది. అందులో దాని పైన మాట్లాడవలసిందిగా మా వైపున నేను కోరుతూ వున్నాను.

( జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ టి.ఆర్.ఎస్. సభ్యుల నుండి నినాదాలు)

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్)ః స్పీకర్ సార్, మొదటిగా మీకు ధన్యవాదాలు చెప్పాలి సార్. మా అభిప్రాయం ఇక్కడ తీసుకుంటున్నందుకు అదేవిధంగా అన్ని సందర్భాలలో, అన్ని సమస్యలకు సంబంధించి ఇదే విధంగా మా అందరి అభిప్రాయాలు తీసుకుంటే బాగుంటుంది. కాని, తెలంగాణ సమస్య వచ్చినప్పుడు మాత్రము కాంగ్రెస్ పార్టీకి ఇరుకున పడే సమస్య వచ్చినప్పుడు మాత్రము మా ఫ్లోర్ లీడర్ల యొక్క అభిప్రాయాలు తీసుకుంటున్నారు. చాలా ధన్యవాదాలు మీకు. స్పీకర్ సార్, టిఆర్‌యస్ పార్టీ ఈరోజు ఒక ప్రధానమైనటువంటి అంశము లేవనెత్తింది. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ, టిఆర్‌యస్ పార్టీతో పొత్తు పెట్టుకొని వున్నారు. ఎన్నికలలో గెలిచినారు. తెలంగాణ యిస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, టియర్‌యస్ పార్టీ కండువాలు వేసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీతో సహా కండువాలు వేసుకున్నారని ఫోటోలు పట్టుకొని తిరుగుతున్నారు ఇక్కడ.. అందరికి చూపిస్తున్నారు. ప్రజలకు చూపేడుతూ వున్నారు. మనందరికి ఇక్కడ చూపెడుతూ వున్నారు. ఈ కండువాల సంగతి ఏమిటి? అప్పుడు టియర్‌యస్ పార్టీకి ప్రత్యేక తెలంగాణ ఇస్తామని చెప్పినటువంటి మాట కాంగ్రెస్ పార్టీ నాయకులు బుకాయిస్తూ మమ్ములను మోసము చేస్తున్నారు. లేదు మేము ఏమి చెప్పలేదు. వాళ్లే మోసపోయినారు. వాళ్లే

మమ్ములను మోసము చేస్తున్నారని అంటున్నారు . వాళ్లు. ఈ ఇద్దరి మధ్య, ప్రజలు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. వెనుక అసలు ఏమి జరిగింది? ఇద్దరి మధ్యలో ఏమి మాట్లాడుకున్నారు? ఏమి చెప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు హౌజ్ ఏవిధంగా ఆర్డర్‌లోకి తీసుకు రావాలి అన్న దానిపై మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అందుకే సార్, ఇమీడియేట్‌గా ఎలక్షన్‌లు జరుగగానే హౌజ్‌లో gather అయిన తర్వాత తెలంగాణ తీర్మానము గురించి టిఆర్‌యస్ పార్టీ సభ్యులు పట్టు పట్టినా ఆ రోజు ఒక రకంగా వుండేది. నాలుగు సంవత్సరాల దాక వారు మమ్ములను మభ్య పెడుతు వచ్చినారు అండి, ఇస్తామని అంటున్నారని వీళ్లు అంటున్నారు. వాళ్లు ఓపిక పట్టినారా? ఎవరికి వాళ్లు రాజకీయంగా ఎవరి అవకాశము కోసం వాళ్లు వెయిట్ చేస్తున్నారా? చేశారా? ఇది కూడా ప్రజానీకానికి తెలియాలి. కనుక మీరు వాళ్లకు అప్రాప్రియేట్ ఫోరం లోపల అప్రాప్రియేట్ పద్ధతి లోపట వాళ్ల స్టాండ్ ఏమో చెప్పమనండి. ఏమి వస్తాయని అన్నారు. ఏమి చేస్తాము అన్నారు. ఏమి జరుగుతుంది. ఈ విధమైనటువంటి తమాషా ఏదైతే చేస్తున్నారో, దీనిని అడ్డము పెట్టుకొని తెలంగాణకి తీరని ద్రోహం చేస్తున్నారు. గౌరవ ముఖ్య మంత్రి గారు దీనిని అన్యాయము చేస్తున్నారు. ఇది ఒక ప్రధానమైనటువంటి సమస్య. ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీని హౌజ్‌లోకి తీసుకొని వచ్చినారు. అయ్యా, మమ్ములను మోసము చేశారని, టియర్‌యస్ పార్టీ నాయకులు చెప్పుతున్నారు. కాంగ్రెస్ పార్టీ, టియర్‌యస్ పార్టీతో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు గురించి ఏమి చెప్పారు. ఆ విషయాలు పూర్తిగా ప్రజానీకానికి తెలియాలి. ఆ మోసము సంగతి కూడా తెలువాలి.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ః అవును, విజయ రామారావు గారు మీరు మాట్లాడకముందు జనరల్ ఓపినియన్ హౌజ్ మూడ్ , గౌరవ ఫ్లోర్ లీడర్స్ ఓపినియన్ కూడా తెలుసుకోవలసి ఉంటుంది. ఏదైతే ఈ అంశము మీద లేవనెత్తారో, దానికి సంబంధించి మాట్లాడటం కోసం గవర్నర్‌గారి చర్చలో మీరు పాలు పంచుకుంటే బాగుంటుంది. మీరు పార్టిసిపేట్ అయి డిబేట్‌లో మీరు అనేక అంశాలు కవర్ చేస్తారు. ఈ రోజే డిబేట్‌లో మీరు మాట్లాడుతారు. మాట్లాడే సమయానికి ఏమి ఏమి వున్నవో, ఏమి ఏమి జరిగాయో అన్ని విషయాలు చర్చించడానికి మీకు స్కోప్ వుంది. అవకాశాన్ని ఉపయోగించుకోమని చెబుతున్నారు.

ఉ.8.50

డా. జి.విజయ రామారావు ః స్పీకర్ సర్, మీరు మైక్ ఇవ్వకముందే ఇన్ని రెస్ట్రిక్షన్స్ , నిబంధనలు పెట్టి మాట్లాడమంటున్నారు. ఈ శాసనసభలో రాష్ట్ర గవర్నర్ గారు నిరంతరముగా నాలుగు మార్లు శాసనసభను ఉద్దేశించి మాట్లాడిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాలు అనేకము మేము అమలు చేశాము, ఆనాటి హామీలకు కట్టుబడి ఉన్నాము అని చెప్పినటు వంటి ప్రభుత్వము ఇది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో తెలంగాణా పార్టీ ఏర్పాటు పట్ల కూడా సోనియా గాంధీ గారు, మా రాష్ట్ర అధినేతలు అందరు కలిసి ఆనాడు హామీ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు ఈ అంశాలన్నీ మీరు చర్చలో పార్టిసిపేట్ అయితే చాలా స్పష్టతతో మాట్లాడే అవకాశం వుంది. అందరి అప్పీల్ ఏమిటంటే మీరు చర్చలో పార్టిసిపేట్ కండి. పార్టిసిపేట్ అయినప్పుడు మీరు ఏదయితే చెప్పాలనుకున్నారో వివరంగా సభ దృష్టికి తీసుకురండి. దానిపై ప్రభుత్వ

స్పందన ఉంటుంది. ప్రభుత్వ స్పందన అయిన తరువాత మీరు సంతృప్తి చెందకపోతే అప్పుడు ఇక్కడికి వస్తే దానికి న్యాయం ఉంటుంది. మీరు మాట్లాడక ముందే సభ్యులు ఈ విధంగా ముందుకు రావడం బాగుండదు. మీరు ఈ విధంగా అల్లరి చేస్తే కూడా బాగుండదు. విజయరామారావుగారు అదే చెపుతున్నాను. ఈ అంశంపై వివరంగా చర్చించండి. మీ భావాలు అభిప్రాయాలు వివరంగా చెప్పండి. ప్రశ్నోత్తరాలు కాగానే మీకు సమయం ఇస్తాను. దయచేసి మీ మెంబర్స్ అందరూ కూర్చోండి. Immediately after Question Hour, you will be given an opportunity. మీరు అప్పుడు టేకప్ చేయండి. Now my appeal is and even the mood of the House is-- హౌస్ లో గౌరవ సభ్యుల సూచనలన్నీ వినండి. టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు చర్చలో పాల్గొని మాట్లాడండి. అప్పుడు మీ డిమాండ్స్ అన్నీ you should put forward అనేది అభిప్రాయము. ఈ విధంగా హౌస్‌ని స్టాల్ చేస్తే కేవలం సమయం వృధా అవుతుంది కాని న్యాయం చేకూరదు. Now I have made it very clear. If you want to participate in the debate, you will be permitted. If you want only to disrupt the House, then the House has no other option than to take other course of the action. That is the mood in the House. Things are in front of you. దానిని బట్టి మీరు ఆలోచించండి. మీరు చర్చలో పాల్గొనండి ఈ విధంగా హౌస్‌ను స్టాల్ చేయకండి. పాల్గొన్న తరువాత దానిలో ఏముందో అప్పుడు మాట్లాడండి. మీరు ఈ విధమైన పట్టింపుతో వుంటే ఎవరూ ఏమీ చేయలేరు. విజయరామారావుగారు మీరు చర్చలో పాల్గొనండి. నేను మాట్లాడవద్దు, ఎవరూ మాట్లాడవద్దంటే హౌస్ ఎలా ముందుకు వెళుతుంది ? మీరు చెప్పేది మీ తీర్మానం పెడితేనే హౌస్ నడవాలి లేకపోతే నడవద్దు అంటున్నారు, అది పద్ధతి కాదు.

డా. జి. విజయరామారావు : మీరు అందరికి మైక్ ఇస్తారు. మాకు ఎందుకు ఇవ్వరు?

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారు సభలో తీర్మానం అనేది సమస్య కాదు. సభ సాఫీగా జరగడానికి ఏమి చేయాలి అనేది చూడాలి. మీ సమస్య ఏదైతే ఉందో ఆ సమస్యను చర్చించడానికి మీకు అవకాశం ఉంది. ఈ సమయాన్ని అప్పుడు ఉపయోగించుకోండి. ఇప్పుడు ఈ విధంగా సభను స్టాల్ చేయకండి అనేది మా అభిప్రాయము. దానిపై ఏమైనా చెప్పాలనుకుంటే చెప్పండి.

డా. జి.విజయరామారావు : సభ సాఫీగా నడవడానికి, మేము రెయిజ్ చేసిన అంశానికి సంబంధం ఉంది. మా అంశం నిర్ధారణ చేయండి అని అడుగుతున్నాము సర్. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో వాగ్దానము చేశారు. సోనియా గాంధీ గారు ఎన్నికల ముందు అనేక పార్టీలతో మరియు మాతో మాట్లాడారు తెలంగాణా విషయంలో హామీ ఇచ్చారు. తెలంగాణా రాష్ట్ర సమితినే కాదు తెలంగాణాలోని యావత్ ప్రజానీకాన్ని నమ్మించారు.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావు గారు దయ చేసి వినండి. రెండు నిముషాలు కాదు మీరు 20 నిముషాలు మాట్లాడుదురు కాని ఇప్పుడు కాదు. హౌస్ మొదలు ఆర్డర్‌లోకి రావాలి అప్పుడు మీకు అవకాశం వస్తుంది. అప్పుడు మీరు జరిగిన అంశాలు ఏమేమి ఉన్నాయో మాట్లాడండి. మూడ్ ఆఫ్ ద హౌస్‌ని, మిగతా ఫ్లోర్ లీడర్స్ అప్పీల్‌ని, దృష్టిలో వుంచుకొని let the House move forward. మనము ముందే హౌస్‌ని ఈ విధంగా స్టాల్ చేసుకుంటే ఎలా? ఈ రోజు మీకు మాట్లాడడానికి అవకాశం లేదు, మీరు ఇక్కడికి వచ్చారంటే I can agree. But when I am repeatedly telling you-- మీరు ఏది మాట్లాడాలన్నా మీరు మాట్లాడే స్కోప్ ఉందని అవకాశం ఇచ్చాను. But, I think you are bent upon stalling the House. అదే మీ

పట్టింపు అయితే I am sorry, we cannot go on like this. Everybody has appealed. హౌస్‌లో ఇంకా బిజినెస్ జరగవలసి ఉంది. నిన్నటి నుంచి ఇదే విధంగా ఉంది. నిన్నటి నుండి ఈ రోజు వరకు కూడా హౌస్ ఇలా ఉండడానికి వీలు లేదు. You are compelling the House to take action. In spite of all the appeals, you are not yielding. I am sorry. Kindly understand. మీకు మాట్లాడానికి అవకాశం వుంటుంది. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. హౌస్‌లో అందరు ఉండాలి. చర్చలో మీరు కూడా పాలుపంచుకోవాలి అనేది అభిప్రాయము. కాని అలా ఉండదు. ఇలాగే ఉంటుంది అంటే మేము వేరే మార్గాలను వాడక తప్పదు. I am sorry. As a last resort, I will call you to my chamber. I will be adjourning for ten minutes and I will be requesting you to come to my chamber.

The House is adjourned for ten minutes.

(The House adjourned for ten minutes, at 8.58 a.m.)

**(విరామనంతరం సభ తిరిగి ఉదయం 9 గం.37 ని.లకు ప్రారంభమయింది)**

**(అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)**

(సభ ప్రారంభం కాగానే టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ, జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలివ్వసాగారు)

MR. SPEAKER: Kindly go back to your seats.

(తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలి అంటూ టిఆర్ఎస్ పార్టీ గౌ.శాసనసభ్యులు నినాదాలివ్వసాగారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుంధము –1)

**Question Nos. 9222 (12), 9182 (17) and Question No. 8814 (20) are postponed at the request of the Members. And Question No.8819 (18) is withdrawn by Sri E. Prathap Reddy. Except the postponed questions, the rest of the questions are deemed to have been answered.** After 9.30 a.m., I will close the question hour.

(అంతరాయం)

(తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలి అంటూ తిరిగి టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

**All the Papers are deemed to have been laid on the Table of the House.**

1. A copy of the Thirteenth Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2006-07, as required under Section 619-A of the Companies Act, 1956

2. A copy of the 30th Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2006-07, as required under Section 619-A of the Companies Act, 1956.

(జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు )

గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలియచేసే తీర్మానం మీద చర్చ నిన్న ప్రారంభమయింది. విజయరామారావుగారూ, immediately you can participate in the debate. మీరు మాట్లాడదలచుకున్నది ఇప్పుడు మాట్లాడండి. మీ అభిప్రాయాలు చెప్పండి. ఈ విధంగా కాదు..........

(అంతరాయం)

దయచేసి మీ మీ సీట్ల వద్దకు వెళ్లండి. ఇప్పుడు గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద చర్చ ఉంది. Please participate in the debate.
ఉ . 9 . 40

మిస్టర్ స్పీకర్ ః ఈ అవకాశం ఉపయోగించుకోండి .

( టిఆర్ఎస్ గౌరవసభ్యులు ' జై తెలంగాణా, జై జై తెలంగాణా '' అని నినాదాలు చేయసాగారు )
మీ ఆవేదన అర్థం అయింది . మీరు వేసిన ప్రశ్నలు కూడా ఈ రోజు డిస్కషన్‌కు రాకుండా పోయాయి . నిన్న కూడా ఈ విధంగానే జరిగింది . The House has to be in order.

( టిఆర్ఎస్ గౌరవసభ్యులు ' జై తెలంగాణా, జై జై తెలంగాణా '' అని నినాదాలు చేయసాగారు )
మీరు ఏమి కావాలనుకుంటున్నారో మాట్లాడి చెప్పండి . ఈ విధంగా కాదు .

( '' అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం ప్రవేశపెట్టాలి '' '' తెలంగాణా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలి '' అని టిఆర్ఎస్ గౌరవసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు )

టిఆర్ఎస్ గౌరవసభ్యులంతా దయచేసి మీ స్థానాలకు వెళ్లండి .

( '' అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం ప్రవేశపెట్టాలి '' అని టిఆర్ఎస్ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

Kindly, go back to your seats now. విజయ రామారావుగారూ, మీకు అపీల్ చేశాను . మీరు చర్చలో పార్టిసిపేట్ కండి . Kindly avail the opportunity.

( టిఆర్ఎస్ గౌరవసభ్యులు ' జై తెలంగాణా, జై జై తెలంగాణా '' '' కాంగ్రెస్ నాయకుల వాగ్దానం ప్రకారం తెలంగాణా రాష్ట్రం వెంటనే ఏర్పాటుచేయాలి '' అని నినాదాలు చేయసాగారు )

My last and final appeal to you Vijayarama Rao garu - హౌస్ మూడ్ అర్థం చేసుకోండి . మీరు చర్చలో పార్టిసిపేట్ కావాలన్నది అందరి అభిప్రాయం . పార్టిసిపేట్ కాకుండా, సభ నడవకుండా ఉండాలంటే చర్య తీసుకోక తప్పదు . దయచేసి సహకరించండి . We are on the Resolution of thanking the Governor for his reply. Let the House begin the debate. ఆ తీర్మానంపైన మీరు పార్టిసిపేట్ అయితే, ఏ అంశమైనా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది . మీరు ఆ అవకాశం ఉపయోగించుకోండి . The House cannot be stalled like this.

( '' తెలంగాణాపై కాంగ్రెస్ వైఖరి ప్రకటించాలి '' '' తెలంగాణాపై కాంగ్రెస్‌వైఖరి గురించి నోరు విప్పాలి '' అని తిరిగి టిర్ఎస్ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

మాట్లాడే అవకాశం ఉన్నపుడు మీరు హౌస్‌ను స్టాల్ చేయాలంటే - it cannot go on like this. మీరు ఏమ మాట్లాడుతారో మాట్లాడండి .

## ప్రభుత్వ తీర్మానము

## టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move:

" That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House from today upto 18th February, 2008:

Dr. A. Chandrasekhar
Sri A. Govinda Naik
Sri Ch. Lakshma Reddy
Dr. K. Nagesh
Sri Nayini Narasimha Reddy
Smt. Padma Devender Reddy
Sri T. Padma Rao
Sri K. Pratap Reddy
Sri E. Rajender
Sri S. Ramalinga Reddy
Sri E. Ravinder Reddy
Sri T. Harish Rao
Dr. G.Vijayarama Rao "

MR. SPEAKER: Motion moved. The question is:

" That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House from today upto 18th February, 2008:

Dr. A. Chandrasekhar
Sri A. Govinda Naik
Sri Ch. Lakshma Reddy
Dr. K. Nagesh
Sri Nayini Narasimha Reddy
Smt. Padma Devender Reddy
Sri T. Padma Rao
Sri K. Pratap Reddy
Sri E. Rajender
Sri S. Ramalinga Reddy
Sri E. Ravinder Reddy
Sri T. Harish Rao
Dr. G.Vijayarama Rao "

(PAUSE)

The motion was carried and the Members named by the Hon'ble Speaker were suspended from the service of the House upto 18th February, 2008.

MR. SPEAKER: I request the Hon'ble Members, who are named and suspended from the service of the House to kindly leave the House.

(At that juncture, the Hon'ble Members belonging to T.R.S. Legislature Party shouted slogans)

( " ఖబడ్దార్ ఖబడ్దార్ తెలంగాణా వ్యతిరేకులారా " అని టిఆర్ఎస్ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

I request the suspended Members to kindly leave the House. దయచేసి మీరు వెంటనే బయటకు వెళ్లండి .

(" అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం వెంటనే ప్రవేశ పెట్టాలి " జై తెలంగాణా, జై జై తెలంగాణా అని టిఆర్ఎస్ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

( సస్పెండ్ కాబడిన టిఆర్ఎస్ గౌరవసభ్యులను మార్షల్స్ సభనుండి బయటకు తీసుకుని వెళ్లారు )

డా . ఎన్ . జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూల్): క్వశ్చన్స్ కావాలని అందరూ అడుగుతున్నారు . తీసుకోండి సార్ .

మిస్టర్ స్పీకర్ : క్వశ్చనవర్ 9 . 30 లకు ఐపోతుంది .

డా ఎన్ . జనార్ధన రెడ్డి : పోస్ట్‌పోన్ చేయండి .

డా . వై ఎస్ . రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు టిఆర్ఎస్ సభ్యులు సభలో నుండి సస్పెండ్ కావడం ....

(Interruptions from Dr. N. Janardhan Reddy)

MR. SPEAKER: The Government has moved the resolution.

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, రిజల్యూషన్ మూవ్ చేసింది మేము . ఎందుకు మూవ్‌చేశామో చెప్పాలని అన్నారు . కావాలంటే వారిని కూడా రిజల్యూషన్ మూవ్‌చేసి మాట్లాడమనండి .

ఉ.9.50

## సభా కార్యక్రమము

### ప్రత్యేక తెలంగాణా విషయమై సభలో తీర్మానం ప్రవేశపెట్టడం గురించి

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్) : రిజల్యూషన్ అడాప్ట్ అయింది కదా.

శ్రీ కె.రోశయ్య : అడాప్ట్ అయిన తరువాత కూడా, అసలు రిజల్యూషన్ మూవ్ చేసింది మేము. ఎందుకు మూవ్ చేయవలసి వచ్చిందో ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి టైమ్ తీసుకుంటే దానికి మరల అడ్డమా ?

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): సర్, హౌజ్‌ను ఎట్లా రన్ చేయాలనేదానిపై లోపలకి అందరినీ పిలిపించి అడిగారు, అందరి అభిప్రాయాలూ చెప్పారు. ఇక్కడ రోశయ్య గారు రూల్స్ గురించి దబాయిస్తున్నారు. ఎందుకంటే రిజల్యూషన్ మూవ్ చేసిన తరువాత ఓటింగ్ పూర్తయిన తరువాత, ప్రాసెస్ అంతా కంప్లీట్ అయిన తరువాత ' ఇప్పుడు నేను రీజన్ చెప్పుకోవాలనుకుంటున్నాను అని ' అనడం సబబుగా లేదు. మీరు ముందే చెప్పి వుండాల్సింది రోశయ్య గారు. అట్లా కాకున్నా టిఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్ కంటే ముందే సి.ఎం. గారు లేచి వారి అభిప్రాయాలు చెప్పి వుంటే బాగుండేది. కాని ఇప్పుడు చెప్పాలనుకోవడం సబబు కాదు. ఏది ఏమైనా తమరు వారిని పర్మిట్ చేసారు కాబట్టి, ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత మాకందరికీ మాట్లాడడానికి అవకాశమివ్వండి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, రామకృష్ణుడు గారు అనుభవశాలి. టిఆర్ఎస్ వారు వుండగానే ఎక్స్‌ప్లెయిన్ చేసి వుంటే బాగుండేదని అన్నారు. సర్, టిఆర్ఎస్ వారు వుండగానే, హౌజ్ ఆర్డర్‌లో వుండి మాట్లాడడానికి అవకాశం వస్తే ఈ పరిస్థితి ఎందుకు వస్తుంది ? గవర్నరు గారి అడ్రస్ మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడి వుండేవారు.

అట్లా వారు మాట్లాడడానికి తయారుగా లేకపోగా, సభ నడవడానికి సహకరించేందుకు తయారుగా లేకపోయిన కారణంగా, వారిని ఎందుకు బయటకు పంపవలసి వచ్చిందనేది ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. యాజ్ ఎ మూవర్, వారికి రైట్ వుంది. మీరు కూడా మాట్లాడతాను అంటే, నేను అభ్యంతర పెట్టను, మీరు మాట్లాడవచ్చు. అయితే, దయచేసి మీరు కూడా ఒక మోషన్‌ను మూవ్ చేయండి, అప్పుడు మాట్లాడవచ్చు.

MR.SPEAKER : The Hon'ble Leader of the House wants to clarify on this issue for the debate.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఒక అంశాన్ని అపోజిషన్ పార్టీ వారు లేవనెత్తినపుడు, ఆ పార్టీకి చెందిన సభ్యులు సస్పెండ్ అయినపుడు, అధికార పార్టీ వారు ఎన్నోసార్లు వారు చెప్పదలచుకున్నది చెప్పుకుంటున్నారు, మాకు అభ్యంతరం లేదు. అయితే నేను ఒక విషయాన్ని గౌరవ స్పీకర్ గారికి విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఒక ప్రధానమైన అంశం మీద ముఖ్యమంత్రి గారు, వారు లేనపుడు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే, మా అందరి అభిప్రాయాలను వినడానికి మాకు అవకాశం ఇవ్వాలి. ఎందుకంటే, రాష్ట్ర విభజనకు సంబంధించిన **ఒక** ప్రధానమైన అంశం మీద వారు తీర్మానం కోరుతూ ఇక్కడ ఆందోళన చేస్తే, వారిని బయటకు పంపించారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన ప్రధానమైన అంశం మీద ముఖమంత్రి గారు

ప్రస్తావన చేస్తే, మా అభిప్రాయాలు వినడానికి మీరు మాకు కూడా అవకాశం ఇవ్వాలి. దాని మీద ఆ సభ్యులు కూడా వారి అభిప్రాయాలు చెబితే బాగుండేది. కాని ఆ విధంగా కాకుండా వారికి అవకాశం ఇవ్వకుండా వారిని బయటకు పంపించేసి, దానిని సమర్థించుకునే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం. అందుచేత ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత మాకందరికీ కూడా అవకాశాలు ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ ః మీరు అంతా ఊహించి మాట్లాడుతున్నారు. The only thing is being suspension. The process is completed. గౌరవ సభ్యులను సస్పెండ్ చేయడం కోసం ఒక రిజల్యూషన్ మూవ్ అయింది. The question here is very simple. The suspension process is going on. ఒక కొత్త డిబేట్ స్టార్ట్ చేయడం అనేది లేదు. Before the suspension most of the members spoke. It was an appeal to the members to participate in the debate which was not agreed. The Hon'ble Members did not agree and they insist and the house has no option. Now the question is only clarification on the matter .

శ్రీ ఎం.ఎ. గఫూర్ ః మనకు ప్రిసిడెంట్స్ వున్నాయి కదా.

.MR SPEAKER:- It is not a precedent at all. There is no discussion on the debate. The motion is moved and the motion is passed.

SRI AKBARUDDIN OWAISI(Chandrayana gutta) :- All the Members has given their option. It was started from the Hon'ble Finance Minister and then Telugu Desam Party.

MR SPEAKER :- Are you taught about Telangana issue.

SRI AKBARUDDIN OWAISI : When any political party was given option on the issues that the mikes have to be stopped.

MR. SPEAKER :- I totally agree with this.హౌజ్‌ను డిస్టర్బ్ చేయకుండా అపీల్ చేయాలనేది ఫైర్ అభిప్రాయం. అందుకే What I wanted to say is the matter is not for discussion.

SRI AKBARUDDIN OWAISI:- My appeal is important and why don't you give me an opportunity.

MR. SPEAKER :- Owaisi Saab, I will give importance to you also. The question is there are two aspects. One is the technical aspect and another is subject aspect. The matter was on the Governor's address but not on Telangana issue. We will discuss it today, right now on the motion of thanks. Let us leave it.

SRI AKBARUDDIN OWAISI:- Whether it is technical or subject, the MIM and Muslims are both important issues. Telangana also holds the most important subject.

MR. SPEAKER :- Every person is important. I was specified that the support should get from the floor leaders of the house. I request you to stop more troubles. Issues are closed and the members have been suspended. When the issues are closed let us leave it here and go for the discussion Governor's address.

SRI AKBARUDDIN OWAISI :- The floor leaders can be given a chance.

SRI YANAMALA RAMAKRISHNUDU :- I want to go on record.

MR.SPEAKER: There is absolutely no confusion. ప్రొసీజరల్‌గా ఏమీ ఇబ్బంది లేదు. మోషన్ మూవ్ అయింది, మోషన్ ఎడాప్ట్ అయింది. మీరు ఎంత పట్టింపుతో రూల్స్‌ను పాటించాలని నాకు సూచిస్తున్నారో, రోజూ అదే పద్ధతిలో మనం వుంటే అసలు ఇబ్బందులే వుండవు. Motion moved and motion passed. My only appeal is if you are so particular about rules I will go beyond the mood of the house. The motion is moved and the motion is over.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సర్, వన్ మినిట్. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి.

(Interruptions)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్, మీరు కూర్చోండి. The Leader of the House can intervene at any point of time.

ఉ.10.00

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ రోజు టి.ఆర్.ఎస్., సభ్యులను అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం ఎంతైనా బాధాకరమైన విషయం. అది కూడా ఈ ఒక్క రోజుకే కాకుండా, 18వ తేదీ వరకూ సస్పెండ్ చేయడం మరింత బాధాకరమైన విషయం. ఎందుకు సస్పెండ్ చేయవలసి వచ్చిందో, కొంచెం సభకూ, రాష్ట్ర ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది . ఈ సమావేశాలు మొదలయినప్పటి నుండి వారు అలాగే చేస్తున్నారు. అందరూ చూస్తూనే ఉన్నారు. మొట్టమొదట గవర్నర్స్ అడ్రస్ జరిగిన రోజున, వారు గవర్నర్ స్పీచ్ పుస్తకాన్ని ముక్కలుముక్కలుగా చింపి గవర్నర్‌గారిపైన, ఆయన ప్రక్కన కూర్చున్న మీ పైన, గవర్నర్‌గారి మరొక ప్రక్కన కూర్చున్న లెజిస్లేటివ్ కౌన్సిల్ ఛైర్మన్‌పైన విసిరివేసిన విషయం చూసాము. దాని తరువాత కూడా నిన్న కానివ్వండి, ఈ రోజు కానివ్వండి వారు చాలా గట్టిగా తెలంగాణాకి సంబంధించి ప్రత్యేకమైన రాష్ట్రం ఇవ్వమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలనే పట్టుదలతో నిన్నా, ఈ రోజు అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ని పూర్తిగా డిస్టర్బ్ చేసి, అసెంబ్లీని సజావుగా జరగకుండా ఉండే విధంగా ప్రయత్నం చేశారు. నేను ఈ సందర్భంగా ఒక్క విషయం మనవిచేయాలి. కొంతవరకూ దీనికి సంబంధించిన పూర్వాపరాలు చెప్పవలసిన అవసరం ఉంది. ఎప్పుడైనా కూడా గౌరవ సభ్యులు, ఆఖరుకు కొంత మంది వాకౌట్ చేసిన సందర్భంలో కూడా యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఛెయిర్‌లో ఉన్నప్పుడు మేము అందరం ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు వాకౌట్ చేసిన సందర్భాల తరువాత ప్రతిపక్షాలు లేకుండానే, ప్రభుత్వ పక్షం చాలా విశదంగా అరగంట కాదు, ఒక గంట కాదు, రెండు గంటలు క్లారిఫికేషన్స్ ఇచ్చిన సందర్భాలు చాలా గుర్తున్నాయి. ఈ రోజు మామూలు వాకౌట్ కాదు. ఒక ప్రధానమైన పక్షం సస్పెండ్ అయిన తరువాత దీనికి సంబంధించి పూర్వాపరాలు ఇంతకుముందు ఏ విధంగా అసెంబ్లీలో సభా నాయకుడుకానీ, ప్రభుత్వ పక్షంగాని ఏ విధంగా మాట్లాడిందో అదే విధంగా మాట్లాడే ప్రయత్నం చేస్తాము. ఇందులో ఎక్కువ ఉండదు, తక్కువ ఉండదు. విషయాలను ప్రపంచం దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది కాబట్టి చెబుతున్నాను. వారు "ఎందుకు ఈ సభ తెలంగాణా తీర్మానానికి సంబంధించి కేంద్రానికి రెకమెండ్ చేస్తూ, తీర్మానం పాస్ చేయాలి అని" అడుగుతున్నారో తెలియడం లేదు. గవర్నర్స్ అడ్రస్ మీద ఈ రోజు టి.ఆర్.ఎస్.,పార్టీవారికి ముందు మాట్లాడడానికి అవకాశం ఉంది. మామూలుగా మా పక్షం తరఫున మూవ్ చేసిన తరువాత మాట్లాడే అవకాశం తెలుగుదేశం పార్టీకి రావలసి ఉంది. ఈ రోజు ప్రతిపక్ష పార్టీఅయిన తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకుడు ఒంగోలులో వరదలు

చూడడానికి వెళ్లిన సందర్భంలో వారు ఈ రోజు మాట్లాడడానికి అవకాశం ఉండదు, తమ నాయకుడు వచ్చిన తరువాత మాట్లాడాలని తెలుగుదేశం పక్షం వారు తమకు చెప్పారు. వారు చెప్పినప్పుడు, తమరు చెప్పిన విషయం ఏమంటే, ఈ రోజు మామూలుగా ఒకటిన్నర వరకూ గవర్నర్స్ అడ్రస్ పైన కాంగ్రెస్ పార్టీ మాట్లాడిన తరువాత టి.ఆర్.ఎస్., పక్షానికి మాట్లాడడానికి అవకాశం ఉంటుందని చెప్పిన విషయం వారికీ, అందరికీ తెలుసు. టి.ఆర్.ఎస్.,పార్టీకి ఈ రోజు మాట్లాడడానికి సమయం ఉన్నా ఆ సమయాన్ని సక్రమంగా ఉపయోగించి ప్రజాస్వామ్యబద్ధంగా వారి ఆలోచనావిధానం గురించి వారు ప్రపంచం దృష్టికి ఈ సభ ద్వారా తీసుకురావడానికి పూర్తిగా అవకాశం ఉన్నా, దానిని ఉపయోగించుకోలేదు. ఇది చాలా బాధాకరమైన, దురదృష్టకరమయిన విషయం. దీని గురించి, తమరు సభా నాయకుల అభిప్రాయాలు తెలుసుకోవాలని ప్రయత్నం చేసినప్పుడు, తెలుగుదేశం పక్షాన దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ, ఎన్నికల్లో టి.ఆర్..ఎస్., మేమూ కలిసి పోటీ చేసి మేము ఏదో మోసం చేసామనో, లేకుంటే సోనియా గాంధి గారు చెప్పిన మాట మీద నిలబడ లేదనే మాట మీద మాట్లాడారు. నేను అదే విధంగా వెర్బాటం కోట్ చేయకపోయినా మొత్తం మీద ఆ పద్ధతిలో వారు మాట్లాడారు.కొన్ని విషయాలు తప్పకుండా మాట్లాడవలసిన అవసరం ఉంది. అసలు ఈ రాష్ట్రంలో సజావుగా అన్నీ జరుగుతున్న సందర్భంలో, ఇంతకుముందు ఎప్పుడో 30 సంవత్సరాల క్రిందటో, 25 సంవత్సరాల క్రిందటో ప్రత్యేకమైన రాష్ట్రం కావాలని ఒకసారి తెలంగాణా ప్రాంతానికి సంబంధించినవారు మరొకసారి ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన వారు గట్టిగా ఉద్యమాలు చేసిన సందర్భాల్లో , కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గం కానీ, శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అటు తెలంగాణా ప్రజలకు ఇటు ఆంధ్ర ప్రజలకు వారి ఫీలింగ్స్ హర్ట్ కాకుండా, సమస్యలు సమగ్రంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిష్కరించుకోవడానికి అవకాశాలు తప్పనిసరిగా ఉంటాయి, దయచేసి మీరంతా ఒక మంచి భావనతో ఉండండి. అప్పుడెప్పుడో పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం తరువాత వచ్చిన ఆంధ్ర రాష్ట్రం తరువాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ తెలుగువారంతా ఒక్కటిగా ఉంటే, తెలుగు వైభవం చాటుకోడానికి అవకాశం ఉంటుందిఅని ఆమె ప్రజలందరిని ఒప్పించడం జరిగింది. ఒప్పుదలతో, రాష్ట్ర ప్రజలందరినీ, శ్రీమతి ఇందిరాగాంధిగారు అటు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన వారిని ఒకసారి ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన వారిని మరొకసారి ఇలా అందరిని ఒప్పించి ఒక సామరస భావంతో ఉండండి. ఆంధ్రప్రదేశ్‌లో బాగా పని చేసుకోవడానికి అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది అని ఆమె సంకల్పించడం జరిగింది. ఆ సందర్భంలో 1999 ఎన్నికల తరువాత నేను

( అంతరాయం )

ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎంపిక అయిన తరువాత ఒకటి రెండు సంవత్సరాలకు నాకు గుర్తు లేదు కానీ ఒకసారి సోనియా గాంధిగారు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా హైదరాబాద్ వచ్చినప్పుడు మా శాసనసభా పక్షానికి సంబంధించిన, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన సభ్యులు, మేము తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి గురించి ఒక మెమోరాండం సోనియాగాంధిగారికి ఇవ్వాలనుకుంటున్నాముఅని చిన్నారెడ్డిగారు మిగిలిన సభ్యులందరూ నన్ను కోరినప్పుడు నా సమ్మతితో, సోనియాగాంధిగారికి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.

ఉ.**10.10**

అంతకంటే ముందున్నపరిస్థితి ఏమంటే అంతకుముందు ఉత్తరాదిలో మూడు చిన్న రాష్ట్రాలేర్పడ్డాయి. అవి చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఉత్తరాంచల్. ఉత్తరాదిలో మూడు రాష్ట్రాలు ఏర్పడిన సందర్భంలో దురదృ

ష్టవశాత్తూ దాదాపు 1994వ సంవత్సరం నుంచి వరుసగా ఏడెనిమిది సంవత్సరాలు రాష్ట్రం ఆల్‌మోస్ట్ ప్రతి సంవత్సరం కూడా కరువు బారిన పడుతూ వచ్చింది.

(అధికార పక్షం వైపు నుంచి లెగ్ అటువంటిది అన్న మాటలు వినిపించాయి)

ఆల్‌మోస్ట్ ప్రతి సంవత్సరం ఏదో ఒకటో అరో తప్ప కరువు బారిన పడుతూ వచ్చింది. అటువంటి సందర్భంలో తెలంగాణాకి సంబంధించిన మా శాసనసభ్యులు తీవ్రమైన కరువుతో ఇబ్బంది పడుతూవున్న ఈ రాష్ట్రానికి సంబంధించిన సేద్యపు నీటి రంగంలో ఒక్క ప్రాజెక్టు కూడా ఆరోజు అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టలేదు.........

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు డా.నాగం జనార్ధన రెడ్డి గారిచే అంతరాయం )

జనార్ధన్ రెడ్డీ, నేను మిమ్మల్ని కాని, మరొకర్ని కాని, ఏ ఒక్కర్ని కాని విమర్శించాలన్న ఉద్దేశంతో లేచి నిలబడలేదు. ఉన్న విషయాలు, ఆరోజు జరిగిన విషయాలు మటుకే సభ దృష్టికి తీసుకొస్తున్నాను ప్లీజ్.......

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు డా.నాగం జనార్ధన రెడ్డి గారిచే మళ్లీ అంతరాయం )

అధ్యక్షా, ఆ రోజున్న పరిస్థితుల్లో ఓవైపేమో కరువులు వస్తూ వున్నప్పుడు, మరోవైపు తెలంగాణా ప్రాంతంలో ప్రతి సంవత్సరం గోదావరి నుంచి వందలు కాదు వేల శతకోటి ఘనపుటడుగుల నీళ్లు సముద్రానికి తరలిపోతున్నప్పుడు ఆ రోజున్న ప్రభుత్వం సేద్యపు నీటి రంగంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. తరలిపోతున్న నీటిని ఎండిపోతున్న మా పొలాలకు పారించటానికి ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదు. ఆవిధంగా వున్నపరిస్థితుల్లో మేం ప్రత్యేకంగా ఒక రాష్ట్రాన్ని ఏర్పరచుకోగలిగితే....... తెలంగాణా ప్రత్యేకమైన రాష్ట్రం అయితే మా ప్రయోజనాలు బాగా కాపాడుకోగలుగుతామన్న ఉద్దేశంతో.......

అధ్యక్షా, నేను మళ్లీ మనవి చేస్తున్నాను. సోనియా గాంధీ గారికి మెమోరాండం ఇవ్వాలనుకున్నామని నన్నడిగినప్పుడు ప్రత్యేకమైన తెలంగాణా రాష్ట్రం కావాలని ఆ మెమోరాండంలో అడుగుతున్నట్లు చిన్నారెడ్డి గారు నాకు చెప్పలేదు.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు డా.నాగం జనార్ధన రెడ్డి గారిచే మళ్లీ అంతరాయం )

ఉండవయ్యా....... విను....... కాని అందులో తెలంగాణాకు సంబంధించి సంపూర్ణ, సమగ్ర అభివృద్ధి ప్రత్యేకమైన రాష్ట్రంలోనే సాధించుకుంటామన్న నమ్మకం మాకుందన్న పద్ధతిలో వారు ఆ మెమోరాండంలో రాసినట్లు నాకు చివరి నిమిషం వరకు తెలియదు. తీరా వారు సోనియా గాంధీగారిని కలవటానికి ఐదు, పది నిమిషాల ముందు నాకు ఈ విషయం తెలిసినప్పుడు నేను ఆలోచన చేసింది........ వారు ఆ విధంగా అడగడంలో కూడా వారికి మంచిదే అని, వారు అడుగుతున్నది మా పార్టీకి సంబంధించిన అధ్యక్షురాలిని అని, వారికి ఏమైనా సమస్య వుంటే ఆ విధంగా తీర్చబడుతుందని వారు అనుకుంటే దానికి అడ్డుపడటానికి నేను ఎవరిని? ఒక కాంగ్రెస్ శాసన సభా పక్షానికి నాయకుడిని అయినంతమాత్రాన మాకున్న అభిప్రాయాల్లో వ్యక్తిగతమైన అభిప్రాయం ఏదైనా వుంటే అది మా పార్టీ అధ్యక్షురాలికి వారు చెప్పే విషయంలో నేను అభ్యంతర పెట్టవలసిన పని కాని, నేను వద్దని చెప్పవలసిన అవసరం కాని నాకు లేదనిపించి వారు కలవటానికి ముందే

సోనియా గాంధీ గారికి చెప్పి  ఈ విధంగా  వారు కలవటానికి వస్తున్నారమ్మా,  విషయాన్ని విని  మీరు ఆలోచన చేసుకొని తగు నిర్ణయాన్ని చెప్పండని ఆ రోజు నేను ఏమి చెప్పానో ఈ రోజు కూడా అదేవిధమైన నిర్ణయంపై వున్నాను.

( తెలుగుదేశం  పార్టీ సభ్యులు శ్రీ ఇ.దయాకర్‌రావు గారిచే అంతరాయం)

అధ్యక్షా,  వారు ఒకసారి ఆ విధంగా మొదలు పెట్టిన........   చిన్నారెడ్డి గారు, కాంగ్రెస్‌కి  సంబంధించిన మిగిలిన  శాసన సభ్యులందరూ   ఆ రోజు ఒక ఆలోచనతో మొదలు పెట్టిన అంశాన్ని మరికొంత దూరం తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ  వర్కింగ్ కమిటీ వరకు కూడా తీసుకెళ్లిన  తరువాత  కాంగ్రెస్‌పార్టీ అ ధిష్టాన వర్గం దాని గురించి  ఆలోచన చేసింది.  ఆ రోజు మేమందరం కూడా అధిష్టాన వర్గానికి చేసిన సూచన మేరకు  అధిష్టాన వర్గం ఈ సమస్య చాలా జటిలమైన సమస్యగా తయారవుతున్నది తెలంగాణా  ప్రాంతానికి సంబంధించి అభివృ ద్ధి అత్యంత అవశ్యం. అట్లాగే రాష్ట్రంలో మిగిలిన  వెనుకబడ్డ ప్రాంతాలకు సంబంధించిన అభివృద్ధి కూడా అదేవిధమైన అత్యవసరమైన పరిస్థితి ఇందులో ఏమాత్రం తేడాలు వుండకూడదు. కనుక వెనుకబడ్డ ప్రాంతాల యొక్క సమగ్రమైన, సత్వరమైన  అభివృద్ధి  ఉమ్మడి రాష్ట్రంలో జరగాలా లేక  ప్రత్యేకమైన రాష్ట్రం వల్ల  ఏమైనా మేలు వుంటుందా అన్న విషయాన్ని కూలంకషంగా పరిశీలన చేయటానికి, అంతకుముందు రెండు దశాబ్దాల క్రింద ప్రత్యేకమైన రాష్ట్రాలు కావాలని ఒకవైపు తెలంగాణా ప్రాంతం వారు,  ఒకవైపు ఆంధ్ర  ప్రాంతం వారు ఉద్యమాలు చేశారు.    20 సంవత్సరాలు  బాగానే వుంది అనుకున్నా కూడా  మళ్లీ ఇటువంటి  పరిస్థితి రావటానికి అవకాశాలు వస్తున్నాయి కాబట్టి దీనికి సంబంధించి పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ఏది మంచి, ఏది కాదు అని చెప్పి డిసైడ్ చేసుకోవటానికి పూర్తిగా  ఒక నిర్ణయానికి రావటానికి కూడా  ఒక ప్రత్యేకమైన రీఆర్గనైజేషన్ కమీషన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో  సెకండ్   స్టేట్ రీఆర్గనైజేషన్ కమీషన్ వేయాలని కాంగ్రెస్ పార్టీ తీర్మానించి  ఆ రోజు అధికారంలో వున్న ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఆతీర్మానాన్ని పంపించటం కూడా జరిగింది. ఆ తీర్మానానికి జవాబుగా ఎన్‌డిఎ ప్రభుత్వంలో హోం మినిస్టర్‌గా ఆరోజున్న అద్వాని గారి సంతకంతో ఒక ఉత్తరం పంపించటం జరిగింది. కొత్త రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పి మేం అనుకోవటం లేదు. కాబట్టి దానికి సంబంధించి సెకండ్ ఎస్‌ఆర్‌సి వేయాలని మేం అనుకోవటం లేదు అని.

ఉ.10.20

కాబట్టి మీ ఆలోచనను తిరస్కరిస్తున్నామని నిర్ద్వందంగా ఆరోజు హోం మంత్రిగా వున్న అద్వానీగారు కాంగ్రెస్ పార్టీకి ఉత్తరం రాశారు.  ఆ ఉత్తరం రాసే ముందో లేక నాలుగు నెలల తర్వాతో నాకు గుర్తు లేదు గానీ అదే సమయంలో అద్వానీగారే ఇక్కడికి హైదరాబాదుకు వచ్చినపుడు ఎవరో పత్రికా ప్రతినిధులు ఆయనను కలిసి – తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన కొంత మంది నాయకులు తమకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని అడుగుతున్నారు, ఇప్పించండని అడిగితే, ఆరోజు అధ్వానీ గారు అన్నారు, ఎక్కడైనా ఒక రాష్ట్రం ఏర్పడా లంటే ఆ రాష్ట్రానికి సంబంధించిన కేపిటల్ సిటీతో సహా ప్రత్యేకమైన రాష్ట్రంగా ఏర్పాటు చేయడమన్నది ఇంతవ రకు భారతదేశ చరిత్రలో జరగలేదు, ఈ సమస్య చాలా జటిలమైన సమస్య, ఇది తీరాలంటే చాలా కష్టమైన పరి స్థితి అని ఆయన చెప్పడం జరిగింది.   దాని తర్వాత జరిగిన పరిస్థితులు, పరిణామాలు తెలుసు, ఇంత లోపల టిఆర్ యస్ పార్టీ ఉద్భవించడం, ఆ పార్టీ ....

(తెలుగుదేశం పార్టీ నుంచి అంతరాయం )

SRI Y.RAMAKRISHNUDU: I am on a Point of Order.

MR.SPEAKER: I have clarified the issue. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తర్వాత మాట్లా డుదురుగానీ .. The Leader of the House is on his legs. You are well versed with the Rules. Please sit down. I will come to you.

శ్రీ వై. రామకృష్ణుడు : సార్, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్......

MR.SPEAKER: That is what is being clarified. I will come back to you.

శ్రీ వై. రామకృష్ణుడు : సార్, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్, ముఖ్యమంత్రిగారు ఏ విషయం మీద మాట్లాడుతున్నారో మాకు తెలియాలి కదా ! డిబేట్ పెడుతున్నారా, ఇప్పటికే అరగంట అయిపోయింది.

MR.SPEAKER: It is not a debate. Please sit down. I said I will come back to you. Now, please sit down.

(ఈ దశలో టిడిపి సభ్యులు తమతమ సీట్లలోంచి లేచివచ్చి వెల్ దగ్గర నిలబడ్డారు. )

The Leader of the House is on his legs. You are well versed with the rules. I will come back to you. Please sit down.

(గౌరవ సభాపతి సూచన మేరకు వెల్ దగ్గరకు వచ్చిన టిడిపి సభ్యులు వెనక్కి వెళ్లి తమ తమ సీట్లలో ఆశీనుల య్యారు.)

డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి : ఆ మధ్య కాలంలో తెలంగాణా రాష్ట్ర సమితి అనే పార్టీ ఉద్భవించడం, ప్రత్యేక తెలంగాణా కోసం ఉద్యమిస్తున్నామని చెప్పి వాళ్లు ఎజెండా డిక్లేర్ చేయడం, వారు రాజకీయంగా కొన్ని పోరాటాలు చేయడానికి, కొన్ని ఉద్యమాలు చేయడానికి ప్రయత్నాలు చేయడం జరిగింది. ఇంత లోపల ఎన్నిక లొచ్చాయి. ఎన్నికలు వచ్చేసరికి , ఎన్నికలకంటె ముందు కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో, టిఆర్‌యస్‌తో పొత్తు ఏర్పాటు చేసుకునే దాంట్లో భాగంగా , అధ్యక్షా,మనవి చేస్తున్నాను, మేము టిఆర్‌యస్ తో పొత్తు పెట్టుకునే సందర్భంలో టిఆర్‌యస్ పార్టీ కి సంబంధించి వర్కింగ్ అధ్యక్షులుగా ఉన్న .........

డా. నాగం జనార్ధన్ రెడ్డి : ఇది గాంధీభవన్‌లో మాట్లాడుకోవాలి, అసెంబ్లీలో మాట్లాడితే ఎలా సార్?

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఆరోజు టిఆర్‌యస్ పార్టీకి వర్కింగ్ అధ్యక్షులుగా వున్న శ్రీ నరేంద్రగారు గాంధీ భవన్‌కు వచ్చి గాంధీభవన్‌లో ఒక ఉత్తరం మీద సంతకం చేయడం జరిగింది. ఆ ఉత్తరం యొక్క తాత్పర్యం ఏమంటే – మేము మొదటి యస్ఆర్‌సి కి సంబంధించిన విషయాలను పూర్తిగా గమ నంలోకి తీసుకున్నా చాలా చాలా సంగతులు మధ్యలో జరిగి ఉన్నాయి కాబట్టి ఈ రోజున్న పరిస్థితులకు పూర్తిగా సమాధానం రావాలంటే రెండో యస్ఆర్‌సి వేయడానికి మేమిద్దరమూ ఒప్పుకుంటున్నాం – అనే పద్ధతిలో ఒక ఉత్తరం మీద ఆయన సంతకం చేయడం జరిగింది. మేము అదే సమయంలో ఎన్నికలకు పోతున్న సంద ర్భంలో మా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఎన్నికల ప్రణాళికలో కూడా చెప్పిందేమంటే – కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తే రెండో యస్ఆర్‌సి వేసి ఈ తెలంగాణాకు సంబంధించిన సమస్యను శాశ్వతంగా పరిష్కరించే

ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. ఎన్నికలు అయిపోయాయి, 2004 వ సంవత్సరంలో ఇక్కడ కాంగ్రెస్, కాంగ్రెస్‌పార్టీ మిత్రపక్షాలు బాగా మంచి మెజారిటీతో ఎన్నిక కావడం, అక్కడ కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఆ యుపిఏ ప్రభుత్వంలో టిఆర్‌యస్ పార్టీ వాళ్లు కూడా భాగస్వాములు కావడం జరిగింది. ఆరోజు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంలో కామన్ మినిమమ్ ప్రోగ్రామును ప్రకటించడం, తెలంగాణాకు సంబంధించిన అంశాన్ని డిసైడ్ చేసే విషయంలో అన్ని వర్గాలకు సంబంధించి **consensus** తీసుకరావడానికి ప్రయత్నం చేస్తామని ఆ కామన్ మినిమమ్ ప్రోగ్రాములో రాసు కోవడం జరిగింది. ఆవిధంగా కామన్ మినిమమ్ ప్రోగ్రాములో రాసుకున్న మేరకు **consensus** తీసుకరావ డానికి ప్రణబ్‌ముఖర్జీ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటై, దీనికి సంబంధించిన **stakeholders** అందరితో మాట్లాడే ప్రయత్నం వారు చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు విషయంపై మీ యొక్క అభిప్రాయాలేమిటో చెప్పండని ఆయన కొన్ని రాజకీయ పార్టీలను అడగడం జరిగింది. చాలా రాజకీయ పార్టీలు వారివారి అభిప్రా యాలు చెప్పాయి, కొన్ని చెప్పనూ లేదు. వారి వారి ఆలోచనల ప్రకారం చెప్పవలసిన అవసరం లేదని కొంత మంది అన్నారు. కొన్ని పార్టీలైతే నిర్ద్వందంగా వద్దన్నాయి, కొన్ని పార్టీలు కావాలన్నాయి.

డా. నాగం జనార్ధన్ రెడ్డి : ముందు మీ కాంగ్రెస్ పార్టీ కథ చెప్పండి, మిగతా పార్టీల సంగతి మీకెందుకు? తెలంగాణా విషయంలో మీ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటో ముందు చెప్పండి, ముందు మీరు చెప్పి మిగతా పార్టీల అభిప్రాయాలు అడగండి. అధ్యక్షా, వాళ్ల స్టాండ్ చెప్పరు, చెప్పకుండా మిగతా వారి మీద దుమ్మెత్తిపోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు లెటర్ రాయలేదు?

శ్రీ యన్. దివాకర్ రావు: నీవెవరివి అడగడానికి, కూర్చో.

మిస్టర్ స్పీకర్ : దివాకర్‌రావుగారూ, దయచేసి కూర్చోండి.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : జనార్ధన్‌రెడ్డిగారూ, అంత ఆవేశం ఎందుకు? నేను మాట్లాడుతు న్నాను కదా, కొంచెం ఓపికతో వినండి. ఇంతసేపు మాట్లాడిన తర్వాత మా స్టాండ్ ఏమిటో చెప్పకుండా పోతానని ఎందుకు అనుకుంటున్నారు మీరు? తప్పకుండా మా స్టాండ్ ఏమిటో చెబుతాం, ఆవేశపడకుండా వినండి. ప్రణబ్‌ముఖర్జీగారు కూడా అందరు స్టేక్‌హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడే ప్రయత్నం చేశారు. రాజకీయపార్టీలే కాకుండా , దీనికి సంబంధించి ఎవరెవరికైతే ఇన్వాల్వ్‌మెంటు వుందో, ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలకు సంబంధించిన నాయకులతో కూడా మాట్లాడడం జరిగింది. అప్పుడు వివిధ పార్టీలకు చెందిన కొంతమంది అన్నారు – ఆంధ్రప్రదేశ్ ఒకటిగా వుంటే ఉండనీయండి, లేదు విభజన అంటూ జరిగితే మాకు ప్రత్యేకంగా గ్రేటర్ రాయలసీమ కావాలని అన్నవారూ ఉన్నారు.

ఉ.10.30

రాయలసీమలో సముద్ర తీరం లేదని కొంత తెలివిగా అడిగారు. ఎక్కడైనా ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే సముద్రతీరం ఉండాలని రాయలసీమ ప్రాంతానికి చెందిన కొంతమంది తెలివిగా గ్రేటర్ రాయలసీమ అనే కాన్సెప్ట్ తెచ్చారు. ఆయనకు అర్థం అయింది. అంతో, ఇంతో వ్యాపారాలు చేస్తారు కాబట్టి వారు అలా అడిగారు. మమ్ములను, మాతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలను కలిపి గ్రేటర్ రాయలసీమ చేయమని అడిగారు. ఉత్తర కోస్తావారు మరికొంతమంది మాట్లాడుతూ రాష్ట్రం విభజన చేయవలసి వస్తే మా

మూడు జిల్లాలకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇప్పించమని అడిగారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన ముస్లిం మత నాయకులు చాలామంది వారితోబాటు కొన్ని రాజకీయ పార్టీలు కలిసి ఢిల్లీకి వెళ్లి సోనియాగాంధీగారితో, మిగిలిన పెద్దలతో we are also stakeholders. మాకు కొన్ని రిజర్వేషన్స్ ఉన్నాయి, కాబట్టి ఈ రాష్ట్రం ఉమ్మడిగా ఉండాలా, విభజించాలా అనే విషయంలో తప్పనిసరిగా మా అభిప్రాయాలు తీసుకోవలసి వస్తుందని అన్నారు. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల వరకు ప్రత్యేకమైన రాష్ట్రం చేస్తే దానికి సంబంధించిన మంచిచెడులు మాట్లాడవలసిన అవసరం ఉంటుంది. కాబట్టి మా అభిప్రాయాలు వినకుండా ఫైనాలిటీకి రాకూడదని వారు అనడం జరిగింది. సంపూర్ణమైన నమ్మకంతో రాష్ట్రానికి చెందిన మూడు ప్రాంతాలకు చెందిన కాంగ్రెసు నాయకత్వం అంతా ఈ సమస్యను పరిష్కరించవలసిన బాధ్యత అంతా కాంగ్రెసు పార్టీ అధిష్టానంపై పెట్టింది. అలాగే కాంగ్రెసు పార్టీతోబాటు, టిఆర్ఎస్కూడా పెట్టడం జరిగింది.

( టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER : The Leader of the House is on his legs. I said I will give you an opportunity. When the Leader of the House is on his legs, let him complete.

SRI CH. RAJESHWAR RAO : Hon'ble Speaker Sir, I am on point of order.

MR. SPEAKER : I will come to you Rajeshwar Rao garu. Kindly cooperate.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః ఆయన మాట్లాడిన దానికే పాయింట్ ఆఫ్ ఆర్డర్. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే తరువాత అంటే ఎలా?

MR. SPEAKER : This is not a debate. I am telling you I will come to you. Rules are very clear on this. I will come to you. There are certain Conventions, which you are well versed with. The Leader of the House is on his legs……..

(INTERRUPTIONS)

In the initial stage itself I have set the record straight. I have made it very clear.

(INTERRUPTIONS)

SRI P. KESHAV : There are some procedures to be followed.

SRI AKBARUDDIN OWAISI : Sir, why don't you convert this into Telangana debate.

SRI CH. RAJESHWAR RAO : Hon'ble Speaker Sir, I am on Point of Order.

MR. SPEAKER : I do agree that you want to raise Point of Order. You want to raise, without quoting the Rule. The point is when the motion was moved and the Members got suspended, at that point of time I made the issue very clear that we are not on the motion. We are not on the motion at all. It is an issue, which the Leader of the House wanted to enlighten the Members here. After that వారు మాట్లాడిన తరువాత, if you want to intervene, you will be given a chance.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల)ః అయామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. మీరు ఎంత ప్రయత్నించినప్పటికీ తమ పట్టుదల వదలకపోవడం వల్ల ఈ పూట గౌరవ టిఆర్ఎస్ సభ్యులను బయటకు

పంపించారు. ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అయినా వారి పట్టుదల ముందు ఏదీ సాగలేదు. వారిని పంపించివేశారు. తరువాత ముఖ్యమంత్రిగారు లేచి వారిని ఎందుకు వారిని అలా పంపించవలసి వచ్చిందో వివరణ ఇస్తామన్నారు. వివరణ కోసం చూశాము. ఇప్పటికి 15 నిమిషాలు దాటిపోయింది. వివరణ దానికి సంబంధించి కాకుండా అసలు తెలంగాణా ఇష్యూ పైన కాంగ్రెసు పార్టీ ఏవిధంగా చరిత్రలో లేవదీశారు, సోనియాగాంధీ ఏమన్నారు, సెకండ్ ఎస్ఆర్సి చర్చ విషయం గురించి మొదలైనవన్నీ మాట్లాడుతున్నారు. ఇదంతా రాజకీయంగా మన దేశంలో, మన రాష్ట్రంలో పెద్ద చర్చనీయాంశంగా ఉన్నప్పుడు దాని మీద నోటీసు లేకుండా గందరగోళంగా ఉన్న సందర్భంలో , బిఏసిలో చర్చించకుండా , నోటీసు లేకుండా ఎందుకు పంపించవలసిందనే నెపంతో , దానికి వివరణ ఇచ్చే విషయంలో మొత్తం తెలంగాణా ఉద్యమం గురించి దాని పుట్టుపూర్వోత్తరాల గురించి చెప్పడానికి ముఖ్యమంత్రిగారు 15 నిమిషాల సమయం తీసుకున్నారు. ఇది ఎట్టి పరిస్థితులలో న్యాయబద్దమైంది కాదు. మీరు తీసుకున్న నిర్ణయం న్యాయబద్ధమని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. అసలు మీరు అనుమతి ఇచ్చిన తరువాత అనుమతికి పరిమితం కాకుండా నోటీసు ఇవ్వకుండా వేరే సబ్జక్ట్‌లోకి పోవడం మన నిబందనలు అనుమతి ఇవ్వవు. ఎట్టి పరిస్థితులలో ఈ సబ్జక్ట్ పైన ఎవరితో చర్చించకుండా ఎజెండాలో పెట్టకుండా దానికి నోటీసు ఇవ్వకుండా చర్చించడం సందర్భం కాదు అని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : I totally agree with you Rajeshwar Rao garu. తెలంగాణా అనే సబ్జక్ట్ ఇక్కడ చర్చ కాదు. It is only a clarification. లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడుతూ మొదట్లోనే చెప్పారు.

(INTERRUPTIONS)

This is not proper. Let me first clarify the issue. రాజేశ్వరరావుగారు ఒక పాయింట్ రెయిజ్ చేశారు. సభలో జరుగుతున్న పరిస్థితి ఈ విధంగా ఎందుకు వచ్చిందని, ఈ సబ్జక్ట్ మీద చర్చ జరుగుతుందని దాని గురించి లేవనెత్తారని, అది రూల్ కింద ఉందా అని అడిగారు.

(INTERRUPTIONS)

Kindly sit down. లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడేది ఎజెండాలో లేదనేది మీ ఆవేదన. లీడర్ ఆఫ్ ది హౌస్ స్టార్ట్ చేసే సమయంలో ఎందుకు సంబంధం ఉందో , ఫ్లోర్ లీడర్స్ సూచనలు ఇచ్చే సమయంలో they made certain observations also అని చెప్పారు. At the same time, this is only to set the record straight only on why the Members have been sent out. కాని తెలంగాణా సబ్జక్ట్ పైన, ఆ అంశం పైన, under short notice or under short discussion or గవర్నర్ ప్రసంగం గురించి కాదు. When you said, you have something to say, I said yes, you would be given an opportunity.
ఉ 10.40

అయినప్పటికీ లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడుతున్నారు కాబట్టి ఆ తరువాత మీరు అడిగారు. I said yes you would be given an opportunity. So, we will leave it here now. దీని పైన మీకేదైనా క్లారిఫికేషన్ కావాలంటే మీరు వినండి, నేను మాట్లాడేటప్పుడు మీరు వినాలి.

(అంతరాయం)

ఏదైనా క్లారిఫికేషన్ అవసరమనుకుంటే definitely you will be given an opportunity.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్ నగర్): గవర్నర్ ప్రసంగం మీద మాట్లాడమని చెప్పారు. ఒక దిక్కు అన్ని పార్టీల అభిప్రాయం చెప్పమన్నారు. మీరు టిఆర్‌యస్‌కి ఏమి చెప్పారు?

మిస్టర్ స్పీకర్ : సియంగారు ముగిస్తారు. ఆ తరువాత you will be given an opportunity. I will come back to you. Now let me once and for all set the record straight. All of you please sit down. The Leader of the House is giving clarification on a certain issue. After he clarifies, if you have anything else to say, you would be permitted. We will close the matter now. Please sit down.

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ప్రణబ్ ముఖర్జీ గారు consensus తీసుకువచ్చే ప్రయత్నంలో తెలుగుదేశం పార్టీకి కూడా ఉత్తరం రాయడం జరిగిందని నేను భావిస్తున్నాను. వారి ఆలోచనా విధానాలు ఎలా వున్నాయనే విషయాన్ని పర్టిక్యులర్‌గా నేను ఇక్కడ చెప్పవలసిన అవసరం లేదు. వారు ఈ మధ్య కాలం వరకూ we stand by the integrated state of Andhra Pradesh అనే పద్ధతిలో మాట్లాడుతూ వచ్చారు. ఈ మధ్య కాలంలో వారి పబ్లిక్ అట్టరెన్స్ at the appropriate time ........

(అంతరాయం)

ఎప్రాప్రియేట్ డెసిషన్ తీసుకుందాము.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరూ మాట్లాడుదురు. At the appropriate time ఎప్రాప్రియేట్ డెసిషన్ తీసుకుందాము. మేము ఇంకా దీని గురించి చర్చించుకోవలసిన అవసరముందనే పద్ధతిలో వారు మాట్లాడుతున్నారు. నేను ఏదైనా తప్పు మాట్లాడితే దయచేసి మీరు క్లారిఫై చేయండి, నాకు ఏమీ అభ్యంతరము లేదు. నేను ఏదైనా తప్పు మాట్లాడితే, మీ ఆలోచనా విధానాలు కాని విషయాలు మాట్లాడితే మీరు తప్పకుండా క్లారిఫై చేయండి. నేను ఊరికే జనరాలిటీస్ గురించి మాట్లాడుతున్నాను తప్ప I am not trying to criticize any party. నేను ఏ ఒక్కరినీ క్రిటిసైజ్ చేసే ప్రయత్నం చేయడం లేదు. సమస్య ఎంత జటిలమైనదో, క్లిష్టమైనదో అనే విషయాన్ని గురించి మాట్లాడుతున్నాను తప్ప మిమ్మలను విమర్శించే ప్రయత్నాలు చేయడం లేదని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మరొక ప్రక్క నుంచి రాష్ట్రానికి, కేంద్రానికి తీవ్రవాదులకు సంబంధించి ఇంటెలిజెన్స్ నివేదికలు వచ్చాయి. ప్రక్కనున్న చత్తీస్‌గఢ్ ఎక్కువగా ఈ తీవ్రవాదంతో సతమతమవుతున్నది. గడచిన మూడు,నాలుగు సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఉగ్రవాదానికి సంబంధించిన పరిస్థితులు చాలా మెరుగ్గా వున్నాయి. ఉగ్రవాదులు, నక్సలైట్లు కూడా ప్రత్యేకంగా తెలంగాణా రాష్ట్రాన్ని కావాలని వాళ్లు అడుగుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయితే ఈ ఉగ్రవాదుల సమస్య మరింత పెరగడానికి కూడా అవకాశం వుంటుందని ఇంటెలిజెన్స్ నివేదికలు వస్తున్నాయి. ఇవన్నీ కూడా ఆలోచన చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం అన్ని రకాలుగా ఆలోచన చేస్తుంది. ఒకవైపున తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన నాయకులు కొంతమంది మాకు ప్రత్యేకమైన రాష్ట్రం ఇస్తేనే మా ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే నమ్మకం వీళ్లకు వుంది.

మరొక వైపు రకరకాల సమస్యలు వున్నాయి. రాష్ట్రాన్ని ఒకవేళ విభజన అంటూ చేయాల్సి వస్తే ఒకటి చేయాలా, రెండు చేయాలా, మూడు చేయాలా, నాలుగు చేయాలా అనే విషయం తేలకుండా వుంది. ఉగ్రవాద సమస్యలు, తీవ్రవాద సమస్యలు లాంటివి కూడా ఆలోచన చేయవలసిన అవసరం వుంటుంది. వివిధ పార్టీలకు సంబంధించి ఒక ఏకాభిప్రాయం రావడం లేదనే ఉద్దేశ్యంతో దీనిని ప్రత్యేకంగా, కూలంకషంగా పరిశీలన చేయడానికి రెండో యస్ఆర్‌సీ వేస్తేనే మంచిదేమో అని భావించాను. రెండు, మూడు మాసాల క్రితం వేస్తేనే బాగుంటుందనే ఆలోచన కొంత బాగా చేస్తే అప్పుడు మా పార్టీకి సంబంధించిన కొంతమంది సీనియర్ నాయకులతోబాటు టిఆర్‌యస్ పార్టీ చాలా గట్టిగా దీనిని వ్యతిరేకించింది. మా పార్టీకి సంబంధించిన ఒక సీనియర్ నాయకుడు అయితే ఒకవేళ సెకండ్ యస్అర్‌సి వేసి వుంటే ఎన్నికలు అవుతూనే వేసినా ఈ పాటికి ఈ సమస్యకు ఏదైనా పరిష్కారం వచ్చేదేమో, నాలుగు సంవత్సరాల తరువాత ఇప్పుడు సెకండ్ యస్అర్‌సి వేస్తే ఇదేదో సమస్యను దాటవేసే పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అపోహ పడడానికి అవకాశం వుంది. సెకండ్ యస్ఆర్‌సి వేయడానికి ఇప్పుడు సమయం కాదని మా పార్టీకి సంబంధించిన వాళ్లు కూడా అనడం, ఇక టిఆర్‌యస్ అయితే పూర్తిగా దీనిని వ్యతిరేకించడం జరిగింది. కాబట్టి 2nd SRC is not relevant today అనే పరిస్థితి ఒకటి ఉదయించింది. ఇటువంటి పరిస్థితులలో ఒక జడ్జికి అప్పజెప్పి, సెకండ్ యస్అర్‌సి అంటే ఏమిటి అధ్యక్షా? ఒక కమీషన్. A Commission consisting of ఇద్దరు, ముగ్గురు, నలుగురు నిష్ణాతులైన, అన్ని రంగాలలోను, అన్ని విషయాలను చూడగలిగిన ఒక కమీషన్‌ను ఏర్పాటుచేసి, ఆ కమీషన్ అల్టిమేట్‌గా ఏమివ్వాలి అధ్యక్షా? ఇవాళ రాష్ట్రానికి సంబంధించిన మేలు, రాష్ట్ర ప్రజలకు సంబంధించిన మేలు, ప్రజలకు సంబంధించిన అభివృద్ధి ఏ విధంగా బాగా జరగగలుగుతుంది? ప్రత్యేకమైన రాష్ట్రంలో అభివృద్ధి బాగా జరుగుతుందా, లేదా ఒకటిగా వుంటే బాగా జరుగుతుందా? ఈ రాష్ట్రానికి సంబంధించిన పుట్టుపూర్వోత్తరాలు ఎలా వున్నాయి? ఏ విధంగా ఈ రాష్ట్రం అవతరించింది? భాషాప్రయుక్త రాష్ట్రాలు అనే పద్ధతులలో వచ్చిన దీనిని గురించి మళ్లా డైరెక్షన్ మార్చుకోవలసిన అవసరం వుందా, లేదా అనే విషయాలు కూలంకషంగా పరిశీలన చేయడానికి సెకండ్ యస్ఆర్‌సి వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తే అది కూడా వద్దని ఒక స్ట్రాంగ్ అభిప్రాయం వచ్చింది. ఇటువంటి పరిస్థితులలో మళ్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఆలోచన చేస్తుంది. సమస్య చాలా జటిలమైనది, చాలా క్లిష్టమైనది. ఇవాల్టికి ఇవ్వాళే ఇంతకు ముందు చాడా వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ చేసేయండి, చేసేయండి అన్నారు. తేల్చడానికి అంత సులభమైన సమస్య అయితే ఎప్పుడో తేలుస్తాము. కొంచెము జటిలమైన సమస్య, క్లిష్టమైన సమస్య. ఇవ్వాల్టికి ఇవ్వాళే మేము యస్ ఆర్ నో అని చెప్పడానికి అవకాశం లేదు. కాని ఇంతలోపల కాంగ్రెస్ అధిష్టాన వర్గం పొరపాటున కూడా ఊరికే లేదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రానికి సంబంధించిన సత్వర, సమగ్ర అభివృద్ధి జరుగుతుందా, లేదా? ఏ ఒక్క ప్రాంతాన్ని అయినా కూడా అన్యాయానికి గురి అయినదా అనే విషయాన్ని భూతద్దంలో చూసి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరిశీలన చేస్తుంది. ప్రతి ఆరునెలలకు ఒకసారి మ్యానిఫెస్టో ఇంప్లిమెంటేషన్ కమిటి అనేది కూర్చుంటుంది. వివిధ ప్రాంతాలకు సంబంధించిన అభివృద్ధి సక్రమంగా, సమగ్రంగా జరుగుతుందా, లేదా అనే విషయాన్ని పరిశీలన చేస్తుంది. బడ్జెట్‌కు సంబంధించిన ఎలొకేషన్స్ ఏ విధంగా వున్నాయనే విషయాన్ని కూడా పరిశీలన చేస్తుంది. మామూలుగా మా పార్టీలో ప్రజాస్వామ్యం పాలు ఎక్కువే. ఎవరైనా కూడా, ఏ విధమైన ఇబ్బంది వున్నా కూడా కొంత ఓపెన్‌గా మాట్లాడడం ఆనవాయితీనే. మా పార్టీకి సంబంధించిన, ఒక ప్రాంతానికి సంబంధించిన నాయకులు ఎవరైనా ఈ ప్రాంతానికి అన్యాయం జరిగిందని అంటే ఆ అన్యాయాన్ని గమనించే బాధ్యత హై కమాండ్ తప్పకుండా తీసుకుంటుంది. దివంగత నేత, మాజీ సియల్‌పి నాయకుడు శ్రీ పి. జనార్ధన రెడ్డి గారు, వారితోపాటు మర్రి శశిధర్ రెడ్డి గారు పోతిరెడ్డిపాడును ప్రభుత్వం నిర్మిస్తూ వుంటే దానిని వెడల్పు చేసి

సముద్రంలో కలిసిపోయే నీళ్లను సముద్రంలో కాకుండా అదనపు జలాలను, నికరపు జలాలు కాదు అదనపు జలాలను రాయలసీమ ప్రాంతానికి మళ్లించే ప్రయత్నాన్ని చేస్తే ఇది తప్పు......

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఉ. 10.50

(అంతరాయం)

ఉండయ్యా కేశవ్! చెప్పేది విను.

అధ్యక్షా, రాయలసీమకు మేలు చేసే విధంగా, కోస్తా ఆంధ్రాకి, తెలంగాణాకి అన్యాయం చేసే విధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను వెడల్పు చేస్తున్నారని కొంతమంది కాంగ్రెస్ అధిష్టాన వర్గం దృష్టికి తీసుకొచ్చారు. నేను చెప్పిన మాటను తూచతప్పకుండా పాటించాలని కాకుండా, వారు పరిశీలన చేశారు. ఈ రాష్ట్రానికి సంబంధించని ఒక నిష్ణాతుడిని, మహారాష్ట్రకు సంబంధించిన ఇంజనీరును ఇక్కడకి పంపించారు. వారు పోతిరెడ్డిపాడుకు సంబంధించి చేస్తున్న పని కరెక్ట్ అని చెప్పారు. న్యాయంగానే చేస్తున్నారు, దీనివల్ల ఏ ప్రాంతానికి ఏ ఇబ్బంది జరగదు, అన్ని ప్రాంతాల అభివృద్ధికి బాగా ఉపయోగపడుతుందని అన్నారు. అంతేకాని, నా మాట ప్రకారం వారు పోలేదు. ఇతర ప్రాంతానికి సంబంధించిన ఇంజనీరుతో విచారణ జరిపించారు. వారు, ఇక్కడ తప్పు జరగడం లేదని చెప్పారు. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి తెలంగాణాకు సంబంధించి అభివృద్ధి కుంటుపడుతోందని కూలంకషంగా పరిశీలన చేస్తున్నారు. తగు విధమైన సమయంలో కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణా అంశానికి సంబంధించి నిర్ణయం తీసుకుంటారు. ఇవ్వాల్టికి ఇవ్వాళ అటో ఇటో చెప్పమంటే చెప్పడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, విషయం చాలా గంభీరమైనది, జటిలమైనది. ఈ విషయం పై పరిశీలన చెయ్యడానికి, అధ్యయనం చెయ్యడానికి సాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాము. నేనేదో అడ్డు ఉన్నానని కొంత ప్రచారం జరుగుతోంది. తెలంగాణాకు సంబంధించి, ప్రత్యేక రాష్ట్రం రావడానికి అడ్డూ లేను, నిలుపూ లేను. ఫ్యాక్ట్స్ మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాను. రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రిగా, అన్ని ప్రాంతాలకు సంబంధించి సమాన న్యాయం చెయ్యవలసిన అవసరం ఉన్న మనిషిగా, నాకు చేతనైనంతవరకూ వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రత్యేకమైన మేలు చేసే ప్రయత్నం చేస్తున్నాను. మేము అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఎంత మేలు జరిగింది అనే విషయం చరిత్ర చెబుతుంది. తప్పనిసరిగా, ఈ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతానికి చేసిన మంచి పనులను చరిత్ర గుర్తుంచుకుంటుందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో ప్రాజెక్టులు వస్తున్నాయి. వాటికి సంబంధించిన డేటెయిల్స్‌లోకి నేను పోదలచుకోలేదు. ఎవరూ ఊహించని విధంగా తెలంగాణాలో ప్రాజెక్టులు వస్తున్నాయి. తెలంగాణా ప్రాంతం పై, ఇక్కడున్న తెలంగాణా నాయకుల కంటే ఏమాత్రం తక్కువ ప్రేమ నాకు లేదు. తెలంగాణా ప్రాంతం అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం ఉంది కాబట్టి, నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మొదలుపెట్టిన పాదయాత్ర తెలంగాణా ప్రాంతం అయిన చేవెళ్ల నుండి మొదలుపెట్టాను. మహబూబ్‌నగర్, నల్గొండ, అదిలాబాద్ జిల్లాలు తప్ప మిగిలిన అన్ని జిల్లాలలో పాదయాత్ర జరిగింది.

అధ్యక్షా, తెలంగాణా ప్రాంతాలకు సంబంధించిన వ్యక్తులతో నాకు సత్సంబధాలు ఎక్కువే. మా పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు సబిత గాని, గీత గాని లేక సునీత గాని సురేఖ గాని, స్వర్ణ గాని అరుణ గాని ఏ

శాసనసభ్యురాలైనా మా ఇంట్లో మా పిల్లల మాదిరే ఉంటారు. నాకు ఏ ఒక్కరితో ఇబ్బందులు లేవు. మా సీనియర్ నాయకులతో గాని, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన వారితో గాని, కోస్తా ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన వారితో గాని, రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన వారితో గాని ఎవరితో ఏ ఇబ్బందీ లేదు. నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నానంటే కాంగ్రెస్ పార్టీ వల్ల ఉన్నానని మనవిచేస్తున్నాను. చిత్తశుద్ధితో పనిచేస్తున్నాను. నాకు భగవంతుని పై, ప్రజల పై విశ్వాసం ఉంది కాబట్టి ఈవిధంగా బ్రతకగలుగుతున్నాను. టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులకు మనవి చేస్తున్నాను. మీరు, మేము కలిసి ఈ విషయానికి సంబంధించిన సమస్యను పరిష్కరించమని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరాము. ఆ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందో కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి వదిలేద్దాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ పి. కేశవ్‌చే అంతరాయం)

మీరంటే మీరు కాదు (తెలుగుదేశం పార్టీ). ఛి, ఛి, ఛి, ఛి .......... మిమ్మల్ని అనలేదు. ఎందుకంటే, మీ బుద్ధులు తెలుసు. నేను ఇంతకు ముందు అన్నాను. నాకు మనుషుల మీద, దేవుని మీద నమ్మకం ఉందని చెప్పాను. మీకు (తెలుగుదేశం పార్టీ) మనుషులన్నా, దేవుడన్నా నమ్మకం లేదు. నేను టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యుల గురించి మాట్లాడాను. వారిని బయటకి పంపించారనే బాధతో మాట్లాడాను. మనిద్దరం కలిసి ఒక జడ్జికి జడ్జిమెంట్ ఇవ్వమని చెప్పాము. ఆ జడ్జి కేసు విచారణ చేస్తున్నారు. మనిద్దరం కలిసి ఎన్నికలలో పోటీ చేసాము. మనిద్దరం కాంగ్రెస్ అధిష్టానాన్ని నమ్ముకున్నాము. యు.పి.ఏలో మనిద్దరం భాగస్వాములం. అదే విధమైన పద్ధతులలో ఉందాము. పాకిస్తాన్‌కు మనకు సమస్యలున్నాయి. కాశ్మీర్‌ది చాలా జటిలమైన సమస్య. బోర్డర్‌కు సంబంధించిన సమస్య వెంటనే తీరాలంటే తీరదు. ఆ సమస్య ఉండగానే, మిగిలిన సమస్యలను మనిద్దరం ఏ విధంగా తీర్చాలని ఆలోచించాలి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ పి. కేశవ్‌చే అంతరాయం)

కేశవ్! ఇది గోల కాదు. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు. ప్రైవేట్ అఫైర్ కాదు. దేవేందర్ గౌడ్ గారు, కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది, ముఖ్యమంత్రి గారు మోసం చేశారు అనే పద్ధతిలో మాట్లాడారు కాబట్టి నేను చెబుతున్నాను. ఆ విషయం ఆయన మాట్లాడకపోతే నేను జవాబు చెప్పేవాడిని కాదు. ఆ విధంగా మాట్లాడారు కాబట్టి నేను జవాబు చెప్పవలసి వచ్చింది. టి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీలిద్దరం కలిసి ఒక జడ్జికి జడ్జిమెంట్ ఇవ్వమని కోరాము. ఆ జడ్జి ఇంకా చాలా విషయాలు పరిశీలిస్తున్నారు. సోనియా గాంధి ఒక్కరి గురించి నేను మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గురించి చెబుతున్నాను, యు.పి.ఏకి సంబంధించిన మిత్రపక్షాల గురించి చెబుతున్నాను. అందరూ కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఒక నిర్ణయం తీసుకోవాలనే ప్రయత్నం జరుగుతుంది. దీనికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీలతో, వివిధ స్టేక్ హోల్డర్స్‌తో, వివిధ ప్రాంతాలకు సంబంధించిన ప్రజల అభిప్రాయాలు అన్నీ పరిశీలనలో ఉన్నాయి. ఆ పరిశీలన ఎప్పుడు పూర్తయితే అప్పుడు ఒక నిర్ణయం వస్తుంది. ఇవ్వాల్టి రోజున "యస్'' ఆర్ '' నో ''అనే నిర్ణయం కాంగ్రెస్ అధిష్టాన వర్గం తీసుకోవడం లేదు.

ఉ.11.00

తీసుకోలేదు. In the meantime మరలా మనవి చేస్తున్నాను. మేము, తెలంగాణ రాష్ట్ర సమితి, ఉభయ కమ్యూనిస్టులు, మాతో అభిమానంగా ఉంటున్న ఎంఐఎ పార్టీ అందరం కలిసి రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి గురించి ప్రత్యేకంగా పాటుపడుతున్నాం. రాష్ట్రానికి సంబంధించి ఏ విధంగా అభివృద్ధి

సాధించగలుగుతామో, అలాగే రాష్ట్రంలోని వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం,బాధ్యత మామీద ఉంది. నేను గత నాలుగు సంవత్సరాలనుంచి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నాను. రాష్ట్రంలోని వెనుకబడ్డ ప్రాంతమైన రాయలసీమలోని అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడ్డ జిల్లా. అనంతపురం జిల్లా మా జిల్లాకు పొరుగున ఉన్న జిల్లా అయినందున అనంతపురం జిల్లా అభివృద్ధికి కృషి చేయాలనే ఆలోచన ఉన్నా అభివృద్ధి చేయలేని పరిస్థితులున్నాయి. నాకు ఏ ఒక ప్రాంతం అంటే తేడా ఉండదు. నేను కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలమేరకు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, అందులోనూ ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలకు సంబంధించి అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నాం .

(ఈ దశలో తెలుగు దేశం సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డిగారు తమ సీటునుంచి లేచి చేతులు కట్టుకుని నిలబడ్డారు)

MR.SPEAKER: You will be given opportunity. మీకు అవకాశం వస్తుంది.

(అంతరాయం)

Repeated interruptions will prolong.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, సభా సమయాన్ని వృథా చేయాలనే ఆలోచన నాకు లేదు. ముఖ్యంగా జనార్ధనరెడ్డిగారు లేచి నిలబడడం, గుంజీలు తీయడం నాకు ఏమాత్రం ఇష్టం లేదు. కావున దయచేసి కూర్చోవాలని కోరుతున్నాను. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సమస్య యొక్క తీవ్రతను ప్రతి ఒక్కరూ గమనించాలి. తాము ఈరోజు అధికారంలో లేమని, Ball is in someone else Court, మాకెందుకు అనే పద్ధతిలో కొన్ని రాజకీయపక్షాలు ఆలోచిస్తున్నాయి. కానీ మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి స్థాయి అభివృద్ధిని ఆకాంక్షించి అందరం కలసి మంచి ఆలోచనలు చేద్దాం. సమస్య ఎప్పుడు తెగుతుందో అప్పుడు తెగనివ్వండి. ప్రస్తుత సమస్య జటిలమైనది కాబట్టి తొందరగా తెగాలని అంటే కాదు. కొంత సమయం పడుతుంది. సమస్య తెగేలోపు మనకు కొంత క్లారిటీ ఉండాలనే విషయం మనవిచేస్తున్నాను.

నేను నిన్న మా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కూడా చెప్పాను. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి సంబంధించి చిన్న కన్‌ఫ్యూజన్ ఉండటంవల్ల పొలిటికల్‌గా కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి బలహీనపడడానికి అవకాశాలున్నాయని చెప్పాను. తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన కన్‌ఫ్యూజన్ ఉండకూడదు. లోగడ జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి, మేం కలిసి పోటీ చేసినా కూడా తెలుగుదేశం పార్టీ తెలంగాణాలో రెండు జిల్లాలు గెలుచుకుంది. మేం, తెలుగుదేశం పార్టీ ముఖాముఖి పోటీచేసిన కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అన్ని జిల్లా పరిషత్తులు మేం గెలుచుకున్నాం . Any confusion to political party ఎటువంటి కన్‌ఫ్యూజన్ లేకుండా మేం, తెలంగాణ రాష్ట్ర సమితి, కమ్యూనిస్టు పార్టీలకు కూడా ప్రత్యేకంగా మనవిచేస్తున్నాం. సీపీయం మాకు ఈరోజువరకు మిత్రపక్షమే. వారూ, మేం కూడా రాజీ లేకుండా సెక్యులరిజం పట్ల అంకితభావంతో కృషిచేస్తున్నాం. సీపీయంవారు లేకపోతే యూపీఏ మనుగడ లేదు. సీపీయం కన్నా సీపీఐ ఇంకా కొంత మేలు. వారు మంచిచెడ్డల గురించి ఆలోచిస్తున్నారు. సీపీయంవారు కూడా మంచి ఆలోచన చేస్తున్నారు. MIM is also a very important party in the State. వారికి సంబంధించిన అభిప్రాయాలు కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. అందరం కలసి మంచి పద్ధతుల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకవెళ్లడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ, తెరాస సభ్యులను మరొకసారి కోరుతున్నాను.

(అంతరాయం)

తెరాస సభ్యులు అసెంబ్లీ సజావుగా జరగడానికి అవకాశం ఇస్తామని, అసెంబ్లీ సమావేశంలో చర్చలో పాల్గొంటామని, వారి అభిప్రాయాలు చెప్పడానికి ప్రయత్నిస్తామని వారు వస్తే రేపు అయినా, ఈరోజు అయినా సస్పెన్షన్ విత్‌డ్రా చేసుకోవడానికి ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

(నాగం జనార్ధనరెడ్డినుంచి అంతరాయం)

MR.SPEAKER : Some of the floor leaders and we hope can speak and sort them out.

SRI P.KESAV: Let them invite. The Leader of the House has to invite them.

SRI AKBARUDDIN OWAISI: Some time may be given. They cannot come immediately.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, వారిని కూడా పిలిస్తే బాగుంటుంది. వారి అభిప్రాయాలు వారు చెప్తారు. ఎన్నికలకు ముందు వారిద్దరి మధ్య జరిగిన వ్యవహారాలు ఎవరికీ తెలియవు, రాష్ట్ర ప్రజలకు తెలియదు, మాకు కూడా తెలియదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు దాదాపు గంట సమయంపైన తెరాస, కాంగ్రెస్ పార్టీలకు మధ్య ఎన్నికలకు ముందు, తర్వాత జరిగిన చాలా అంశాలు చెప్పారు. తెరాస వారు విన్నారో, లేదో నాకు తెలియదు. వారు కూడా విని వాస్తవం చెప్పాలి. కావున వారిని కూడా సభలోకి పిలిస్తే తెలంగాణకు సంబంధించి ముఖ్యమంత్రిగారు చెప్పినది వాస్తవమో, కాదో తెలుస్తుంది. రాయలసీమ, కోస్తా, తెలంగాణ మూడు ముఖాలు, ఢిల్లీలో ఒక ముఖం ఉందని, కాదని అంటున్నారు. వారిని కూడా పిలిస్తే వారి కథ ఏమిటో తెలుస్తుంది కావున వారిని కూడా పిలవండి.

శ్రీ చాడ వెంకటరెడ్డి: అధ్యక్షా, సభా నాయకుడు తెరాస సభ్యులను కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొనాలని కోరారు. మనమందరం కూడా కోరాం కానీ వారు వినలేదు. కావున సభ తరపున అప్పీల్ చేస్తే బాగుంటుంది. తెలంగాణ అంశంపైన, ఇతర అంశాలపైన చర్చించడానికి అవకాశముంటుంది కాబట్టి తెరాస సభ్యులకు సభనుంచి అప్పీల్ చేస్తే బాగుంటుంది కావున వారి సస్పెన్షన్ ఎత్తివేయడానికి ప్రభుత్వంవైపునుంచి తీర్మానంపెట్టి, వారిని సభకు పిలవడానికి మేం అంగీకరిస్తున్నాం.

SRI AKBARUDDIN OWAISI: I thank you very much Sir for seeking our opinion and given me an opportunity in this regard. I would like to remind once again the Hon'ble Leader of the House raised to give a clarification. Please let us close this issue. When this issue is opened we welcomed this. But, at the same time, the Hon'ble Chief Minister has given a clarification that he does not mind if the suspended TRS Members would be brought back to the House. In our opinion that we should call back the TRS Members. Let them also be part of this debate, I think we can have healthy debate in this regard.

MR.SPEAKER : I have a suggestion.

ఉ.11.10

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చివరకి చెప్పిన మాట ఒక్కటే, ఎవర్నీ లేకుండా చేసి సభను నడుపుకునే ఉద్దేశం లేదనే విషయం వారి మాటల్లో స్పష్టంగా చెప్పారు. సభను 20 నిముషాలు వాయిదా వేద్దాం. దయచేసి మీరు తెరాస పార్టీ సభ్యులతో మాట్లాడండి, మీతో పాటుగా మా పార్టీ నుంచి కూడా ఎవర్నన్నా రమ్మంటే వస్తారు. కానీ, మరలా "మా స్టాండ్ మాదే, ప్రభుత్వం తీర్మానం పెట్టాలి లేకపోతే సభ నడవదు" అని టిఆర్ఎస్ పార్టీ వారు అంటే వారిని సభలోకి తిరిగి పిలిచి ప్రయోజనం ఏమిటో మీరు ఆలోచించండి. అందువల్ల వారు సభ లోపలకి వచ్చి అందరి ఆలోచనలకు అనుగుణంగా, మనం మాట్లాడుకొనే విధంగానే, గవర్నర్ ప్రసంగంపై మాట్లాడేటప్పుడు వారి వాదన ఎంత బలంగా పెట్టగలిగితే అంత బలంగా పెట్టమనండి, కానీ తీర్మానమే చేయాలి అని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడం కానీ డిమాండ్ చేయడం కానీ న్యాయం కాదు, వారు సలహా చెప్పవచ్చు అంత వరకే.

MR.SPEAKER : Now we will adjourn the house for 10 minutes and we will set right the matter. Now the House is adjourned for 10 minutes.

(Then the House adjourned at 11.11 am for 10 minutes).

(The House re-assembled at 12.35 p.m. with Hon;ble Speaker in the Chair)

## ప్రభుత్వ తీర్మానము

## టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల సస్పెన్షన్‌ను ఎత్తివేయడం గురించి

MR.SPEAKER: Minister for Legislative Affairs to move the motion.

SRI KONEJETI ROSAIAH: Speaker Sir, under proviso to sub-rule 2 of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I beg to move:

"That the suspension of the following T.R.S. members be terminated:

Dr. A. Chandrasekhar
Sri A. Govinda Naik
Sri Ch. Lakshma Reddy
Dr. K. Nagesh
Sri Nayini Narasimha Reddy
Smt. Padma Devender Reddy
Sri T. Padma Rao
Sri K. Pratap Reddy
Sri E. Rajender
Sri S. Ramalinga Reddy
Sri E. Ravinder Reddy
Sri T. Harish Rao
Dr. G.Vijayarama Rao "

MR.SPEAKER: Motion moved. The question is:

"That the suspension of the following T.R.S. members be terminated:

Dr. A. Chandrasekhar

Sri A. Govinda Naik
Sri Ch. Lakshma Reddy
Dr. K. Nagesh
Sri Nayini Narasimha Reddy
Smt. Padma Devender Reddy
Sri T. Padma Rao
Sri K. Pratap Reddy
Sri E. Rajender
Sri S. Ramalinga Reddy
Sri E. Ravinder Reddy
Sri T. Harish Rao
Dr. G.Vijayarama Rao "

(Pause)

The motion was adopted and the suspension was terminated.

(The T.R.S. members entered the Assembly Hall)

## సభా కార్యక్రమము

## ప్రత్యేక తెలంగాణా విషయమై సభలో తీర్మానం ప్రవేశపెట్టడం గురించి

MR.SPEAKER: Now Motion of to Thanks on the Governor's Address.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : ఈ రోజు శాసనసభలో బిఏసిలో గాని, లేక ఎక్కడ కూడా బిజినెస్‌లో కూడా లేనటువంటి సబ్జెక్టు ఇది అనుకోకుండా శాసనసభలో ప్రస్తావనకు రావడం, సభా నాయకుడిగా వారికి అధికారం వుంది. ఏదైనా ఒక అంశంపైన మాట్లాడేటువంటి అధికారం వారికి వుంది, మీరు కూడా అనుమతించారు. అయితే ఇక్కడ అధ్యక్షా, 1.15 నిమిషాల పాటు ముఖ్యమంత్రిగారు మాట్లాడారు ఒక అంశంపైన. ఆ సబ్జెక్టు కూడా చిన్న సబ్జెక్టు కాదు. చాలా ప్రధానమైన సబ్జెక్టు. రాష్ట్రంలో గత 7, 8 సంవత్సరాలుగా, మరీ ముఖ్యంగా ఈ 3,4 సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రజల దృష్టంతా కూడా తెలంగాణా అంశము, రాష్ట్రంలో దాని చుట్టూ తిరుగుతున్న రాజకీయ పరిణామాల చుట్టూ తిరుగుతూ వుంది. మొదటిసారి ముఖ్యమంత్రి గారు శాసనసభలో మరి కాంగ్రెస్ పార్టీ విధానమా? లేకపోతే వారి సొంత విధానమా? సొంత ఆలోచనా? ఏదైతేనేమి ఈ రోజు కొన్ని విషయాలు ఇక్కడ ప్రస్తావనకు తీసుకువచ్చారు. అయితే కాంగ్రెస్‌లో అధ్యక్షా, జరిగిన పరిణామాలు అన్నీ కూడా వారు చాలా వివరంగా చెప్పుకుంటూ, వారు అపోజిషన్ లీడరుగా వున్నపుడు చేసిన కార్యక్రమాలు, అదేవిధంగా 1989 నుంచి, తరువాత 1969లో రాష్ట్రంలో జరిగిన ఉద్యమాలు గురించి ప్రస్తావనకు తీసుకువచ్చారు. ఆవిధంగా తెలంగాణ అంశంపై అంతా కూడా చాలా కూలంకషంగా వారి అభిప్రాయాన్ని చెప్పడానికి ప్రయత్నం చేశారు. కాబట్టి దయచేసి మాకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలి. అంతేగాని, మధ్యలో 5 నిమిషాలో, లేదా సగంలోనో మాట్లాడేసే విషయం కాదు. మేము కూడా ప్రధాన ప్రతిపక్షంలో వున్నాము, బాధ్యత గల వ్యక్తులము. కనుక, మా అభిప్రాయాలు కూడా ప్రజానీకానికి తెలియవలసిన అవసరం వుంది. కాబట్టి, దయచేసి మాకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలని వినయపూర్వకంగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రి గారు తెలంగాణ సమస్యను ఏ స్థాయికి తీసుకువెళ్లారంటే భారత్, పాకిస్తాన్ యుద్ధము జరుగుతుంది కాశ్మీరు సమస్య మీద. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న కాశ్మీరు సమస్యతో తెలంగాణ సమస్యను పోల్చారు.

(అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

అక్కడ వున్నటువంటి కాశ్మీరీ ప్రజానీకం ప్రతిరోజూ ఏవిధంగా ఇబ్బంది పడుతున్నారో, అక్కడ వున్నటువంటి వందలాది ప్రజానీకం ఏవిధంగా చనిపోతున్నారో, ఒక రావణ కాష్టంగా రెండు దేశాల మధ్య కొనసాగుతున్న కాశ్మీరు సమస్యతో దేశం మధ్యలో వున్న సమస్యతో తెలంగాణ ప్రజల జీవితాన్ని ముడిపెట్టి దానికీ, దీనికి పోల్చుకుంటూ వారిచ్చిన అభిప్రాయం అ విధంగా వుంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, I have got lot of respect for Devendar Goud Garu. నేను మాట్లాడిన మాటలకు సంబంధించి ఏం అర్థం చేసుకోమని చెప్పాను. అత్యంత పెద్ద సమస్యలు వున్నా కూడా ఎక్కడెక్కడైతే సర్దుబాట్లకు అవకాశాలు వున్నాయో, అక్కడ ఆ విధంగా సర్దుబాట్లు చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు కదా. మనమేమో ఒక దేశానికి, ఒక దేశానికి మధ్య చాలా తీవ్రమైన సమస్యలు వున్నా కూడా ఎక్కడైతే ఇద్దరూ కలిసి మ్యూచ్‌వల్ బెనిఫిట్ ఏవిధంగా పొందగలుగుతాయి అనే ఉద్దేశంతో రెండు దేశాలు కూడా ప్రయత్నం చేస్తున్నాయి కదా.

మ.12.40

మనం ఒక దేశానికి సంబంధించిన వాళ్లం, ఒక రాష్ట్రానికి సంబంధించిన వాళ్లం, అన్నదమ్ములలాంటి వాళ్లం.చిన్న చిన్న సమస్యలుంటే పరిష్కరించుకొని అభివృద్ధి పథంలో వెడుతూ ఏదైనా అపరిష్కృతంగా ఉన్నవాటిని జాగ్రత్తగా ఆలోచన చేసుకొని పరిష్కరించుకుందామని మాట్లాడాను తప్ప మరో ఉద్దేశం కాదు. I am definitely not comparing our problem with that of India and Pakistan. No. I would request Devender Goud garu to please look at the spirit of my speech.

MR. SPEAKER: To add a little more, in fact 2005 లో పాకిస్థాన్ లెజిస్లేటర్స్ , మన లెజిస్లేటర్స్ అంతా కలిసి ఇదే హాలులో మనం కామన్ వెల్త్ సెమినార్ కూడా జరుపుకున్నాం .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నేను ఇందులో కొద్దిగా ఆవేదన చెందడానికి కారణం ఏమిటంటే తెలంగాణా అంశం ఈ రోజుకు ఈ రోజు వచ్చిన అంశం కాదు. ఎప్పటినుండో ఈ అంశం ప్రస్తావనకు వస్తోంది. ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వ్యక్తి చాలా బాధ్యతతో యావత్ రాష్ట్రాన్ని అంతా కూడా సమదృష్టితో ముందుకు తీసుకువెళ్లవలసిన వారు కనుక, ఎందుకు ఈ సమస్య రైజ్ అవుతున్నదో, ఎందుకు ఈ సమస్య మూల కారణాలు ఏమిటో సరైన విశ్లేషణ చేయకుండా రాగ్ కంపారిజన్ చేస్తున్నారని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను తప్ప వారి ఉద్దేశం ఏమిటనేదాంట్లోకి నేను వెళ్లదలుచుకోలేదు .

(అంతరాయం)

అధ్యక్షా, ఈ రోజు ముఖ్యంగా తెలంగాణా అంశం గురించి ఒకసారి ఆలోచించండి . ముఖ్యమంత్రిగారు గంట పదిహేను నిముషాలు మాట్లాడినా మేము ఎక్కడా గొడవ చెయ్యలేదు. వారు ఏమి మాట్లాడినా విన్నాము అవసరమనుకున్న పాయింట్స్ రాసుకున్నాం . ఇప్పుడు ఈ సమస్య ఇక్కడ ఉన్న ఏ నలుగురికో సంబంధించిన సమస్య కాదు. బయట ఉన్నటువంటి వాతావరణాన్ని కూడా ఒక బాధ్యతగల సభ్యులుగా చూడగలగాలి. సమస్య వచ్చినప్పుడు ఏ విధంగా ప్రవ ర్తించామనేది చరిత్ర మన గురించి రాయబోతోంది కనుక దాని గురించి నేను చెప్పదలుచుకున్నాను. ఈ నాడు వారొక విషయం చెప్పారు- "

మేము 1999 లో అపోజిషన్ లో ఉన్ననాడు సోనియా గాంధీ గారు హైదరాబాదు వచ్చినప్పుడు డా. జి. చిన్నారెడ్డి గారు మొదలగు శాసనసభ్యులందరు కూడా కలిసి నా దగ్గరకు రిప్రెజెంటేషన్ తీసుకు వచ్చారు. ఆ రిప్రెజెంటేషన్ తీసుకుని మేము సోనియాగాంధీ గారికి ఇచ్చాము. కానీ అందులో తెలంగాణా ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అనుకున్నాను గానీ ప్రత్యేక రాష్ట్రం గురించి ఉన్నదని నేను చూడలేదు " అని ముఖ్యమంత్రిగారు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారని నేను అర్థం చేసుకున్నాను. అదే విధంగా వారు ఇచ్చిన రీజన్ కూడా చూస్తే అప్పటివరకు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి జరగలేదు కనుకనే తెలంగాణా సెపరేట్ కావాలని చెప్పి మా కాంగ్రెస్ శాసన సభ్యులు కోరుతున్నారు, కనుక వారి డిమాండ్ కూడా సమంజసమనే నాకనిపించింది అని చెప్పినట్లుగా నాకనిపించింది. కాదు వేరే ఏదైనా ఉంది అంటే క్లారిఫై చెయ్యమనండి అధ్యక్షా. 1999లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది కనుక, అప్పుడు అభివృద్ధి అంటూ జరిగితే తెలంగాణా వాదం ఉండేది కాదు కనుక ఈ వాదన రావడానికి కారణం తెలుగుదేశం పరిపాలనే అని నాకు అనిపించింది అని వారన్నారు. 1969వ సంవత్సరంలో ఎవరు ప్రభుత్వంలో ఉన్నారు? తెలంగాణాలో యువకులు, రక్తపాతం చేసి కాల్పులు చేసి నానా భీభత్సం సృష్టించారు. అప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉన్నది? అప్పటికి తెలుగుదేశం పార్టీ పుట్టను కూడా పుట్టలేదు . తెలుగుదేశం పార్టీ 1983 లో అధికారంలోకి వచ్చింది. 1969 లో ఉద్యమం ఎందుకు వచ్చింది? 1972 లో జై ఆంధ్ర ఉద్యమం ఎవరి పరిపాలన ఉన్నప్పుడు వచ్చింది? జంటిల్‌మెన్ అగ్రిమెంట్ లో సంతకాలు పెట్టినప్పుడు ఉన్నటువంటి వ్యక్తి రాజశేఖర రెడ్డి గారు ఇక్కడే ఉన్నారు. ఆ విధమైనటువంటి అగ్రిమెంటు అమలు చెయ్యడానికి మీరెప్పుడైనా చొరవ చూపించారా? పోనీ ఆ అగ్రిమెంట్ బిగినింగ్‌లో మేమేమైనా అధికారంలోకి వచ్చామా? రాష్ట్రం ఫార్మేషన్ అప్పుడు ఎవరు అధికారంలోకి వచ్చారు? పెద్దమనుషుల ఒప్పందంలో ప్రతి అంశాన్ని ఉల్లంఘించిన మీ ప్రవర్తన, మీ యొక్క పరిపాలనా విధానం, మోసం, దగా తెలంగాణా ప్రజలు ఎప్పుడూ మర్చిపోలేరని నేను గుర్తుచేయదలుచుకొన్నాను. ముఖ్యమంత్రిగారు తప్పుదోవ పట్టించి ఇదేదో తెలుగుదేశం పార్టీనో లేదా ఇంకేదో పార్టీల వల్ల ఈ ఉద్యమాలు వచ్చాయంటుంటే నేను తీవ్రమైన అభ్యంతరం తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్ననాడు ఇదే సమస్య వచ్చినప్పుడు అపోజిషన్ లీడర్‌గా శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నారు. ఆనాడు తెలంగాణా ప్రాంతంలో సామాజికంగా, ఆర్థికంగా వచ్చిన మార్పుకు ఎవరు బాధ్యులో మనం చర్చ పెడదాము అన్నాము, కానీ దానికి మీరు సిద్ధ పడలేదు. ఈ నాడు మీ యొక్క తప్పిదాలను, ఎత్తుగడలను ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా మాట్లాడి ప్రజానీకాన్ని కన్‌ఫ్యూజ్ చేస్తూ , మీరు ఏదో విధంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఈ 58 సంవత్సరాలలో మీ యొక్క పరిపాలనా విధానాలతో, మీరు చేసిన మోసాలతో తెలంగాణా ప్రజలు నలిగిపోయారని నేను మనవి చేస్తున్నాను. అనేక విషయాలలో అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా మాట్లాడుతున్నారు. "58 సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలను మోసం చేస్తున్నాము'' అని వెంకటస్వామిగారు, సి.డబ్ల్యు.సి మెంబరు మరియు అపార రాజకీయ అనుభవం ఉన్నటువంటి వ్యక్తి చెప్పిన ఈ విషయం టి.వి.లలో వచ్చింది, వార్తా పత్రికలలో వచ్చింది. ముఖ్య మంత్రిగారు ఈనాడు ఒక విధంగా మాట్లాడతారు, రేపొక విధంగా మాట్లాడతారు, మధ్యలో ఇంకొక రకంగా మాట్లాడతారు. మొత్తం తెలంగాణా ప్రజానీకాన్ని, రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారు. తాము అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ వాళ్లు , టి.ఆర్.ఎస్. వాళ్లు కలిసి ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందాలు చాలా చిత్ర, విచిత్రమైనవి. ఒక వైపు ఫస్ట్ ఎస్.ఆర్.సి.ని రెస్పెక్ట్ చేస్తూ, తెలంగాణా తదితర రాష్ట్రాల ఏర్పాటు అవసరాన్ని గుర్తించి మేము రెండవ ఎస్.ఆర్.సి ని వేయదల్చుకున్నామనేటువంటి తీరు, డ్రాఫ్టింగ్ చేసినటువంటి తీరు చాలా చిత్రమైనవి అధ్యక్షా. అందులో కూడా ఒకాయన చూశానంటారు, ఒకాయన చూడలేదంటారు. ఆ రోజు అర్జునుడిని ద్రోణాచార్యుడు నీ ఏకైక లక్ష్యం ఏమిటి అని అడిగినట్లుగా రాజశేఖర రెడ్డిగారి ఏకైక లక్ష్యం

ముఖ్యమంత్రి కావాలని . ఎందుకంటే ఆ రోజు రాజశేఖర రెడ్డిగారు చాలా స్పష్టంగా చెప్పారు నేను ముఖ్యమంత్రిని కాకపోతే రాజకీయం నుండి వెళ్లిపోతాను అని. కనుక వారు ముఖ్యమంత్రి కావాలనే తాపత్రయంతో ఎన్నో మోసాలు చెయ్యడానికి ఆ రోజు సిద్ధ పడ్డారు.

మ.12.50

అందులో అన్నిటికం టె అతి పెద్ద మోసం, తెలంగాణా ప్రజలకు చేసిన మోసం ఆ విషయాన్ని కాదంటారా ఒకసారి అర్థం చేసుకోండి అని నేను చెప్పదల్చుకున్నాను. ఈ నాడు ఒకసారి మీరు ఆలోచన చేస్తే కామన్ మినిమమ్ ప్రోగ్రాము అంటారు. రెండవ వైపు మేము ప్రణబ్‌ముఖర్జీ కమిటి వేసినాము. కమిటి అందరి అభిప్రాయాలు తెలుసుకుంటూ వున్నది. ఈ నాడు ప్రపంచంలో ఏదన్నా రాజకీయ పార్టీ, విచిత్రాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఒక రాజకీయ పార్టీ, అన్ని రాజకీయ పార్టీలకు ఉత్తరాలు రాస్తుంది, పిలిపించి తెలంగాణాపైన మీ అభిప్రాయం ఏమిటి చెప్పమంటుంది. అసలు మీ అభిప్రాయం ఏమిటో చెప్పకుండా మీ అభిప్రాయం గురించి అందులో ఏమాత్రం మెన్షన్ చేయకుండా అయ్యా మేము ఈ విధంగా చేయదల్చుకున్నాము, ప్రధాన రాజకీయ పార్టీ, ఎన్నికలప్పుడు ఒప్పుకున్న పార్టీ .ఒక విషయం అడుగుతున్నాను. ఈ నాడు మీ శాసన సభ్యులు కాని ముఖ్యమంత్రిగారు కాని ప్రణబ్‌ముఖర్జీ కమిటి కాని, ఈరోజు టిఆర్ఎస్ వాళ్ళు, వాళ్ల అధ్యక్షుడు నాకు తెలిసి ఒకటి కాదు రెండు కాదు ఎన్నికలప్పుడే కాదు ప్రతిసారి కూడా ఒక విషయం చాలా స్పష్టంగా చెబుతున్నారు. ఒకే విషయం ఏమంటే మా తెలంగాణా రాష్ట్ర సమితి ఏర్పడ్డదే తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయడానికి. ఈ రాష్ట్రాన్ని విడగొట్టడమే మా యొక్క ప్రధాన ,ధ్యేయం అని వాళ్లు స్పష్టంగా చెప్పినారు. మరి వాళ్లతో పొత్తు పెట్టుకొని వాళ్లతో అగ్రిమెంటులు చేసుకొని ఎన్నికల్లో నిలబడ్డటువంటి ఒక రాజకీయ పార్టీగా ఆ నాడు మీకు తెలియదా అండీ వాళ్ల కండువాలు తీసుకొని మీ పార్టీ అధ్యక్షురాలి మెడలో వేసుకున్ననాడు, వాళ్ల కండువాలు తీసుకొని ఆ నాడు పిసిసి అధ్యక్షులుగా వున్నటువంటి డి.శ్రీనివాస్‌గారు వేసుకున్నప్పుడు, ఎన్నికల్లో గెల్చినప్పుడు ఇవి అన్ని జ్ఞప్తికి రాలేదా, ఈ విషయాలు తెలియదా? టిఆర్ఎస్ పార్టీ ఇంకో ఏదో పెద్ద మార్పు తీసుకొని వస్తానని చెప్పి ఆ రోజు చెప్పిందా? లేకపోతే టిఆర్ఎస్ పార్టీ మేము చాలా విధాలైనటువంటి ఆర్థిక సంస్కరణలు తేవడానికి మాకు ఓటు వేయమని చెప్పిందా? నేను రాష్ట్రం విడకొట్టడానికి ఏర్పాటు చేయబడ్డ పార్టీ నాది కనుక రాష్ట్రం విడకొట్టడమే నా ధ్యేయం కనుక నా పార్టీనే దాని కోసం పుట్టింది కనుక అని చెప్పిన పార్టీతో ఎన్నికల పొత్తుగడ పెట్టుకున్న మీరు, 4 సంవత్సరాల తరువాత వాళ్లు ఎందుకు ఈ రోజు వాళ్లేమో జై తెలంగాణా అని పోడియం దగ్గర నిలబడుతారు. ఆ నాడు గెల్చిన తరువాతనే వెంటనే తీర్మానం పెట్టాలని మీరు ఇస్తామన్నారు కదా, ఎందుకు ఇవ్వలేదని వాళ్లు అడగరు. వాళ్లు కేంద్ర మంత్రివర్గంలో చేరుతారు, ఇక్కడ రాష్ట్రంలో మంత్రులుగా తీసుకుంటారు. మీరు కలిసున్న రోజులు ఇద్దరు బాగానే చేస్తారు. మా వాళ్లు చెబుతున్నారు, ఈ రోజు ప్రేమికుల దినం అన్నట్టుగా, ఈ ప్రేమికుల దినం నాడు ఈ ప్రేమికులు ఏమేమి మాట్లాడుకున్నారో, ఆ నాడు ఏమేమి చెప్పినారో, ఏమేమి కథలు నడిచినాయో, లోపల ఏమి మాట్లాడుకున్నారు, బయట ఏమి మాట్లాడుకున్నారు, ఏమి అగ్రిమెంటులు చేసినారు ఏ విధంగా రాష్ట్రాన్ని మోసం చేసినారో ప్రేమికులు ఇద్దరు చెప్పాలి. ఒక ప్రేమికుడు ఇప్పుడే చెప్పినాడు,రెండవ ప్రేమికుడియొక్క మాటలను మేము వినదల్చుకున్నాము.

మిస్టర్ స్పీకర్: వారికి తొందరగా అవకాశం ఇప్పించాలి మరి వారు మాట్లాడుతారు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, అధికారం కోసం ఆ రోజు ఆవేదన చెంది ఏదో రకంగా కుర్చీ గుంజుకోవాలని తాపత్రయంతో ఒక ఆయనేమో చూడకుండానే సంతకాలు పెడతారు. ఇంకో ఆయన చూడకుండానే డ్రాఫ్టింగ్ చేస్తారు. ఆ విధమైనటువంటి అందరు కలసి ఆడినటువంటి దొంగ నాటకానికి తెరపడబోతుంది, ఎందుకంటే మళ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. ఎన్నికలప్పుడు ప్రజల దగ్గరకువెళ్లాలి . ప్రజల దగ్గరకు వెళ్లినప్పుడు పాత కథలు అన్ని బయటకు వస్తాయి. ఈ నాడు ఇవి రాకుండా వుండాలంటే మళ్లీ కొత్త నాటకానికి తెర తీసినారు. ఈ కొత్త నాటకానికి తెరతీసిన దీంట్లో పాత్రధారి రాజశేఖరరెడ్డిగారు, ప్రణబ్‌ముఖర్జీగారు మరి సోనియాగాంధీగారు అయితే, అమ్మ చెప్పవే జగదాంబ చెప్పవే అని మీరు పోయినప్పుడల్లా శిఖండి ఊగుతారు. ఆమె మాత్రం జగదాంబ చెప్పదు, అమ్మ మాట్లాడదు, ఆమె నోరు ఇప్పదు, ఆమె ఎందుకు మాట్లాడదో తెలియదు, ఏమి చెప్పిందో తెలియదు. బయటకు వచ్చిన వాళ్లు ఒక్క విషయం చెబుతారు. నాతో అమ్మచెప్పింది తెలంగాణా ఇస్తామని అని ఒక ఆయన చెబుతారు, అమ్మ అసలు చెప్పనే లేదు తెలంగాణా ముచ్చట చెప్పలేదని ఇంకో ఆయన చెబుతారు. ఈ విధంగా జగన్నాటకం వుంది, మీరు ఆడిస్తూ ఈ ప్రజానీకాన్ని మోసం చేస్తున్న మీరు, ఈ నాడు తెలంగాణా సమస్యను బజారు పాలుచేసి తెలంగాణా ప్రజానీక జీవితాలతో ఆడుకుంటూ అక్కడ జరుగుతున్న అన్యాయాలపైన అక్రమాలపైన ఏ మాత్రం శ్రద్ధ పెట్టకుండా అక్కడ ఉన్న పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం అయినా చేయకుండా. ..............

మిస్టర్ స్పీకర్: ఇట్ ఈజ్ ఓన్లీ క్లారిఫికేషన్, చర్చ కాదు, ఒక్కొక పార్టీ వారి, వారి అభిప్రాయలు తెలుపుతున్నారు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అభివృద్ధి గురించి చెబుతున్నారు. తెలంగాణా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధిస్తుందని చెబుతున్నారు. ఈ నాడు చాలా స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఒకసారి మీరు చూడండి, మానవ చరిత్రలో ముఖ్యంగా ఇండస్ట్రియలైజేషన్‌కు ముందు ముఖ్యంగా ప్రధానమైనటువంటి అంశాలు మానవుని జీవితం ఆధారపడి వున్నది, ఒకటి భూమి, రెండు నీరు, ఎక్కడైతే నీరు వున్నదో అక్కడ సెటిల్‌మెంట్సు వచ్చాయి. ఇది హిస్టారికల్‌గా వచ్చినటువంటిది. ఈ రెండు కూడా తెలంగాణా ప్రజలకు కాకుండా చేస్తున్నా చరిత్రలో మీరు చేసుకుంటూ ఒకవైపు మీరు పోతిరెడ్డిపాడు ఓపెన్ చేశారు. ఓపెన్ చేసి నికర జలాలు అని చెప్పి ఎవరో మధ్యప్రదేశ్ నుంచి నిపుణుడు చెప్పారని చెప్పారు. జనార్ధనరెడ్డిగారు అక్కడ కూర్చొని ప్రతిసారి ఏడ్చి, ఏడ్చి పోతిరెడ్డిపాడు గురించి మేము అందరం కూడా మాట్లాడుతూ వుంటే ఉన్న నీరు అన్ని మాకు కాకుండా మరొక వైపు తరలిస్తారు. ఒకవైపు 16 లక్షల మంది మహబూబ్‌నగర్ జిల్లానుంచి కార్మికులు వలసపోతున్నారు. రెండవ వైపు నుంచి ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న నల్గొండ జిల్లా ప్రజానీకం, కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాల ప్రాంతాలలో ఉన్న ప్రజానీకానికి ఏదో అంతా నీళ్లు వస్తున్నాయి, ఆ నీటిని మళ్లించుకోడానికి పోతిరెడ్డిపాడు వద్ద రాత్రి, పగలు పని జరుగుతోంది. మాకు వచ్చే సరికి మాత్రం ఎల్లంపల్లి అక్కడే వుంటుంది. 400 కోట్ల రూపాయలు మాత్రం తినివేశారు. డబ్బులు కొట్టివేయడానికి తెలంగాణా ప్రాజెక్టుల పేరు మీద రాస్తారు మీరు. వాళ్ల పరిస్థితి ఎట్లా వున్నది? రెండవ వైపు 12 టిఎంసిలతో చేపడుతున్న ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టు పరిస్థితి ఎట్లా వున్నది? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కట్టాలని చెప్పి నేను పాదయాత్ర చేస్తావుంటే వీళ్లు అందరు కూడా మా వెనుక శుద్దియాత్ర చేశారు మహానుభావులు ఇంతవరకు అతి లేదు గతిలేదు. ఆ ప్రాజెక్టు గురించి మేము మాట్లాడితే దాని గురించి ఏమి చేపట్టడం లేదు. ఈ విధంగా మీరు మోసం చేసుకుంటూ ఉన్న కృష్ణ నీళ్లను ఎప్పటికైనా తెచ్చుకుందామని అనుకుంటే కృష్ణ నీళ్లను కూడా బేసిన్ మార్చడం, ఒక బేసిన్ నుంచి రెండవ బేసిన్‌కు మార్చడం అంటే మీకు ఎంత ధైర్యం ఉండాలి? ఈనాడు ఉన్న ఆయకట్టును ముంచి 5

జిల్లాలను సర్వనాశనం చేస్తున్నటువంటి చరిత్ర ఒక వైపు మీకు వుంటే అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారు. రెండవ వైపు ఉన్నటువంటి తెలంగాణాలో ఏకైక ప్రాజెక్టు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు అది ఇప్పటికి కొనసాగుతుంది. ఆ ప్రాజెక్టు పూర్తి కాక ముందే పైన బాబ్లీ ప్రాజెక్టు కడుతున్నారని చెప్పి ఉద్యమం లేవదీస్తే, ఇక్కడ అధికారంలో కాంగ్రేస్ పార్టీ వుంటుంది, ప్రక్కన కాంగ్రేస్ ప్రభుత్వం వుంటుంది, కేంద్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం వుంటుంది. కాని బాబ్లీ పనులు మాత్రం జోరుగా జరుగుతున్నాయి. ఇంకో 10 ప్రాజెక్టులు పూర్తి అయితే శ్రీరామ్‌సాగర్ ఎండి పోయిన తరువాత మీరు చేసిన ఘనకార్యం ఏందో, ఈ ప్రాంతానికి ఒరగబెట్టింది ఏందో చెప్పి ఒకసారి చెప్పాలని చెప్పదల్చుకున్నాను. అది సరిపోదు అన్నట్టుగా దుమ్ముగూడెం నుంచి గోదావరి నీళ్లను మరల్చుకుపోతారట, తెలంగాణా ప్రాంతంలో నీళ్లు ఇవ్వకుండా శాశ్వతమైన నదీ జలాలను మలుపుకుపోతూ నీటిని దోపిడి చేస్తున్నటువంటి రాజశేఖరరెడ్డిగారు ఈ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు, లేదని తెలియచేస్తున్నాను. మొత్తం నీటిని దోపిడి చేస్తూ, మా ప్రాంతంలో భూములను ఆక్షన్ వేసి కనీసం పేద వాళ్లకు ఇళ్లు ఇవ్వకుండా, పేద వాళ్లకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా, ఉన్న అవసరాలకు వాటిని భద్రపర్చకుండా ఉన్న భూములను ఎడారిగా మార్చి వేసి........................

మిస్టర్ స్పీకర్: ఈ ఇస్యూ అనేది ఇప్పుడు చాలా వివరంగా మాట్లాడాలని అనుకుంటున్నారు మాట్లాడండి. ఇప్పుడు వెంకటరెడ్డిగారు గవర్నర్‌గారి ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై స్టార్టు చేస్తారు ఆ తరువాత యు కెన్ గెట్ ఆన్ టుద సబ్జెక్టు, ఈ రోజునే సస్పెన్షన్ రివోక్ చేయడం జరిగింది. అంతా కుడా ఈ సభలో పార్టిసిపేట్ చేయాలని ఈ రోజు గౌరవ ఫ్లోర్ లీడర్సు అందరి ఉద్దేశ్యం కూడా టిఆర్ఎస్ మెంబర్సు సస్పెండ్ అయ్యారు, దాని కొరకు లీడర్ ఆఫ్ ద హౌస్ ఇచ్చిన సూచన మేరకు అందరు ఫ్లోర్ లీడర్సు కూడా అంగీకరించి మీరు అంతా చర్చలో పాలుపంచుకోవాలి అనేది ఉద్దేశ్యం చర్చలో పాలుపంచుకొనే సమయంలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సూచన మేరకే మీరు ఏదన్నా సలహాలు ఇవ్వమని చెప్పాము. చర్చ అనేది ఇక్కడ స్టార్టు కాలేదు. చర్చ స్టార్టు అయినప్పుడు అన్ని విషయాలు మీరు వివరంగా చెప్పండి. మళ్లీ దీనికి గవర్నమెంటు నుండి సమాధానం వస్తుంది. లేకుంటే ఇప్పుడు మీరు అడిగిన దానికి మళ్లీ సమాధానం అనేది ఉండదు కదా ఇప్పుడు .

(ఇంటరప్షన్)

మ.1:00

దానికి సమాధానము అనేది వున్నది. తర్వాత ఇప్పుడు చర్చ ప్రారంభమైతే మీరు ఇన్వాల్వ్ కండి. మీరు చెప్పండి. దాని పైన ఇప్పుడు టిఆర్‌యస్ పార్టీ సస్పెన్షన్ గురించి ముఖ్య మంత్రి గారు కొన్ని విషయాలు చెప్తుతూ, టిఆర్‌యస్ పార్టీ నాయకులు సభలో లేరు. వారు కూడా వుండి సభలో పాలుపంచుకుంటే బాగ్యం వుంటుందనే అభిప్రాయం వ్యక్తం చేసినప్పుడు మీ అందరి అభిప్రాయంతో సస్పెన్షన్ రీ వోక్ అయింది. ఎందుకు అంటే గౌరవ సభ్యులు ఈ హౌజ్‌లో, ఈ చర్చలో పార్టిసిపేట్ కావాలని. మీ అప్పీల్ అదే వుండేది కదా?

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, టి.ఆర్.ఎస్. సభ్యులు సస్పెన్షన్ అయిన తర్వాత ముఖ్య మంత్రి గారు మాట్లాడతానని, సమయం తీసుకొని గంటన్నర మాట్లాడారు ఆ ఇస్యూ అనేది వేరు అధ్యక్షా . గవర్నర్స్ అడ్రస్‌తో దాన్ని అడ్జెస్ట్ చేయడానికి వీలు లేదు. ఎందు చేతంటే ముంద రోజే మీరు చాలా సుస్పష్టంగా

చెప్పారు. ముఖ్య మంత్రి గారి ప్రసంగం అయిన తర్వాత మిగతా పార్టీలకు అవకాశం ఇస్తాను. అందరూ మాట్లాడిన తర్వాత గవర్నర్ గారి అడ్రస్‌కు వెళ్లుదాము. అనే కండీషన్‌తోనే చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః సస్పెన్షన్ ఎందుకు terminate చేశాము? గౌరవ సభ్యులు అందరూ ఈ సభలో పార్టిసిపేట్ చేయాలనే కదా! ఒక అంశము మీద సభ్యులందరు సస్పెండైన టిఆర్‌యస్ పార్టీ నాయకులను హౌజ్‌లో తీసుకున్నారు. మీరు పార్టిసిపేషన్_కావాలనేది మా ఉదేశ్యము.

శ్రీ యన్. రఘు వీరా రెడ్డిః అధ్యక్షా, మీరు సభను పది నిమిషాలు వాయిదా వేసే ముందు ముఖ్య మంత్రిగారు ఒక అప్పీలు చేసినారు. టిఆర్‌యస్ పార్టీ నాయకులు బయటకు పోవడము అనేది చాలా బాధకరముగా వుంది. ఏ పరిస్థితులలో ఎందువల్ల ఆ నిర్ణయం తీసుకోవలసివచ్చిందో అనేటటువంటిది విశదీకరించడము అయినది. గవర్నరి గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై మొదట కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి వారు ప్రతిపాదిస్తారు. బలపరుస్తారు. తర్వాత తెలుగు దేశం పార్టీకి సంబంధించినటువంటి ప్రత్తిపక్ష నాయకులు ఈ రోజు లేరు కాబట్టి మొదట అవకాశం టిఆర్‌యస్ పార్టీ నాయకులకే వస్తుంది. ఆ పార్టీకి సంబంధించిన అంశాల గురించి మాట్లాడుతారు. తెలంగాణ గురించి ఎవరు ఏమి చేశారు? పెద్దలు శ్రీ టి. దేవేందర్ గౌడ్ చాలా మాట్లాడినారు. మాకు అభ్యంతరము లేదు. అధ్యక్షా, ప్రత్యేక తెలంగాణ గురించి చర్చించడానికి ఒక రోజు గాని, రెండు రోజులు గాని సమయం కేటాయిస్తారా? దాని మీద చర్చించడానికి మాకు ఎటువంటి అభ్యంతరము లేదు. దేవేందర్ గౌడ్ గారు ఇంకొకటి అన్నారు. ఇది అంత జగన్నాటకమని మేమంతా ఎంతో మోసము చేస్తున్నామని నిజమే. ఆ నాడు సూత్రాదారి శ్రీ కృష్ణ భవగానుడు . శ్రీ కృష్ణ భవగాన్ అనేక రకాలైనటు వంటి నాటకాలు ఆడించినాడు. ఆడినాడు. అతను చేసినటువంటిది మోసమే అనుకుంటే, ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేస్తునటువంటిది దానితో పొల్చుకుంటే, మోసమే అనుకుంటే, మాకు ఏమి అభ్యంతరము లేదు. పరిస్థితులు సరిదిద్దడానికి చాలా బాధ్యతతో చేస్తున్నటువంటిది. వారు అడుగుతా వున్నారు సార్. ఆ రోజు వారు సమగ్ర ఆంధ్ర రాష్ట్రము అన్నారు. ఇప్పుడు మీలో కూడా పరివర్తన వచ్చింది కదా, శ్రీ టి. దేవేందర్ గౌడ్ గారు. సరైన సమయంలో, సరైనటువంటి నిర్ణయం వచ్చింది కదా, ఎందు వల్ల వచ్చింది? ఇది ఒక జటిలమైనటు వంటి సమస్య అని ముఖ్య మంత్రి గారు చెప్పారు. చాలా బాధ్యతగా తీసుకోవాలి. రాజకీయ పబ్బము గడుపుకోవడానికి ఎవరు ప్రయత్నము చేయ్య వద్దు. ఈ రోజు పెద్దలు శ్రీ పై. రామ కృష్ణుడు గారు కూడా ఈ విధంగా మాట్లాడుతారని నేను అనుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడినటువంటి తెలంగాణ అంశము గురించి చర్చించడానికి, టిఆర్‌యస్ పార్టీ నాయకులు హౌజ్‌లోకి వచ్చారు.

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు ఈ చర్చ అనే దానికి some sanctity should be there. ఇప్పుడు ఎవరి ఇష్టము వచ్చినట్లు వారు మాట్లాడి కూర్చోవడం కాదు. ఎందుకంటే ఒక ఆప్షన్ గవర్నమెంట్ తరుపున వచ్చింది. మీరు ఒక వేళ తెలంగాణ అంశముపై ప్రత్యేకమైన చర్చ జరగాలంటే దానికి సమయం కేటాయించండి. చర్చిద్దామనే మాట అంటున్నారు. కేవలం ఈ రోజు గవర్నస్ అడ్రస్‌కు మీరు అనుమతి ఇవ్వండి. గవర్నర్ అడ్రస్‌కు ధన్య వాదములు తెలియజేసిన తర్వాత టిఆర్‌యస్ పార్టీ నాయకులకు పర్మిషన్ ఇవ్వండి. వాళ్లు ఏమైనా మాట్లాడుకొని మీ అభిప్రాయం తీసుకుని చర్చకు పెడదాం. రెండవది ఇప్పుడు ముఖ్య మంత్రిగారు ఏదైతే క్లారిఫికేషన్ ఇచ్చారో, దానిపై మీరు స్పంధించడానికి అవకాశము ఇవ్వండని ఏదైతే మీరు అన్నారో దానిపై మీరు స్పందిస్తున్నారు. ఈ స్పందించే సమయంలో కూడా ప్రతి ఒకరు గంట సేపు మాట్లాడుతామంటే, మళ్లీ

మీ స్పందనకు మళ్లీ అటు క్లారిఫికేషన్‌కు అంటే ఇది చర్చ అవుతుంది. తెలంగాణ అంశముపై ప్రత్యేకమైన చర్చ కావాలని, మీ అందరికి ఒక అభిప్రాయం వస్తే ,దీనికి ప్రత్యేకమైన ఒక సమయం కేటాయిద్దాము. ఆ సమయంలో ఏ పార్టీకి ఏమి ఏమి అభిప్రాయాలు వున్నావో, అది చర్చకు నేను తప్పకుండా సమయం కేటాయిస్తా. చర్చకు ఎంత సమయం అనేది మీతో మాట్లాడి ఆ చర్చకు అవకాశం ఇద్దాము. మీరు అన్నట్లుగా ఒక విధంగా ఒక ముఖ్యమైన ఇస్యూను ఒక రూలు, ఒక ప్రొసిజర్ క్రింద కాకుండా ఈ విధంగా చర్చించడము అనేది బాగుండదు అనేది నా ఓపినియన్. మీరు ఒక క్లారిఫికేషన్ అడిగిన తర్వాత ఫర్‌దర్‌గా_కూడా if you want మీకు ఏదైనా సమయం కేటాయిస్తాను. ఇప్పుడు ఈ అంశము క్లోజ్ చేయడానికి మీరు అయిదు నిమిషాలు సమయం ఇవ్వండి. We will close the matter and then I will fix up the time. ఇప్పుడు ఈ చర్చ అనేది దీనికి ఏదో విధమైన ముగింపు రావాలి. దీనికి ఒక కన్‌కూల్యుజన్_రావాలనప్పుడు we have to put it in the right form. అందుకు ఇప్పుడు ఈ పద్దతి లేదు. ముఖ్య మంత్రి గారు ఇచ్చిన క్లారిఫికేషన్ పైన ఈ స్పందన వివరంగా చర్చ క్రింద మారిస్తే మరల అటు ఇటు అంటే it will not be proper. You please give your opinion in a couple of minutes.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఒక మంచి మాట వినడానికి కూడా గౌరవ సభ్యులు తయారుగా వుండుటము లేరంటే ఏమి అనాలో అర్థము కావట్లేదు. నేను ఒక మాట మాట్లాడటానికి ప్రయత్నము చేస్తుంటే వినకుండానే వినే ఓపిక లేకుండానే మాట్లాడుతే గౌరవ సభ్యులు ఇష్టము వచ్చినటు హౌజ్ నడుస్తుందా? అధ్యక్షా, నేను ఒకటే మనవి చేస్తున్నాను, తమ ద్వారా గౌరవ సభ్యులందరికి కూడా మనకు బడ్జెట్ సమావేశాలు ఇవి బడ్జెట్ సమావేశాలు ముందు జరుగ బోతున్నాయి. గవర్నర్ గారి ప్రసంగము మీద చర్చకు కూడా మనకు నిబంధనలు వున్నాయి. కొంచెం డీవియేట్ అయింది. ఎందుకంటే సభలో ఒక ప్రతిష్టంభన వచ్చింది. ఒక ప్రధానమైనటువంటి రాజకీయ పార్టీ ఒక డిమాండుతో టియర్‌యస్ పార్టీ నాయకులు యజిటేట్ అయి వున్నారు. హౌజ్ మీ ఇష్టము. అధ్యక్షా, సభలో ఒక ప్రతిష్టంభన వచ్చింది. సస్పెండైన టిఆర్‌యస్ నాయకులను బయటకు పంపించిన తర్వాత ముఖ్య మంత్రి గారు సభను ఒక మంచి వాతావరణంలోకి తీసుకొని రావాలన్న ఉద్దేశంతో టియర్‌యస్ పార్టీ నాయకులను కూడా హౌజ్‌లోకి రమ్మనండి అన్నారు.

మ.1.10

(శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ చాడ వెంకట రెడ్డిల నుండి అంతరాయం)

MR. SPEAKER: There is absolutely no problem on that. I am competent enough to handle the situation. What I will do is that I will seek opinion as the Hon'ble Chief Minister has clarified. After that, since I understand the sentiment and the mood of the House and the Hon'ble Members, I would invite all of you and fix up a separate time as suggested by the Government.

(ప్రతిపక్ష సభ్యులు నో నో అని అనసాగారు)

దీని మీద చర్చ జరగాలి, అన్ని వివరాలు కావాలంటే, మీరు వేసిన ప్రశ్నలకు అక్కడ నుండి సమాధానాలు రావాలి. ఆ తర్వాత అక్కడి నుండి వచ్చే ప్రశ్నలకు మీరు చర్చ జరుపుతారు. ఈ విధంగా అయితే ఎట్లా?....

(డా.జి. విజయరామారావు మరియు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీల నుండి అంతరాయం)

విజయరామారావుగారూ, ఓవైసీ సాబ్ , వెంకట రెడ్డిగారూ --ఇప్పుడు మీరు గాని, విజయరామారావుగాని మాట్లాడవచ్చు. అయితే నేను చెప్పేదేమిటంటే, క్లారిఫికేషన్స్ అని మళ్లా డిబేట్ క్రిందకు పోతుందనే ఉద్దేశ్యంతో, చర్చ అర్థవంతంగా జరగాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఇష్యూ పైన ప్రత్యేకంగా సమయం కేటాయించుకుందామని చెపుతున్నాను. కాదూ, మా అభిప్రాయాలు మేము చెపుతామని అంటే మీరు చెప్పండి. Then I will take a decision. Yes, Devender Goud Garu కంప్లీట్ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మిత్రులు, మంత్రి రఘువీరారెడ్డిగారు ఒక విషయం ఒప్పుకున్నారు. మేము ఆడుతున్నది జగన్నాటకమని, నాటకం ఆడుతున్నామని, జగన్నాటక సూత్రదారులు ఎవరో కూడా వారు చెప్పారు. పెద్దలు రోశయ్యగారు ఇక్కడే ఉన్నారు. ఆ పక్కన జానారెడ్డిగారు ఉన్నారు. ఏదో వ్రాసుకుంటూ ఉన్నారు. మిగతా వాళ్లంతా కూడా ఉన్నారు. మహాభారతంలో యుద్ధ భూమిలో భీష్ముడు చనిపోయే ముందు అంపశయ్యపై పడుకున్న సమయంలో కృష్ణుడిని అడుగుతాడు --అయ్యా, నేను ఎంతో నిజాయితీ గల మనిషిని, ఎంతో పెద్ద వాడిని, తండ్రి మాట ఎన్నడూ ధిక్కరించక, వారి పట్ల గౌరవంతో వారికి ఇచ్చిన మాట ప్రకారం బ్రహ్మచారిగానే ఉన్న వ్యక్తిని, ఏనాడూ తప్పు చేసి ఎరగని వ్యక్తిని, ఎంతో సమర్థతతో ఈ సామ్రాజ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన వ్యక్తిని, అటువంటి నాకు ఇదేమి చావు? నా పక్కనే ఉన్న శవాల్ని నక్కలు ఈడ్చుకొని పోతూ ఉంటే, ఆ శవాల్ని చూస్తూ నేను ఇక్కడ ఉండటం ఏమిటి? శక్తివంతుడిని అయి ఉండి కూడా వారిని కాపాడలేకపోతున్నాను, అటువంటి కేకలు వింటూ నాకు ఈ చావు ఏమిటని కృష్ణుడిని ప్రశ్నించాడు. అప్పుడు కృష్ణుడు ఒక విషయం చెపుతాడు. " నువ్వు చాలా గొప్పవాడివి, చాలా బలవంతుడివి, ఎంత బలవంతుడివి అంటే నీ ముందు నిలబడి యుద్ధం చేసిన వాడెవడూ లేడు. అంతటి మహానుభావుడివి, అంతటి పరాక్రమవంతుడివి. మరి ఇంత బలవంతుడివి అయి ఉండి కూడా ఆనాడు మయసభలో నీ ముందే నీ మనవరాలు, కురు వంశపు ఆడపడుచు అయిన ద్రౌపది వస్త్రాపహరణం జరుగుతుంటే, ఇంత బలం ఉండి కూడా, ఇది తప్పు అని చెప్పకుండా నువ్వు తల వంచుకుని కూర్చొన్నావు. అదే విధంగా పాండవుల్ని లక్క ఇంట్లో ఉంచి తగలబెడుతుంటే, అది తప్పు అని నువ్వు చెప్పలేకపోయావు. నీ ముందు దురోధ్యనుడు గాని, ఇంకొకరు ఎవరైనా కాని నిలబడి మాట్లాడగల్గుతారా? అంత బలవంతుడివై ఉండి కూడా నీ ధర్మాన్ని నువ్వు నెరవేర్చలేదు కాబట్టే, వారితో పాటు, అంతకంటే ఘోరమైన ఈ చావు నీకు వచ్చింది. ఇది నువ్వు చేసుకున్న పాపమే. దుర్మార్గులు చేసే పాపపు పనుల్ని ఆపగలిగే శక్తి ఉండి కూడా నువ్వు నిలుపుదల చేయలేదు కాబట్టే ఈరోజు నీకు ఈ శిక్ష " అని వివరణ ఇచ్చాడు.

ఈ రోజు ముఖ్యమంత్రిగారు చాలా తెలివిగా మొత్తం నాటకం ఆడిస్తున్నారు. రకరకాల నాటకాలు ఆడుతున్నారు. ఆయన ఎన్ని చెప్పాడు ? కొన్ని ఎంగ్జాంపుల్స్ చెప్పాడు. ఒకవైపు కొంత మంది గ్రేటర్ రాయలసీమ అడుగుతున్నారని, ఇంకొంత మంది ఉత్తరాంధ్ర అడుగుతున్నారంట, ఇంకొంత మంది ఇంకొకటి అడుగుతున్నారంట. అన్నిటి కంటే విచిత్రమైనది --ఐ..బి. రిపోర్ట్సు వస్తున్నాయంట. ఆ విధంగా రకరకాల సమస్యలన్నింటిని తీసుకుని వచ్చి ఈనాడు అందరిచేత జగన్నాటకం ఆడిస్తుంటే, ఇక్కడ ఈ సభలో చాలా మంది ప్రేక్షకులుగా ఉండి చూస్తున్న చాలా మందికి అటువంటి చావు తప్పదు. మీరు రేపు చూస్తారు కురుక్షేత్ర సంగ్రామం జరగబోతున్నది.

అధ్యక్షా, నేనొక విషయం చెప్పదలచుకున్నాను. ఈనాడు మోసం చేసిన ఏ ఒక్క వ్యక్తిని కూడా ప్రజలు వదిలిపెట్టలేదు. మీకు చేత కాకపోతే, నేను ఇది చేయనని చెప్పండి. కాని చేస్తానని చెప్పి మోసం చేసిన

చరిత్ర మీకు ఉంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. అయ్యో, కాంగ్రెస్ పార్టీ మొత్తం చచ్చి ఉంది కదా, ఒకసారి అవకాశం ఇద్దామని 1989 లో మీకు అవకాశం ఇచ్చారు. అయితే ఆ అయిదు సంవత్సరాల కాలంలో మీరు ఏ విధంగా ప్రవర్తించారో ప్రజలు తెలుసుకుని తిరిగి 1994లో వచ్చిన ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతంలో మొత్తం మీ పార్టీని ఓడించారు. ఆనాటి ఫలితాలను మీరు ఒకసారి చూసినట్లయితే, తెలంగాణ ప్రాంతం నుండి మీరు, అదే విధంగా రెడ్యా నాయక్, హైదరాబాద్ సిటీలో ముగ్గురు తప్ప మొత్తం కాంగ్రెస్ పార్టీని తుడిచిపెట్టేశారు తెలంగాణ ప్రజలు. కాంగ్రెస్ పార్టీని మొత్తం చాప చుట్టి, బంగాళాఖాతంలో పడేశారు మీరు చేసినటువంటి దుర్మార్గపు పనులకు. రేపు మీ గతి ఏమి కాబోతున్నదో ఈ రాష్ట్రంలో రేపు తెలుస్తుంది. మీరేదో చాలా తెలివిగా మాట్లాడుతున్నామని అనుకుంటున్నారు.

అధ్యక్షా, ఈరోజు అభివృద్ధి గురించి వాళ్లు మాట్లాడుతున్నారు. మీ కడప జిల్లా పులివెందులలో మాత్రం మెడికల్ కాలేజ్‌ని, హాస్పిటల్‌ను బ్రహ్మాండంగా కట్టుకుంటారా........

ఇక్కడేమో, నిమ్స్‌కు సంబంధించి ఫౌండేషన్ వేసి వదలివేస్తావు. ఇక్కడ అనుమతి ఇచ్చిన యూనివర్సిటీలకు ఫౌండేషన్స్ వేస్తారు. కాని వాటికి అతీగతీ ఉండదు. పులివెందులలో మాత్రం రాత్రింబగళ్లు పని చేయిస్తుంటారు. రాత్రికి రాత్రి వందల కోట్ల రూపాయలు విడుదల చేసుకుంటూ పోతిరెడ్డిపాడు దగ్గర రాత్రింబగళ్లు ఫ్లడ్‌లైట్లు పెట్టుకుని పనిచేయిస్తుంటారు. ఇక్కడ మాత్రం ప్రాజక్టులు మొదలుపెట్టకుండా అన్ని కమీషన్లు తీసుకుని,........

MR. SPEAKER: It is already 1.15. Please conclude.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చి శాశ్వతంగా ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిన ద్రోహిగా ........

MR. SPEAKER: It is totally irrelevant. Please close it.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : .....మిమ్మల్ని చరిత్ర ఎన్నటికీ మరచిపోదు రాజశేఖర్‌రెడ్డిగారూ. తెలంగాణ ప్రజలతో మీరు ఆడుకుంటున్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఒక చరిత్ర ఉన్నది. యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన చరిత్ర తెలంగాణ గడ్డకు ఉందనే సంగతిని మీరు మరచిపోయి, ఈనాడు మీ ఇష్టానుసారంగా , పిచ్చోళ్లని,అవులాగాళ్లను చేసినట్లుగా చేసుకుంటూ ఒక్కొక్కరితో ఒక్కొక్క నాటకం ఆడించుకుంటూ.......

MR. SPEAKER: It is already 1.15. Please conclude.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఒకవైపు వాళ్లతో పొత్తు పెట్టుకుంటూ, మరో వైపు వాళ్లల్లో వాళ్లకు చిచ్చు పెట్టి , వాళ్లతో వాళ్లను తన్నుకొనేటట్లు వాళ్లతో ఒక డ్రామా ఆడిస్తావు. రెండో వైపేమో, ఇక్కడ ఉన్న వాళ్లను ఒక్కొక్కర్ని లేపుకుంటూ, రకరకాల సమస్యలు సృష్టిస్తూ, అవినీతి, అక్రమ పరిపాలన సాగిస్తున్న నీకు తగిన విధంగా బుద్ధి చెపుతారు ఈ రాష్ట్ర ప్రజానీకం. మీరేదో అనుకుంటున్నారు. మేమే చాలా తెలివిగా

పనిచేస్తున్నామని చెప్పి, శిశుపాలుడి తప్పులు లెక్కపెట్టినట్లుగా మీరు చేసే ప్రతి ఒక్క తప్పు లెక్క పెట్టడం జరుగుతున్నది. తెలివిగా మాట్లాడుతున్నామని, తెలివిగా చేస్తున్నామని అనుకుంటూ మీరు చేస్తున్న అవినీతి ప్రవర్తనకు మీరు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు. ఈ ప్రాంతాన్ని శాశ్వతంగా ఎడారిగా మార్చి మోసం చేస్తున్నందుకు మీకు తగిన శిక్ష పడక తప్పదు. మేము అనుకున్నాము అధ్యక్షా.....తెలంగాణ ఉద్యమం వచ్చిన తర్వాత అయినా కనీసం ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని. ఈ ప్రాంతానికి కొంతైనా న్యాయం జరుగుతుందని అనుకున్నాము. ప్రత్యేక నిధులు తెచ్చి, ఈ ప్రాంతానికి ఏదైనా సాయం చేస్తారనుకున్నాము. కాని శాశ్వతంగా ఈ ప్రాంతానికి చెందిన నీటిని, భూముల్ని అమ్ముకుంటూ, సర్వ నాశనం చేస్తూ ఎడారిగా మార్చడానికి మీరు కుట్రలు పన్నుతున్నారు. వీరిలో ఐకమత్యం లేదని చెప్పి, వీరిలో వీరికి తగాదాలు పెట్టించి పొట్టలు కొడుతున్న మీ దుర్మార్గపు ప్రవర్తనకు, దుష్టపాలనకు ......

మిస్టర్ స్పీకర్ : ఎస్.......హరీశ్‌రావుగారూ........

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : .....తగిన మూల్యం చెల్లించకతప్పదు రాజశేఖర్‌రెడ్డిగారూ. తర్వాత మీ పరిస్థితి ఏమిటో చరిత్రే చెపుతుంది. మీ ఎమ్.ఎల్.ఏ.లే మీతో మాట్లాడటానికి ఇష్టపడరు. మిమ్మల్ని పిలవడానికి సిద్ధ పడరు. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని కాలు పెట్టనీయరనే విషయం చెప్పదలచుకున్నాను. ఆ విధంగా మీ మోసాలకు, మీ దురంహకారానికి చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని తెలియచేస్తున్నాను....

(మైక్ కట్ చేయబడింది)

MR. SPEAKER: Please Harish Rao garu.

మ . 1 . 20

మీ స్టాండ్ చెప్పి కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఈనాడు రాష్ట్రప్రజలందరూ ఈ నాటకాన్ని సునిశితంగా పరిశీలిస్తున్నారు . మీరు చేస్తున్న మోసాలకు తగిన మూల్యం చెలిస్తారు . మొత్తం కోస్తా ప్రజానీకం, రాయలసీమ ప్రజానీకం ప్రతిప్రాంతంలోను మీరు ఏ రకంగా నాటకం ఆడుతున్నారో చూస్తున్నారు . రాష్ట్రంలో మీరు చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా మిగిలిపోతారు . కాంగ్రెస్‌పార్టీ మోసంలో పుట్టి, మోసంతో పెరిగి, మోసంలో కంటిన్యూ అవుతున్న పార్టీ అనేది అందరికీ తెలిసిందే . ఆపార్టీని ప్రజలంతా ఏకమై భుస్థాపితం చేయడం జరుగుతుందనే విషయం గుర్తుపెట్టుకోవాలని తెలియజేస్తున్నాను .

శ్రీ టి . హరీష్ రావు ః అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రిగారు మేము ఈ సభలో లేనప్పుడు అతి ముఖ్యమైన విషయం మీద వారు మాట్లాడడం జరిగింది .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు చాలాసేపు చెప్పారు . ఎంతసేపు చెప్పినా ముఖ్యమంత్రిగారు ఏమిచెప్పారు, టిఆర్ఎస్ వారు ఏమిచెప్పారు , కమ్యూనిస్ట్‌వారు ఏమిచెప్పారు అని అన్నిపార్టీల మీద అక్కసు వెళ్లగక్కారు తప్ప వారి స్టాండ్ తెలంగాణా లీడర్‌గా ఏమిటి ?

ఆయన అధికారంలో ఉండగా, తొమ్మిదిన్నర సంవత్సరాలు తెలంగాణా సమస్య పై , అక్కడ అభివృద్ధి పైనగానీ సెపరేట్ స్టేట్ కోసం గానీ వారు వారి పార్టీలీడర్‌తో మాట్లాడినట్లుగా, ఒక్క ముక్కకూడా చెప్పలేదు . వారి స్టాండ్ ఏమిటి ? వారి అభిప్రాయం ఏమిటి ? తెలంగాణా గురించి వారు మాట్లాడుతున్నది వారి లీడర్‌తో కూడా మాట్లాడి వారి పార్టీ అభిప్రాయం చెబితే సరిపోతుంది . నేను ఆన్ రికార్డు చెబుతున్నాను . 2009 లో వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా డా . వైస్ రాజశేఖర రెడ్డిగారు తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారు . ఆంధ్రరాష్ట్ర చరిత్రలో టిడిపి చరిత్రపుటలలో లేకుండా పోతుందని తెలియజేస్తున్నాను .

శ్రీ టి . హరీష్‌రావు ః అధ్యక్షా, మేము సభలో లేనపుడు ముఖ్యమంత్రిగారు గంట ఇరవై నిముషాలు మాట్లాడారు . మాపార్టీ పుట్టింది తెలంగాణా కోసమే . మేము తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు గురించి చేస్తున్నాము . ఈ రోజు అతి ముఖ్యమైన విషయం , దయచేసి ఇప్పుడు 1 . 20 సమయం అవుతున్నది . మీతో కోరేది ఎక్కడా మధ్యలో డిస్టబ్ చేయవద్దని కోరుతున్నాము . తెలంగాణా తీర్మానంకోసం మేము ఎందుకు పట్టుపట్టామో చెప్పాల్సిన అవసరం ఉంది . అందువలన దయచేసి అంతరాయం రాకుండా చూడాలని కోరుతున్నాను . ముఖ్యమంత్రిగారు మేము సభలో లేనపుడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి , ఉద్యమం గురించి అలియన్స్ గురించి చాలా విషయాలు సభను తప్పుదోవ పట్టించేవిధంగా చాలా అవాస్తవాలు చెప్పడం జరిగింది . ఆనాడు ఇదే కాంగ్రెస్‌పార్టీ, ప్రతిపక్షంలో ఉన్నపుడు 42 మంది శాసనసభ్యులు ప్రతిపక్షంలో ఉండగా ఏమి చెప్పారు ? తెలంగాణా రాష్ట్రం కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు . తెలంగాణా తెస్తామని అన్నారు . తెలంగాణా కోసం పెద్దపెద్ద రాతలు రాశారు . అవి ఇప్పటికీ తెలంగాణాలో గోడలమీద అట్లాగే వున్నాయి . కాంగ్రెస్‌పార్టీలో జాయిన్ కావాలని అన్నారు . వనపర్తి, పరిగి, నల్గొండలలో బహిరంగ సభలు పెట్టి ప్రజలముందు ప్రమాణాలు చేశారు . తెలంగాణా రాష్ట్రం తెస్తాము, తెలంగాణా రాష్ట్రం ఒక్క కాంగ్రెస్‌పార్టీకే సాధ్యమవుతుంది, జాతీయపార్టీ కాబట్టి తెచ్చి తీరుతామని చెప్పారు . ఆరోజు టిఆర్ఎస్ తెలంగాణా కోసమే పుట్టి పోరాటం చేస్తున్నపుడు మీరు మాతో పొత్తు పెట్టుకోవాలి . మీరు నిజంగా తెలంగాణా కోరితే మాతో పొత్తు పెట్టుకోవలసి వస్తుంది . లేకపోతే మీరు టిడిపి ఏజెంట్లు అన్నారు . ఆ విధంగా తెలంగాణా ప్రజలను, మమ్ములను నమ్మించారు . ఇపుడు నమ్మకద్రోహానికి పాల్పడుతున్నారు . ఆనాడు ముఖ్యమంత్రిగారు, సోనియాగాంధీగారు కూడా గులాబి కండువాలు వేసుకున్నారు . తెలంగాణా కాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏలు కూడా కాంగ్రెస్‌పార్టీ జెండా ఒకటి కడితే, గులాబి జెండాలు రెండు కట్టారు . ఆరోజు అంత సెంటిమెంట్ ఉంది . ఈరోజు అదే కాంగ్రెస్‌పార్టీ తెలంగాణా విషయంపై ఎటూ తేల్చకుండా నాలుగు సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు . మేము కోరేది ఒకటే. చెప్పాలంటే కాంగ్రెస్‌పార్టీ చేసిన మోసం అంత ఇంత కాదు . 1956 నుండి ఇప్పటివరకు చెప్పవచ్చు . దాంట్లోకి పోకుండా నేను సబ్జక్టుకు వస్తున్నాను . మీరు ఆనాడు అధికారంలోకి వచ్చేప్పుడు తప్పకుండా తెలంగాణా మాకు ఇస్తామని అన్నారు . దేశంలో యుపిఏ ప్రభుత్వం వచ్చింది . రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చింది . అప్పుడు కామన్ మినిమం ప్రోగ్రాంలో పెట్టారు . తెలంగాణా రాష్ట్రాన్ని ఏవిధంగా తేవాలి, ఎట్లా తేవాలి అని చర్చ జరిగినపుడు ప్రణబ్ ముఖర్జీ అధ్యక్షతన కమిటీ వేశారు . ఆ కమిటీ రిపోర్టు 15 రోజులలో ఇస్తుందని మొదట ప్రధానమంత్రిగారు ఎనౌన్స్ చేశారు . తరువాత మాపార్టీ పెద్దలు చంద్రశేఖర రావుగారు, అహమ్మద్ పటేల్ , సిపి ఐ, సిపిఎం, ప్రధానమంత్రి, సోనియా గాంధీ గారు అంతా కూర్చుని మీటింగ్

పెట్టినపుడు అడిగితే, 15 రోజులలో సాధ్యం కాదు, 8 వారాలు టైం ఇస్తే సాధ్యమవుతుంది అన్నపుడు దాని ఆధారంగా ప్రజలకు చెప్పారు . 8 వారాలు కాదు గాని ఇప్పటివరకు కూడా ప్రణబ్‌ముఖర్జీగారి రిపోర్టు రాలేదు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ అంటారు, ప్రణబ్ ముఖర్జీ అన్ని పార్టీలతో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు . ఆయన చేసే ప్రయత్నం ఏమిటి ? ప్రణబ్‌ముఖర్జీగారు ఇంతవరకు ఎటువంటి ప్రయత్నం చేయలేదు . మా తీవ్రమైన వొత్తిడి మేరకు రెండుసార్లు మీటింగ్ పెట్టారు . 15 నిముషాలు ఒకసారి, 40 నిముషాలు ఒకసారి ఆ మీటింగ్ జరిగింది . అన్నిపార్టీలకు లేఖలు రాశారు . టిఆర్ఎస్ దేశంలో ఉన్న అనిపార్టీలను కలిసి అందరినీ ఏకాభిప్రాయానికి తెచ్చారు . దేశంలో ఉన్న అన్ని పార్టీలలోను 90 శాతం వరకు తెలంగాణాకు అనుకూలంగా తీర్మానంచేశారు . దానిని పెద్దలు జయశంకర్‌గారు ఒక బుక్‌రూపంగా రాసి కరీంనగర్ సభలో ప్రజలముందు పెట్టారు . 90 శాతం మంది తెలంగాణాను సమర్థించారు . దురదృష్టం ఏమిటంటే అన్ని శకునాలు చెప్పే బల్లి కుడితిలో పడిందట . అందరినీ అడిగారు . తెలంగాణాపై మీ వైఖరి ఏమిటి అన్నారు . ప్రణబ్‌ముఖర్జీ కమిటీ చెప్పలేదు . ఆ కమిటీలో సభ్యులుగా ఉన్న రఘువంశ ప్రసాద్‌గారి పార్టీని అడిగారు . మారన్‌గారిని అడిగారు . వారి పాలసీలు, ఉద్దేశ్యాలు తెలంగాణాను సమర్థించారు . అయినా, కాంగ్రెస్ వైఖరి ఎందుకు చెప్పరు ? ఈ విధంగా కాంగ్రెస్‌పార్టీ తెలంగాణా విషయంలో ద్రోహం చేస్తుంది . నమ్మక ద్రోహానికి పాల్పడుతోంది . ఎందుకు ఇంత ఆలస్యం చేస్తున్నారు ? ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఉత్తర కోస్తాలో ఉద్యమం ఉంది, గ్రేటర్ రాయలసీమలో ఉద్యమం వస్తుంది అని సమస్యను జటిలం చేయడానికి సృష్టించారు . తెలంగాణాను అడ్డుకోడానికి ఇవన్నీ సృష్టించి, వాళ్లను ఢిల్లీ పంపి, ఇంకొకళ్లను పైకి పంపి , కేవలం తెలంగాణాను అడ్డుకోడానికి ఈ వాదన వస్తుంది తప్ప ఎక్కడా అలాంటిది లేదు . తెలంగాణా ఉద్యమం, 1956 లో రాష్ట్రంలో కలిసినప్పటి నుండి ఉంది. ఇప్పటివరకు ఉద్యమం జరుగుతోంది . గ్రేటర్ రాయలసీమ, ఉత్తరాంధ్ర ఉద్యమాల ఎప్పుడు జరిగాయి ? ఎప్పటినుండో మా ఉద్యమం జరుగుతోంది . ఉద్యమం అంత్యదశకు వస్తుంది . తెలంగాణారాష్ట్రం ఏర్పడుతుందని ఇలాంటివి సృష్టించి ఆంధ్రపాలకులు మా ఉద్యమాన్ని అడ్డుకుంటున్నారు . ము ఖ్యమంత్రిగారు అంటారు, ఇంటెలిజెన్స్ రిపోర్టు వస్తుంది, ఐ బి రిపోర్టు వస్తుంది . నక్సలైట్ రాష్ట్రం అవుతుంది అంటారు . ఇంటెలిజెన్స్ రిపోర్టు ఎవరు ఇస్తారు ? వారు ముఖమంత్రిగారు ఏమి చెబితే ఇంటెలిజెన్స్ చీఫ్ అదే రాస్తారు . దురదృష్టం ఏమిటంటే, ఇంటెలిజెన్స్‌లో ఉన్న చీఫ్ అరవిందరావు అదే ప్రాంతానికి చెందినవ్యక్తి . కేంద్రానికి చెందిన ఐబిలో వున్న మదన్‌మోహన్, అరవిందరావు దగ్గరి బంధువు . ఒకే జిల్లాకు ఒకే ప్రాంతానికి చెందినవారు . ఇద్దరూ కూడబలుక్కుని ఢిల్లీకి మీరు ఎట్లా చెబితే అదే నివేదిక పంపుతారు . మేము చేస్తున్నదానికి ముఖ్యమంత్రిగారు అడ్డంపడి తప్పుడు నివేదిక పంపి తెలంగాణా వస్తే నక్సలైట్ రాజ్యం వస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు . నక్సలైట్లు ఎక్కడ పుట్టారు ? శ్రీకాకుళంలో పుట్టారు . ఆధ్రపాంతంలో పుట్టారు.. తెలంగాణాలో వున్నారా ? నక్సలైట్ల గురించి ఎన్నికల ముందు ఆర్థిక సాంఘిక సమస్య అని, వారిని చర్చలకు పిలిపించి పరిష్కారం చేస్తామని అన్నారు . ఏమిచేశారు అధ్యక్షా ? వాళ్లను కూడా మోసంచేశారు . నక్సలైట్లను పిట్టల్లాగా కాల్చిచంపారు . ఆ రోజు సాంఘిక, ఆర్థిక సమస్య అన్నారు . ఈ రోజు ఉగ్రవాదులు, దేశద్రోహులు అంటున్నారు . అసలు నక్సలైట్ల సమస్య శ్రీకాకుళంలో పుట్టి తెలంగాణాలో కరీంనగర్ జిల్లా జగిత్యాలలో ప్రాంతానికి విస్తరించింది . అక్కడ ప్రస్తుతం మా ఎంఎల్ఏ ఉన్నారు . అప్పుడు బ్రహ్మాండంగా ఉద్యమం నడిస్తే, ఆ ప్రాంతంలో ఎస్ఆర్ఎస్‌పి ప్రాజె క్టు వచ్చిన తరువాత జగిత్యాల, జమ్మలమడుగులలో నక్సలైట్ ఉద్యమం

లేకుండా పోయింది. తెలంగాణా రాష్ట్ర ఏర్పడితే మా నీళ్లు మేము వాడుకుంటాము. మా అభివృద్ధి మేము చేసుకుంటాము, నక్సలైట్ సమస్యను పరిష్కారం చేసుకుంటాము. ఇటువంటి పనికిరాని సాకులు చూపించి తెలంగాణాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్క తెలంగాణాలో తప్ప నక్సలైట్లు ఏ రాష్ట్రంలోను లేరా ? ఛత్తీసఘడ్‌లో ఆ రాష్ట్రం వచ్చిన తరువాత కొత్తగా నక్సలైట్లు వచ్చారా ? అంతకుముందు లేరా ? ఏ సమస్యయినా చిత్తశుద్ధి ఉంటే పరిష్కారం చేసుకోవచ్చు తప్ప ఇలాంటి సాకులు చెప్పి తెలంగాణాను అడ్డుకుంటే తెలంగాణా ప్రజలు హర్షించరని, క్షమించరని మీద్వారా తెలియజేస్తున్నాను.

మ.1.30

ముఖ్యంగా ఇదేదో పెద్ద జటిలమైన సమస్యగా, క్లిష్టమైన సమస్యగా, గంభీరమైన సమస్యగా, ఇండియా పాకిస్థాన్ సమస్యగా, కాశ్మీర్ సమస్యగా చూస్తున్నారు. ఆ రోజు తెలంగాణాను ఆంధ్రలో కలిపినపుడు కేవలం 8 మంది కాంగ్రెస్ పెద్దలు సంతకాలు పెట్టారు. 8 మంది పెద్దలు సంతకాలు పెడితేనే తెలంగాణా ఆంధ్రలో కలిసిపోయింది. చిత్తశుద్ధి వుంటే ఏ సమస్యా జటిలం కానే కాదు. జటిలం మీరు చేస్తున్నారు తప్ప ఇది ఎంత మాత్రమూ జటిల సమస్య కానే కాదు. తెలంగాణా రాష్ట్రాన్ని ' కాన్‌సెన్సస్ ' ద్వారా ఏర్పాటు చేస్తామని చెబితే అన్ని పార్టీలు తెలంగాణా ఏర్పాటుకు ఒప్పుకున్నాయి. ' కాన్‌సెన్సస్ ' అంటే వీరు ఏకాభిప్రాయమనే తప్పుడు సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ' కాన్‌కరెన్స్ ' అంటే ఏకాభిప్రాయం, ' కాన్‌సెన్సస్ ' అంటే విస్తృ తాభిప్రాయం.

' కాన్‌సెన్సస్ ' ప్రకారం ఆ రోజు వ్యతిరేకంగా వున్న సి.పి.ఐ. పార్టీ వారు తెలంగాణా కోసం ముందుకు వచ్చి తీర్మానం చేసారు. భారతీయ జనతా పార్టీ వారు ఆ రోజు బిల్ పెడితే మేము మద్దతు ఇస్తామని చెప్పారు. సిపిఐ స్పష్టంగా చెప్పింది. ' మేము శాసన పరిషత్‌ను వ్యతిరేకించాము, వ్యతిరేకిస్తే కూడా మీరు ఆ బిల్లును పాస్ చేసుకున్నారు, అదే విధంగా తెలంగాణాను పాస్ చేసుకుంటే మాకు అభ్యంతరం లేదని సీతారాం ఏచూరి స్పష్టంగా చెప్పి, మా భుజాల మీద తుపాకీ పెట్టి టిఆర్ఎస్ పార్టీని కాల్చవద్దని ఓపెన్‌గా చెప్పారు. అంటే ఈ రోజు తెలంగాణా ఏర్పాటుకు అడ్డంకి ఎవరో మీరే తేల్చవలసిన అవసరం వుంది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు అడ్డంకి ఎవరూ లేరు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు బిల్లు పెడితే పార్లమెంట్‌లో పాస్ చేసుకోవడానికి పూర్తి అవకాశం వుంది. కాబట్టి దీనిని బట్టి అర్ధమవుతున్నదేమిటంటే, తెలంగాణా ప్రజలను కాం గ్రెస్ పార్టీ మోసం చేస్తోంది.

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, తెలంగాణా అభివృద్ధి విషయంలో నాకున్న చిత్తశుద్ధి ఎవరికీ లేదు, తెలంగాణా నాయకులతో నాకు చాలా సత్‌సంబంధాలు వున్నాయని చాలా ప్రేమ ఒలకబోస్తున్నారు. టిఆర్ఎస్ మీద కూడా చాలా ప్రేమ ఒలకపోస్తున్నారు. మరి టిఆర్ఎస్ మీద మీకున్న ప్రేమ ఏమిటి ? గెలిచిన టిఆర్ఎస్ ఎంఎల్ఏ లను ప్రలోభాలు చూపి లాక్కోవడం, గెలిచిన టిఆర్ఎస్ జడ్.పి. చైర్మన్‌లను కాంగ్రెస్ లోకి లాక్కోవడం, జడ్ పి టి సి లను కాంగ్రెస్ పార్టీలోకి లాక్కోవడం మీ ప్రేమా ? తెలంగాణా ఇస్తామని అన్నారు కాబట్టి తెలంగాణా ఇవ్వాలి తప్ప, టిఆర్ఎస్ నాయకులను అంతమొందించడం, తెలంగాణా ఉద్యమాన్ని అంతమొందించడం వంటి వాటికే ఎంతసేపూ మీ ప్రయత్నం.

ఒక నాయకుడిని మీరు అంతమొందిస్తే వంద మంది నాయకులు పుట్టుకు వస్తారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఏ ఒక్కరికో సంబంధించింది కాదు. మూడున్నర కోట్ల మంది ప్రజల యొక్క ఆకాంక్ష. ముఖ్యమంత్రి

గారు ఇప్పుడు అభివృద్ధి అంటున్నారు. వాస్తవానికి ముఖ్యమంత్రి గారు చేసిన అభివృద్ధి ఏమిటో నేను చెబుతాను. తెలంగాణా అభివృద్ధి జరగలేదు. తెలంగాణా ధ్వంసమైంది. కాని తెలంగాణా ప్రజలు కోరుకున్నది సెల్ఫ్ రెస్పెక్ట్. ఆత్మ గౌరవంతో, సెల్ఫ్ రూల్‌తో బ్రతకాలని కోరుకుంటున్నారు. అభివృద్ధి అనేది మా పౌర హక్కు, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు మా జన్మ హక్కు. అభివృద్ధి వద్దని టిఆర్ఎస్ అనలేదు, మాకు అభివృద్ధీ కావాలి, తెలంగాణా రాష్ట్రమూ కావాలి. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన కోసమే టిఆర్ఎస్ పుట్టింది. టిఆర్ఎస్‌తో పొత్తు అంటేనే తెలంగాణా రాష్ట్రానికి ఒప్పుకున్నట్లు లెక్క. సోనియాగాంధీ గారు, ముఖ్యమంత్రి గారు గులాబి రంగు కండువాను కప్పుకున్నారంటే తెలంగాణాకు ఒప్పుకున్నట్లే లెక్క. ఆ రోజు ఏమని గులాబి కండువాను కప్పుకున్నారు ? ఈ రోజు అదే కండువా మీ మెడలో పామై కాటేసి చంపేస్తుంది, మీ కాంగ్రెస్ పార్టీని చంపేస్తుంది.

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణా రాష్ట్రాన్ని ఇస్తే మంచిది. లేకపోతే అదే గులాబి కండువా మీ మెడలో ఉరి తాడు కాక తప్పదు. తెలంగాణాను అభివృద్ధి చేసామని చెబుతున్నారు ముఖ్యమంత్రి గారు. ఏమి అభివృద్ధి చేసారు, ఎక్కడ అభివృద్ధి జరిగింది ? ఈ సందర్భంగా ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మేము ఆరుగురు సభ్యులం ముఖ్యమంత్రి గారి మాటలను నమ్మి మంత్రులుగా క్యాబినెట్‌లో చేరాము. ఒకసారి మేము ఆరుగురు మంత్రులం ముఖ్యమంత్రి గారి ఇంటికి వెళ్లాము. తెలంగాణా ప్రాంతానికి ఇన్ని సంవత్సరాలుగా అడ్వొకేట్ జనరల్ పోస్టు లభించలేదు, తెలంగాణా అడ్వొకేట్‌లలో ఆవేదన వుంది, ఈ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మాకు ఒక్కరికీ ఇవ్వలేదు, తెలంగాణా అడ్వొకేట్లు ఎలిజిబుల్ కాదా అని అడిగాము. తెలంగాణా ప్రాంతంలో కొన్ని వేల మంది అడ్వొకేట్లు వున్నారు, ఒకే ఒక పోస్టు మా వారికి ఇవ్వాలని అడిగాము. అందుకు వారు ఒకటే మాట అన్నారు. ' ఇది చాలా కీలకమైన పోస్టు, నాకు నమ్మకమైన వారిని పెట్టుకుంటాను, మీరు చెబితే ఎట్లా పెట్టుకుంటాన 'ని అన్నారు. మూడున్నర కోట్ల మంది తెలంగాణా ప్రజలలో ముఖ్యమంత్రి గారికి నమ్మకమైన వ్యక్తి లేరా ? తెలంగాణా ప్రజల మీద ఎంతో నమ్మకం వుంది, తెలంగాణా ప్రజలకు ఏదో చేస్తామని అన్నారు. మరి మీరు ఒక్క అడ్వొకేట్ జనరల్ పోస్టు ఇవ్వలేదు, దీనిని తెలంగాణా ప్రజలు బాగా అర్థం చేసుకున్నారు. మేము అందువల్లనే రాజీనామా చేసాము.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇది తెలంగాణాకు సంబంధించిన మూడున్నర కోట్ల మంది మీద నమ్మకం వుందా లేదా అనే పద్ధతిలో హరీష్‌రావు గారు మాట్లాడుతున్నారు, దటీజ్ నాట్ కరెక్ట్. అడ్వొకేట్ జనరల్ పోస్టుకు ఇద్దరో, ముగ్గురో, ఆరుగురో కన్సిడరేషన్‌లో వున్నారు. వారిలో ఎవరైతే ఎఫిషియంట్ వున్నారో, వారిని పరిశీలించడం జరుగుతురది, వారి ఆలోచనా విధానాలు మాకు తెలిసి వుండాలి, పర్సనల్ రిలేషన్‌షిప్‌లు వున్నాయా లేదా అనే దానిని బట్టి కూడా వుంటుంది. అంతే తప్ప అడ్వొకేట్ జనరల్ పోస్ట్ కెనాట్ బి ఎనీవన్. దానికీ మూడున్నర కోట్ల మందికీ సంబంధం లేదు, దటీజ్ నాట్ కరెక్ట్.

శ్రీ టి. హరీష్ రావు : ముఖ్యమంత్రి గారు నుమ్మకమైన వ్యక్తిని పెట్టుకోవాలని అన్నారు. కొన్ని వేల మంది అడ్వొకేట్లు తెలంగాణాలో వున్నారు. వారిలో ఏ ఒక్కరి మీదా మీకు నమ్మకం లేదా ? మా మీద మీకు నమ్మకం లేనపుడు మరి మిమ్మల్ని ఎందుకు పరిపాలించాలి ? మీ పరిపాలనలో మేము ఎందుకు వుండాలి ? అందుకే మేము మీ పరిపాలనలో వుండదలచుకోలేదు. అందుకే మా రాష్ట్రం మాకు కావాలని కోరుకుంటున్నాము.

మేము క్యాబినెట్‌లో మంత్రులుగా ఒక సంవత్సరం వుండి రాజీనామా చేసాము. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతూ వుంటే, ఆ అన్యాయానికి మేము బాధ్యులం కాదలచుకోలేదు కాబట్టి ఉద్యమాలను చేస్తున్నాము, పోరాటాలు చేస్తున్నాము. తెలంగాణా ప్రయోజనాలకు వ్యతిరేకమైన ప్రతి చర్యనూ వ్యతిరేకిస్తున్నాము, నిలదీస్తున్నాము. వారు చేస్తున్న తెలంగాణా ద్రోహాలకు మేము బాధ్యులం కాదలచుకోలేదు. అందుకే ఆ రోజు మేము రాజీనామా చేసాము.

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ తెలంగాణాను అభివృద్ధి చేసామని అంటున్నారు. తెలంగాణా అభివృద్ధి అంటే ఏమిటి ? పోతిరెడ్డిపాడు తెలంగాణా అభివృద్ధా ? పెద్దలు పి.జనార్ధన రెడ్డి గారు చనిపోయారు. మాతోపాటు ఎంతో మంది కాంగ్రెస్ సోదరులు కూడా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను వ్యతిరేకించారు. నిన్న కాక మొన్న జనార్ధన రెడ్డి గారి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని పెట్టారు, సానుభూతిని వ్యక్తం చేసారు. నిజంగా ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలంటే ముందు పోతిరెడ్డి పాడును ఆపండి, తెలంగాణాకు న్యాయం చేయండి. పులిచింతల ప్రాజక్టు కట్టడం తెలంగాణా అభివృద్ధా ? మూడు లక్షల ఎకరాల తెలంగాణా భూములను ముంచి పోలవరం ప్రాజక్టు కట్టడం తెలంగాణా అభివృద్ధి అవుతుందా ? తెలంగాణా భూములను అమ్మడం తెలంగాణా అభివృద్ధి అవుతుందా ? చేనేత కార్మికుల ఆత్మహత్యలు తెలంగాణా అభివృద్ధి అవుతుందా ? 610 జి.ఒ. 4 సంవత్సరాలుగా అమలు చేయకపోవడం తెలంగాణా అభివృద్ధి అవుతుందా ? గిరిజనులు ఆడపిల్లలను అమ్ముకోవడం తెలంగాణా అభివృద్ధి అవుతుందా ?

ఈ రోజు మేము చెప్పడం లేదు, తెలంగాణా ప్రాజక్టులలో వున్న అవినీతి కట్టలు తెంచుకుందని ' కాగ్ రిపోర్ట్ ' చెబుతోంది. ఈ తెలంగాణా ప్రాజక్టులు పని చేయవు, నీరు పారదని ' కాగ్ రిపోర్ట్ ' స్వయంగా చెప్పింది. వీరు తెలంగాణాను అభివృద్ధి చేసామని ఈ రోజు మాట్లాడుతున్నారు. తెలంగాణాకు జిఒ 34ను తెచ్చారు. ఆ జిఒ ద్వారా బిందు సేద్యం చేసుకోమని అంటున్నారు. ఆంధ్రలో కాల్వల ద్వారా సేద్యం చేసుకుంటున్నారు, ఇక్కడ మాత్రం బిందు సేద్యం చేసుకోమని చెబుతున్నారు. అసలే కరెంటు లేకుండా బాధలు పడుతూ వుంటే బిందు సేద్యం చేసుకోడానికి కరెంట్ ఎట్లా వస్తుంది ?

ఆ రోజు హోం మంత్రి జానారెడ్డి గారు స్వయంగా చెప్పారు, జిఒ 34ను రద్దు చేస్తున్నామని. అది ఇప్పుడు రద్దయిందో లేదో నాకు తెలియదు. అది అమలులో వున్నట్లా, లేనట్లా అనే దాని మీద స్పష్టత లేదు. ఈ విధంగా ప్రతి రోజూ తెలంగాణాను ధ్వంసం చేసే కార్యక్రమం జరిగింది. తెలంగాణా ప్రజలను విధ్వంసానికి గురి చేసారు తప్ప అభివృద్ధి మాత్రం జరగడం లేదు. మీరు చెబుతున్న అభివృద్ధి కేవలం నామమాత్రంగానే జరుగుతోంది. మేము అడిగేది ఒక్కటే, 610 జిఒ ను ఎందుకు అమలు చేయలేకపోయారు ? ఎన్ని మాటలో చెప్పారు. ప్రతి శాసన సభ సమావేశాలలోనూ టిఆర్ఎస్ 610 అమలు గురించి ప్రభుత్వాన్ని నిలదీసింది. ఒకసారి దానికి రోశయ్య గారు సమాధానం ఇచ్చారు, రెండవసారి డి.శ్రీనివాస్ గారు సమాధానం ఇచ్చారు, మూడవసారి ఎం.సత్యనారాయణ రావు గారు సమాధానం ఇచ్చారు. అవసరమైతే నేను పదవిని ఒదిలి పోరాటం చేస్తానని అన్నారు. పాపం, చివరకు ఆయన పదవే పోయింది. ఒకసారి స్వయంగా ముఖ్యమంత్రి గారే సమాధానం చెబుతూ జూన్ 30 నాటికి ఆరు నూరైనా 610 జిఒ అమలు చేస్తానని చెప్పారు.
మ.1.40

అది ఎక్కడ పోయింది? రేపు జూన్ 2008కి ఒక్క సంవత్సరం అవుతుంది. 610 జీ.ఓ., పరిస్థితి చూస్తే, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. మూడు జీ.ఓలు తీసారు. జీ.ఓ.నెం:72, 399, 415 ఆ మూడు ఉత్తర్వులు రద్దు చేశారు. 610 జీ.ఓ., మొత్తం కోర్టుల చుట్టూ ఉంది. దానిని భ్రమలాగా తయారుచేశారుతప్ప జీ.ఓ అమలులో లేదు. తెలంగాణా నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఎక్కడా కనబడడం లేదు. ఎన్ని చెబుతున్నా, తెలంగాణా పేదల బాధలు అన్నీ ఇన్నీ కాదు. ఈ రోజు తెలంగాణాలో ముస్లిం మైనారిటీలకు సంబంధించిన భూములను అమ్ముకుంటున్నారు. వక్ఫ్ ప్రాపర్టీలను అమ్ముతున్నారు. ముస్లిం మైనారిటీల మీద మాకు ఎంతో ప్రేమ ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతూ ఉంటారు, కానీ జరిగిందేమంటే, కాంగ్రెస్ పార్టీ ఎం.పికి స్వయంగా వక్ఫ్ ప్రాపర్టీని అంటగట్టారు. సుప్రీంకోర్ట్ చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. wakf is always wakf. సుప్రీం కోర్ట్ నిబంధనలను కాలరాసి, తప్పించుకోడానికి అవసరమయితే నిబంధనలను తీసివేసి డిక్లరేషన్ చేస్తూ, వక్ఫ్ ప్రాపర్టీని ఈ రోజు అమ్ముకుంటున్నారు. ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటి వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరిగా ఉన్న ఛాయరతన్‌గారు ఆ రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి ఒక లేఖ వ్రాసి వక్ఫ్ ప్రాపర్టీలన్నింటిని వెంటనే వక్ఫ్ పరం చేయమంటే మరొకపక్క ఆ లేఖను పక్కనపెట్టి ప్రభుత్వం వక్ఫ్ ప్రాపర్టీలను ఆక్షన్‌లో పెట్టి అమ్మడానికి ప్రయత్నం చేసింది. మైనారిటి భూములను అమ్ముతున్నారు. ఈ రోజు మైనారిటీల మీద ప్రేమ చూపుతున్నారు. ఎక్కడా సచార్ కమిటిని అమలు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేయడం లేదు. దేశంలో దానిని అమలుచేసే ప్రయత్నం చేయడం లేదు. దేశంలో దీనిని అమలు చేయాలని చెబుతున్నాను. ముస్లిం మైనారిటి వారు ఎక్కువగా ఉన్నారు. ఇది చాలా మంది ప్రజల సమస్య. సచార్ కమిటిని పూర్తి స్థాయిలో అమలుచేస్తామన్నారు. దానిని ఎక్కడా అమలుచేసే పరిస్థితి లేదు. ఇంకా కొన్ని విషయాలు చెబితే చాలా బాధ అనిపిస్తుంది. ఆ రోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు , ఎం.ఆర్. ప్రాపర్టీస్‌కి ఇదే వక్ఫ్ ప్రాపర్టీ 400 ఎకరాలను అప్పచెప్పారు. ఆ నాడు ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడిగా ఉండి, మేము అధికారంలోకి వస్తే ఎమ్.ఆర్., ప్రాపర్టీస్‌ని లాక్కుంటామన్నారు. గోల్ఫ్ కోర్స్ మాకెందుకు? మాకు తినడానికి తిండి లేదు. మేము ఆడాలనుకోవడంలేదు, మా ప్రజలకు కూడుగుడ్డ కావాలన్నారు. కానీ ముఖ్యమంత్రి ఏమి చేశారంటే, అదే ఎంఆర్., ప్రాపర్టీస్‌కి మరొక 115 ఎకరాలు కట్టిపెట్టారు. ఎంతో మంది పేదవారు వ్యవసాయం చేసుకొని బ్రతికేవారున్నారు. గత 30 రోజుల నుండి వారు అక్కడ నిరాహారదీక్ష చేస్తున్నారు. వారికి సంబంధించిన భూములు లాక్కొని అదే ఎం.ఆర్. ప్రాపర్టీస్‌కి కట్టబెట్టుకొని వారి దగ్గర పెద్ద ఎత్తున డబ్బులు గుంజారని మేము చెప్పడం లేదు. వారి ఎం.పి. హరిరామజోగయ్యగారే చెబుతున్నారు. వారి పార్టీ ఎం.పీలే చెబుతున్నారు. ఇది ఒక్కటే కాదు. ఇటువంటివి ఎన్నో చెప్పాలంటే చాలా ఉన్నాయి. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెలుగుదేశం పార్టీ ఆ రోజు అమ్ముకున్నది. ఆ రోజు దానిని ఒక ఆంధ్రావారికి కట్టబెట్టారు. ఆ రోజు మేము చాలా తీవ్రంగా వ్యతిరేకించాము. అలా అమ్మడం అన్యాయం? మేము అధికారంలోకి వస్తే, నిజాం షుగర్ ఫ్యాక్టరీని తీసుకుంటామని ఇదే ముఖ్యమంత్రి అప్పుడు అన్నారు. అది తెలంగాణా ప్రజల ఆస్తి. ఆ రోజు నిజాం నవాబు కట్టించిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలో మనం ఈ రోజు చేసింది ఏమిటి? ఆ షుగర్ ఫ్యాక్టరీలో ప్రభుత్వ వాటా 49 శాతం ఉంటే అది కూడా అతనికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. హౌజ్ కమిటిని వేశారు. హౌజ్ కమిటీలో మంత్రులు చిన్నారెడ్డి, జీవన్‌రెడ్డిగార్లు సభ్యులుగా ఉన్నారు. యునానిమస్‌గా రెకమెండ్ చేశారు. ఇందులో తప్పు జరిగింది, వెంటనే ప్రభుత్వం టేకోవర్ చేయాలన్నారు. హౌజ్ కమిటి రిపోర్ట్ ఇచ్చి ఒక్క సంవత్సరం అయినా ఇప్పటివరకూ సభలో పెట్టలేదు. హౌజ్ కమిటి రిపోర్ట్‌ను అమలు చేయడానికి ప్రయత్నం చేయలేదు. హౌజ్ కమిటి ఛైర్మన్‌గా ఉన్న రత్నాకరరావుగారు ఈ రోజు మంత్రి అయ్యారు కానీ, ప్రభుత్వంలో వారు మంత్రిగా ఉన్నా కూడా హౌజ్ కమిటి రిపోర్ట్‌కు నోచు కోలేదంటే అది తెలంగాణావారిది కాబట్టి నోచుకోలేదు. అటువంటి పరిస్థితి ఉంది చెప్పుకుంటే

బాధ . ఈ ప్రభుత్వం ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏమి హామీ ఇచ్చిందో అది ఏదీ అమలుకు నోచుకోలేదు. అటువంటి పరిస్థితి ఉంది. ఆ రోజు ఇప్పటి ముఖ్యమంత్రిగారు పాదయాత్రకు వెళ్లినప్పుడు చాలా మందికి బి.ఎస్.సి క్వాలిఫైడ్ వారందరికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. పార్ట్‌టైమ్ లెక్చరర్లకు, కాంట్రాక్ట్ లెక్చరర్లకు రెగ్యులరైజ్ చేస్తామన్నారు. అలా ఎక్కడయినా రెగ్యులరైజ్ చేశారా? ఈవిధంగా తెలంగాణాకు సంబంధించిన సమస్య అమలుకాని పరిస్థితి ఉంది. తెలంగాణా ప్రాంతంలో కాలువల ద్వారా నీరు వచ్చే అవకాశం ఉంది. ఎంత సేపూ లిఫ్ట్, లిఫ్ట్ అంటారేతప్ప తెలంగాణాకి న్యాయం చేకూర్చేది లేదు. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ ఉంది. కాలువల ద్వారా, గ్రావిటి ద్వారా నీరు వచ్చే అవకాశం ఉంది, క్లియరెన్స్ వచ్చినా కూడా ఆరు గ్రామాలు మాత్రమే సబ్‌మెర్జ్ అవుతాయి, అది ప్రారంభం చేయాలి. 300 గ్రామాలు సబ్‌మెర్జ్ అయ్యే పోలవరం ప్రాజెక్ట్ కడతామంటారు. అనుమతి లేకున్నా, కడతామంటారు. పక్క రాష్ట్రాలు ఒప్పుకున్నా, అన్ని అనుమతులున్నా , ఒప్పుకున్నా గ్రావిటి ద్వారా నీరువచ్చే అవకాశం ఉందన్నా ఇచ్చంపల్లి ప్రారంభం చేయరు. లెండీ కాలువల పనులు నామ మాత్రంగానే బడ్జట్ పెట్టి చేస్తున్నామనే ప్రయత్నం చేస్తున్నారు. ఆదిలాబాద్, లోయర్ పెనుగంగ ఉంది. అక్కడ గ్రావిటి ద్వారా నీరు వచ్చే అవకాశం ఉంది. చాలా తక్కువ బడ్జట్ పెట్టారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఈపాటికి లోయర్ పెనుగంగ పూర్తి చేయలేరా అధ్యక్షా? ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌అని ఇంకా కట్టించలేదు. ఊరిస్తున్నారుతప్ప దీనికి బడ్జట్‌ను కేటాయించే పరిస్థితి లేదు.

( డా. నాగం జనార్ధనరెడ్డి నుండి అంతరాయం )

జనార్ధనరెడ్డిగారిని కొంచెం ఓపిక పట్టమనండి. వారు పెళ్లి పత్రికలలో తెలంగాణా రాష్ట్రంఅని గర్వంగా వేయించానని అంటారు. ఈ రోజు మాత్రం నోరు మూసుకు కూర్చుంటే ఏమి లాభం? ఆ రోజు చెప్పడం కాదు. ఈ రోజు తెలంగాణా ప్రజల కోసం మాట్లాడ మనండి. వారి రాజకీయ భవిష్యత్తు కోసం ఊరికే కూర్చున్నారు. వారిని మాట్లాడమనండి. తెలంగాణా ప్రజలు చాలా మంది గల్ఫ్ బాధితులు ఉన్నారు. వారి కోసం ముఖ్యమంత్రిగారి వద్దకు మూడుసార్లు వెళ్లడం జరిగింది. ఈ గల్ఫ్ బాధితుల సమస్య నూటికి తొంభై శాతం తెలంగాణా ప్రాంతవారికే ఉంది. తెలంగాణా ప్రాంతంలో గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కనీస వసతులు లేక, ఉద్యోగాలు లేక, సాగునీరు లేక వ్యవసాయం లేక ఒకొక్కరు లక్ష రూపాయల చొప్పున అప్పు చేసి దుబాయి, మస్కట్ మొదలగుచోట్ల బ్రతుకుతెరువు కోసం బయటకు వెళితే ఆ ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల ఈ రోజు చాలా మంది ఈ గల్ఫ్ బాధితులుఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కనీసం ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమంటే ఒక్క పైసా కాదు కదా, ఒక్కసారి కూడా పరామర్శకు కూడా వారు నోచుకోలేదు. దురదృష్టం ఏమంటే, మంత్రిగారైన షబ్బీర్ అలీ నియోజకవర్గంలో 15 మంది గల్ఫ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారికి ఒక్క రూపాయి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. ఒక్క రోజూ పరామర్శించలేదు. ఆంధ్ర ప్రాంతంలో జరిగి ఉంటే చూస్తూ ఊరుకుని ఉండేవారు కాదు. దురదృష్టం ఏమంటే, ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు.

శ్రీ అలీ షబ్బీర్ మహ్మద్ః గల్ఫ్ బాధితులు ఉన్నారు. ఆయనకు చరిత్ర తెలుసో, తెలియదో. కె.సి.ఆర్‌గారు, స్వయంగా గల్ఫ్ ఏజెంట్‌గా గల్ఫ్‌కు పంపించారు. మెయిన్ ఏజంట్ కె.సి.ఆర్.గారు. ఆయన చేయబట్టే ఈ రోజు కామారెడ్డి, సిద్ధిపేట వాసులలో కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నారు. అప్పుడు వారికి తోవ చూపించింది ఆయనే. ఫేక్ పాస్‌పోర్ట్ తయారుచేసి వారే, ఈరోజు మాట్లాడుతున్నారు.

శ్రీ టి. హరీష్‌రావుః మేము అడిగే ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పే చేత కాదు. తెలంగాణావారికి అన్యాయం చేసింది వాస్తవం. అది చెప్పలేక , మద్దెలు కొట్టినట్లుగా మాట్లాడుతున్నారు. నిజంగా చెప్పమనండి. 15 మంది చనిపోయారో లేదో చెప్పమనండి , వారికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా, ఎన్ని సార్లు ముఖ్యమంత్రిగారిని ఈ విషయంలో కలిసారో చెప్పమనండి.

శ్రీ అలీ షబ్బీర్ మహ్మద్ః కాంగ్రెస్ ప్రభుత్వంలో డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఆదేశాలమేరకు నేను విదేశాలకువెళ్లాను. దుబాయికి రెండుసార్లు వెళ్లాను. అక్కడ వారికి టైమ్ ఎక్స్‌టెండ్ చేయించి 1,259 మందికి ఉచితంగా టికెట్ ఇప్పించి తీసుకువచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది. ఏజేంట్లు మోసం చేశారు. వారు చేసిన మోసాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదు. అప్పుడు కేంద్రంలో ఉన్న లేబర్ మినిస్టర్ అయిన కె.సి.ఆర్‌గారు రెండు సంవత్సరాలు ఏమి సాధించారు? ఈ తెలంగాణాలో ముఖ్యంగా కరీంనగర్, నిజామాబాద్‌లోని కార్మికులు అక్కడ ఇబ్బందిపాలయితే ఒక్కసారయినా విదేశాలకు వెళ్లి ఆయన ఏమయినా చేశారా? మేము చేసి చూపించాము. ఈ రోజు మమ్ములను వేలెత్తిచూపించే ఘనత వారికి లేదు. నా పేరు చెప్పే ధైర్యం వారికి ఉండకూడదని చెబుతున్నాను.

( అంతరాయం )

నేను 53,000 ఓట్లతో గెలిచాను. నాకు వారేమి చెప్పేది?

శ్రీ టి. హరీష్‌రావుః షబ్బీర్‌అలీగారి గురించి చెప్పవలసింది చాలా ఉంది. కె.సి.ఆర్.గారికి వారు ఆ రోజు దండం పెట్టి బ్రతిమిలాడి " నేను గెలిచే పరిస్థితి లేదు, నువ్వురావాలి " అని కె.సి.ఆర్‌గారిని కామారెడ్డికి తీసుకువెళ్లారు. ఈ రోజు కె.సి.ఆర్‌గారి గురించి మాట్లాడే హక్కు వారికి లేదు. సూర్యుడి మీద ఎవరు ఉమ్మివేస్తే వారి మొఖం మీదనే పడేట్లు ఆయన మొఖం మీదనే పడుతుంది. కె.సి.ఆర్‌ను విమర్శించే స్థాయి వారికి లేదు. వారు కె.సి.ఆర్. పుణ్యమాఅని గెలిచారు. కె.సి.ఆర్ ఫోటో పెట్టుకోవాలి వారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో గెలిచినందుకు వారి బొమ్మ పెట్టుకోవాలి. కాంగ్రెస్‌పార్టీ ఈ రోజు తెలంగాణా విషయంలో ఎందుకు తేల్చడం లేదు. తెలంగాణా ప్రజలకు, తెలంగాణా ఇస్తాము, తెస్తామని స్పష్టంగా చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఈరోజు తేల్చడం లేదు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఈ రోజు ప్రణబ్ ముఖర్జీ కమిటికి ఎందుకు చెప్పలేదు. ఇందులో 42 మంది సభ్యులున్నారు. ( పేపర్ కటింగ్ చూపుతూ ) తమరు కూడా ఒకరు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలను బాయికాట్ చేస్తూ, అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ ముందు ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణా రాష్ట్రం కోసం పోరాటం చేస్తాము, వచ్చి తీరాలిఅని ఇది మా ఆత్మ గౌరవం సమస్యఅని ఈ రాష్ట్రంలో మేము ఉండమని 42 మంది ఏం.ఎల్.ఏలు అసెంబ్లీ ముందు గన్‌పార్క్‌లో ధర్నా చేశారు. మరి ఈ రోజు ఎందుకు మాట్లాడడం లేదు. ఎందుకు వీరి నోళ్లు మూసుకుపోయాయి. రెండు నాలుకల ధోరణులు ఉంటాయా? అధికారంలోకి వస్తే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే ఒక మాటా?

మ. 1.50

శ్రీ డి.శ్రీధర్ బాబు(మంథని)ః సార్, మిత్రులు హరీష్ రావ్ గారు చాలా చెబుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ పొత్తు లేకుంటే అసలు తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీనే వచ్చేది కాదంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పొత్తు వల్ల టిఆర్ఎస్ వాళ్లు ఎన్ని సీట్లలో నిలబడ్డారో, ఎన్ని సీట్లలో గెలిచారో ఒక్కసారి గణాంకాలు చూడమని కోరుతున్నాను. మేం ప్రజల కోసం పనిచేసేందుకు వచ్చాము. అధికారంలో ఒక రోజు వుంటాం ఇంకొక రోజు

వుండకపోవచ్చు. కాని ఖచ్చితంగా ప్రజల గురించి పని చేసి ప్రజల మనసులో చోటు సంపాదించుకునేందుకు ఆలోచన చేసే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాని పని చేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఆ రోజు మా నాయకురాలు గులాబి కండువా వేసుకున్నారని మాట్లాడుతున్నారు. అట్లాగేవారి నాయకుడు కాని, వారి ప్రజా ప్రతినిధులు కాని మూడు రంగుల కండువాలు వేసుకున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణా అభివృద్ధి విషయంలో తెలంగాణాలో జరుగుతున్న అభివృద్ధిని విస్మరించి వారు ఎన్ని దూషణలు చేసినా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఏ నాయకుడు కాని, కార్యకర్త కాని అభివృద్ధి జరుగుతున్నది కాబట్టి తెలంగాణా వద్దనడం లేదు. తెలంగాణా రావాలని, అందుకు మా అధిష్టాన్ని ఒప్పించే కార్యక్రమంలో మేమున్నాం. కాని వారు ప్రజల సెంటిమెంట్ పేరుతో ఒక సున్నితమైన అంశాన్ని ప్రస్తావిస్తూ అభివృద్ధికి ముడి పెడదామనే ఆలోచన చేస్తున్నారు. మీరు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయకండి. మనం ఏదైతే అనుకున్నామో దానిని సాధించేందుకు ముందుకు పోవాలనే ఆలోచన చేయాలి తప్ప తప్పుడు ప్రచారంతో, తప్పుడు నినాదంతో కాంగ్రెస్‌కార్యకర్తల మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తే మాత్రం ఊరుకోమని మనవి చేస్తున్నాను.

శ్రీ టి.హరీష్ రావ్: సార్, మీ ద్వారా శ్రీధర్ బాబు గారిని అడిగేదేమంటే కరీంనగర్ ఉప ఎన్నిక జరిగినప్పుడు కేసీఆర్ గారు రాజీనామా చేసిన సందర్భంలో వారు డీసీసీ అధ్యక్షులుగా వున్నారు. ఆ ఉప ఎన్నికలో ప్రజలు ఏం తీర్పిచ్చారు? వారు 60 కోట్ల రూపాయలు పంచారు. క్రికెట్ కిట్లు ఇచ్చారు. ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి గారు మూడు రోజులు కరీంనగర్‌లో వున్నారు. మరి ప్రజలు ఏం తీర్పిచ్చారు శ్రీధర్ బాబు గారూ? రెండు లక్షల మెజారిటీతో కేసీఆర్‌గారిని గెలిపించారు. తెలంగాణా రాష్ట్రం కావాలని తెలంగాణా ప్రజలు తీర్పిచ్చారు. రేపు కూడా ఇదే జరుగుతుంది. నిజంగానే మీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణాకు కట్టుబడి వుంటే, దమ్ముంటే మీరు రాజీనామా చేయండి. ఇవ్వాళ మేం రాజీనామా చేస్తున్నాం. మీరూ, మేమూ తెలంగాణా తెస్తామని గెలిచాం. తెలుగాణా తేలేనప్పుడు మీరు రాజీనామా చేయండి. మేమూ రాజీనామా చేస్తాం. ప్రజల దగ్గరకు పోదాం. ప్రజలే తీర్పిస్తారు. చేతకాకపోతే చెంపలేసుకొని మేం తప్పు చెప్పాం తెలంగాణా తేలేమని తెలంగాణా ప్రజలకు క్షమాపణ చెప్పండి. మీరు ఈ విధంగా తెలంగాణా పేరుతో కాలయాపన చేసి పదవులనుభవిస్తే ప్రజలు ఊరుకోరు. సహించరని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: పూర్తి చేయండి హరీష్‌రావ్ గారూ......

శ్రీ టి.హరీష్‌రావ్: సార్ కొద్దిగా టైం ఇవ్వండి....... ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గారు తెలంగాణాను అభివృద్ధి చేశామంటున్నారు. నేను ఒక విషయాన్ని అడుగుతున్నాను. రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాలకు నాలుగు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలున్నాయి. తెలంగాణాలోని పది జిల్లాలలొ ఎన్ని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలున్నాయి? ముఖ్యమంత్రి గారి కడప జిల్లాలో మెడికల్ కాలేజీ లేకపోతే గుర్తుకు వచ్చింది కాని తెలంగాణాలోని ఎనిమిది జిల్లాలలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు లేవని ముఖ్యమంత్రి గారికి గుర్తు రాలేదా? ముఖ్యమంత్రి గారికి కడపలో యూనివర్సిటీ పెట్టడానికి గుర్తుకొచ్చింది కాని తెలంగాణా జిల్లాలలో యూనివర్సిటీలు లేవన్న విషయం ముఖ్యమంత్రి గారికి గుర్తుకురాలేదా? ముఖ్యమంత్రి గారి కడప జిల్లాలోపది వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని చెబుతున్నారు. ఇవ్వాళ మా మంత్రులు చెబుతుంటారు. తెలంగాణా అభివృద్ధి చూస్తే మాకు చక్కరొస్తుంది, మేం క్రింద పడిపోతామని తెలుగాణా

మంత్రులు చెబుతున్నారు. కడప జిల్లాలో జరిగిన అభివృద్ధిలో సగం అభివృద్ధి తెలంగాణా జిల్లాలలో ఎక్కడ జరిగిందో చెబుతారా? మీకు ధైర్యముందా చర్చిద్దామని సవాల్ విసురుతున్నాను.

ఇవ్వాళ ఈ ప్రభుత్వం చెబుతున్న మాటలకు, చేతలకు పొంతన లేదు. తెలుగాణా ప్రజలను మోసం చేస్తున్నారు. నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు తప్ప తెలంగాణా ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. మేము కోరేది ఒకటే. ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు ఇదేశాసనసభలో ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షనాయకులుగా వున్నారు. చిన్నారెడ్డి గారు సిఎల్పి కార్యదర్శిగా, పెద్దలు డి. శ్రీనివాస్ గారు డెప్యూటీ లీడర్‌గా వున్నారు. ఇద్దరూ ఇదే సభలో వెనుకబడ్డ ప్రాంతాల గురించి ఏం మాట్లాడారు? ఒకసారి చదివి వినిపిస్తాను. చిన్నారెడ్డి గారు ఏం మాట్లాడారు?

Wednesday the 13th, September, Dr. G. Chinna Reddy, Congress Legislature Party demanded that Assembly should pass a resolution on formation of a separate Telangana on the lines of motion adopted by the Madhya Pradesh and Uttar Pradesh. ఈ రోజు మేం ఏమడుగుతున్నాం అధ్యక్షా? ఆ రోజు చిన్నారెడ్డి గారు ప్రతిపక్షంలో వున్నప్పుడు ఏదైతే అడిగారో ఇవ్వాళ మేమూ అదే అడుగుతున్నాము. ఆరోజు చిన్నారెడ్డి గారు ప్రతిపక్ష నాయకుని పర్మిషన్ లేకుండా సిఎల్పి సెక్రటరీగా అలా మాట్లాడుతారా? ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు రాజశేఖర రెడ్డి గారు ఏదైతే అసెంబ్లీలో మాట్లాడారో ఇవ్వాళ మీరు అధికారంలో వున్నారు. మీరు సభా నాయకునిగా వున్నారు. మీరు వెంటనే తీర్మానాన్ని ప్రవేశపెట్టండి. ఆనాడు మీరు అడిగిందే మేమూ అడుగుతున్నాము. అంటే ఒక మనిషికి రెండు నాలుకలుంటాయా అధ్యక్షా? ప్రతిపక్షంలో వుంటే ఒక మాట, అధికారంలో వుంటే ఒక మాటనా అధ్యక్షా? ఈ రోజు ముఖ్యమంత్రి గారు ముందుకు రావాలి. ఇవ్వాళ వారి పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ వీరప్ప మొయిలీ గారు డిల్లీలో మాట్లాడుతూ అసెంబ్లీలో తీర్మానం పెట్టాలంటున్నారు. ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారు మాట్లాడుతూ అసెంబ్లీలో తీర్మానం పెట్టాలంటున్నారు. మరి మీరు తీర్మానం చేయండి. మీరు తీర్మానం చేయడానికి ఎందుకు సంకోచిస్తున్నారు? మీరు నిజంగా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టదలచుకుంటారా లేక నిలబెట్టదలచుకోలేదా అన్న విషయాన్ని చెప్పాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఇవ్వాళ మాటిమాటికి సోనియా గాంధీ గారి చేతిలో పెట్టాము, సోనియా గాంధీ గారు జడ్జ్ అంటున్నారు. మేం సోనియా గాంధీగారి చేతిలో పెట్టలేదు. యుపిఎ ఛైర్‌పర్సన్‌గా యుపిఎ కామన్ మినిమం ప్రోగ్రామ్‌లో వుంది కనుక దానిని అమలు చేసే బాధ్యత వారి మీద వుందని చెప్పాం తప్ప వారి చేతిలో పెట్టలేదు. అయినా ఇంకొకరిని నమ్మడం మా తప్పు కాదు. ఆ నమ్మిన వారు మమ్మల్ని మోసం చేయడం తప్పు. అధ్యక్షా, నాలుగు సంవత్సరాలు వెయిట్ చేశాం. నాలుగు సంవత్సరాలుగా ఎటూ తేల్చకుండా ఇంక తొందరపడకండంటే ఇంకా ఎన్ని రోజులు ఎదురు చూడాలి అధ్యక్షా? మీరు అసలు ఇస్తారా ఇవ్వరా ఏ సంగతీ చెప్పండి తెలంగాణా ప్రజలకు. అంతే తప్ప మీరు ఈ విధంగా కాలయాపన చేస్తే తెలంగాణా ప్రజలు నమ్మరన్న విషయాన్ని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. మీరు ఒక విషయాన్ని స్పష్టం చేయండి. 2009లోగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు సంబంధించిన రోడ్ మ్యాప్ మీ దగ్గర వుందా? తెలంగాణ రాష్ట్రాన్ని అసలు ఏర్పాటు చేస్తారా చేయరా? అసలు కాంగ్రెస్ పార్టీగా మీ వైఖరిని ప్రణబ్ ముఖర్జీ కమిటీకి ఎందుకు చెప్పలేదు? ఎప్పటిలోగా చెబుతారనే విషయాన్ని తెలియజేయాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. దురదృష్టం ఏమిటంటే అధ్యక్షా, ఈ మధ్య ముఖ్యమంత్రి గారు ఎప్పుడు కూడా తెలంగాణా విషయం రాగానే మమ్మల్ని హేళన చేస్తూ వుంటారు. గతంలో మా తెలంగాణా మంత్రులందరూ రాజీనామా చేస్తున్నారని పత్రికా విలేఖరి అడిగితే అయితే ఏంటంట? అని ఒకసారి మాట్లాడతారు. ఒకసారి పత్రికా విలేఖర్ల సమావేశంలో తెలంగాణా గురించి మీ కామెంట్ ఏమిటని

అడిగితే నంద కోట్ల మంది ప్రజలు కోరుకుంటేనే తెలంగాణ అంటారు. అంటే ఇదేమిటి? ఇవ్వాళ కూడా అసెంబ్లీలో మాట్లాడారు. నాకు అడ్డం లేదు, పొడుగూ లేదు అం టే ఎంత వ్యంగ్యంగా మాట్లాడడం.... ఎంత హేళన చేయడం...... తెలంగాణా అంటే మీకు అంత హేళన, అంత వ్యంగ్యంగా మాట్లాడుతూ వుంటారు..... మళ్లీ ఇంకొక మాటంటారు. ఇది ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య వున్నకాశ్మీర్ సమస్యనా అంటారు. అంటే మేం వేరే దేశం కావాలంటున్నామా తెలంగాణా ప్రజలకు? అందువల్ల మేం అడిగేది మా రాష్ట్రం మాకు కావాలి. అంతే తప్ప మేం వేరే కోరడం లేదు. తెలంగాణా ప్రజలు కోరుతున్నారు తెలుగాణా రాష్ట్రం . ముందునుంచి కూడా కాంగ్రెస్ తెలంగాణాకు ద్రోహం చేసింది. ఆనాడు 1956లో తెలంగాణా ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ఈ తెలంగాణాను ఆంధ్ర లో కలిపింది కాంగ్రెస్ పార్టీ. ఆనాడు పెద్దమనుషుల ఒప్పందం పెట్టారు. పెద్ద మనుషుల ఒప్పందంలో ఏ ఒకటి కూడా అమలుకు నోచుకోలేదు. తెలంగాణా ప్రజలను మోసం చేశారు. 1969లో ఉద్యమం వస్తే 369 మంది తెలంగాణా ప్రజలను కాల్చి చంపిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. 69 మందిని కాల్చడమే కాక జై తెలంగాణా ఉద్యమంలో వచ్చిన 11 మంది ఎంపీలు తెలంగాణా పేరు మీద గెలిస్తే వాళ్లను మోసం చేసి, ప్రలోభాలకు గురి చేసి ఆ 11 మంది ఎంపీలను కాంగ్రె పార్టీలో కలుపుకొని ఉద్యమానికి ద్రోహం చేసింది కూడా కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణా ప్రజలకు రాష్ట్రాన్ని కలిపిన నాడు ముల్కీ నిబంధనలు తెచ్చారు. ముల్కీ చెప్పిన విధంగా ఉద్యోగాలు మాకు ఇస్తామన్నారు. సుప్రీం కోర్టు కూడా ముల్కీ నిబంధనలు కరెక్టే. ముల్కీ నిబంధనలు అమలు చేయాలని చెబితే ఆ ముల్కీ నిబంధనలు తుంగలో తొక్కి సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసన తీర్మానాన్ని కూడా ఉల్లంఘించి రాజ్యాంగ సవరణ చేసి ముల్కీ నిబంధనలను కూడా రద్దు పరచింది ఇదే కాంగ్రెస్ పార్టీనే.

మ.2.00

సిక్స్ పాయింట్ ఫార్ములా తెచ్చారు, ఆ సిక్స్ పాయింట్ ఫార్ములాను అమలు చేయనిది కూడా కాంగ్రెస్ పార్టీయే. ఇలా కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పాలంటే నాటి నుంచి నేటి వరకు అడుగడుగునా తెలంగాణా ప్రజ లను దగా చేసింది, మోసం చేసిందీ కాంగ్రెస్ పార్టీ . ఇప్పటికైనా తెలంగాణా ఇచ్చి వాళ్లు చేసిన పాపాలను కడు క్కుంటారని చివరి అవకాశాన్ని తెలంగాణా ప్రజలిస్తే, ఇప్పుడు కూడా నమ్మినటువంటి టిఆర్‌యస్ పార్టీని, తెలంగాణా ప్రజలను మోసం చేస్తున్నారు, ద్రోహం చేస్తున్నారు. చివరగా మేము కోరేదొక్కటే. తెలంగాణా రాష్ట్ర ంకోసం ఇప్పుడే ఈరోజే ముఖ్యమంత్రిగారు సభలో తీర్మానం ప్రవేశపెట్టాలి. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న పుడు ఈ ముఖ్యమంత్రిగారు ఏదైతే కోరారో అదే మేము కోరుతున్నాం . ఈ సభ యునానిమస్‌గా తెలంగాణా రాష్ట్రం కోసం తీర్మానం చేస్తే తెలంగాణా ప్రజలు నిర్ణయించుకుంటారు, ఎవరు ద్రోహులు, ఎవరు దొంగలు, ఎవరు తెలంగాణా కోసం నిలబడ్డారు, ఎవరు తెలంగాణా కోసం నిలబడలేదనే మాటను తెలంగాణా ప్రజలు అర్థం చేసుకుంటారు. అందువల్ల అధ్యక్షా, వెంటనే తెలంగాణా రాష్ట్రంకోసం ముఖ్యమంత్రిగారు సభలో తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుకుంటూ, ఇంతకు ముందు మంత్రి షబ్బీర్ అలీగారు మాట్లాడిన మాటలు ఉప సంహరించుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఈరోజు తెలంగాణాను హేళన చేసే విధంగా – అడ్డం, పొడవు లేను అనడం గానీ, ఇండియా–పాకిస్తాన్‌తో పోల్చినటువంటి వ్యాఖ్యలను ఈ సభలో చేశారు, వాటిని ముఖ్యమంత్రిగారు ఉపసంహరించుకోవాలి. సభలో లేనటువంటి కెసిఆర్ గారి మీద షబ్బీర్ అలీగారు కొన్ని వ్యాఖ్యలు చేశారు, అవి సరైనటువంటివి కావు, వారు వెంటనే వాటిని బేషరతుగా ఉపసంహరించుకోవాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER : Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on 15th February, 2008.

(The House then adjourned at 2.01 p.m. to meet again at 8.30 a.m. on Friday, 15th February, 2008).

******